

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

6-9-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 217, పేజీలు : 10+4 వెల : 6.50



బెంగళూరులో వర్ష బీభత్సం 5లో

విశ్వాస పరీక్షలో నెగ్గిన సోరెన్ 7లో


ఇంజినీరింగ్ మరింత 'ప్రియం'!

# ఫీజులు పెంపు



## లక్ష నుంచి 1.73 లక్షల దాకా పెరుగుదల

ఫీజులపై జీవో ఇవ్వకపోవడంతో హైకోర్టును ఆశ్రయించిన ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు

79 కాలేజీలకు మధ్యంతర ఉత్తర్వులిచ్చిన హైకోర్టు

ఫీజుల పెంపుతో ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోఫీజులు భారీగా పెరిగాయి. 2022-23 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజులను నిర్ణయించి జీవో జారీ చేయకపోవడంతో.. సంబంధిత కాలేజీలు తమకు తెలంగాణ అడ్మిషన్స్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) ఆమోదించిన ఫీజులను వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని 79 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు హైకోర్టును ఆశ్రయించాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్ల కోసం నిర్వహించిన ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగం కౌన్సెలింగ్‌లో భాగంగా నేడు(మంగళవారం) సీట్ల కేటాయింపు జరగనుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది నుంచి 2024-25 విద్యా సంవత్సరాలకు సంబంధించి బ్లాక్‌పీరియడ్‌కు చెందిన ఫీజులను ఇంకా ఖరారు చేసి జీవోలను ఇవ్వకపోవడంతో కాలేజీలు కోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో కోర్టు కాలేజీల వాదనలు విన్న అనంతరం టీఏఎఫ్ఆర్‌సీ వద్ద అంగీకరించిన ఫీజులను వసూలు చేసుకోవడానికి ≫2

# జాతీయ పోరుకు ఇదే రూటు



మీ దీవెనలతోనే హస్తిన సాధిస్తా..


2024 నాటికి బిజెపి ముక్త్ భారత్ లక్ష్యం

పంటలకు నీళ్లు కావాలా? లేక మతపిచ్చి మంటలు కావాలా?

తెలంగాణలా దేశాన్ని అభివృద్ధి చేసుకుందాం

నిజామాబాద్ సభలో సీఎం కెసిఆర్

**కామారెడ్డి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలదీవెనలతో జాతీయ స్థాయి రాజకీయాల్లో అడుగుపెడుతున్నా, నిజామాబాద్ గడ్డ నుంచే జాతీయ ప్రస్థానం ప్రారంభిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. సోమవారం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం, పార్టీ కార్యాలయ భవనాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం గిరిరాజ్ కళాశాల గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 2024లో దేశం బిజెపీ ముక్త్ భారత్‌ను సాధించుకోవాలి, దీనికోసం పోరాటం తెలంగాణ నుంచే ప్రారంభం కావాలని ఆయన స్పష్టం చేశారు. ఒక్కనిగా బయలుదేరినా..అందర్నీ కూడగట్టి రాష్ట్రం సాధించినా,... ఇప్పుడు దేశం కోసం పోరాడమంటున్నారు, అందరూ నా వెంట ఉంటానని చెబుతున్నారు, అందుకే జాతీయ రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించానని కేసిఆర్ అన్నారు. దేశంలో రైతు అనుకూల, దళితుల అభివృద్ధి కోసం పనిచేసే బిజేపీయేతర ప్రభుత్వాన్ని సాధిస్తానని కేసీఆర్ అన్నారు. దేశంలో రైళ్లు, విమానాలు, ప్రభుత్వ సంస్థలు విక్రయించిందని, ప్రస్తుతం రైతుల మీద పడిందని ఆయన ఆరోపించారు. రైతుల భూములు తీసుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని కుట్ర పన్నుతున్నారని ≫2



## బ్రిటన్ కొత్త ప్రధానిగా లిజ్‌ట్రస్

**20వేల ఓట్ల ఆధిక్యంతో రిషిసునక్‌పై గెలుపు**

**లండన్, సెప్టెంబరు 5:** బ్రిటన్ కొత్త ప్రధాన మంత్రిగా ఇప్పటివరకూ విదేశాంగమంత్రిగాపనిచేసిన లిజ్‌ట్రస్ ఎన్నికయ్యారు. భారత సంతతికి చెందిన రిషుసునాక్ లిజ్‌ట్రస్‌లకు మధ్య హోరాహోరీగాసాగిన ఈ పోరులో ఆమెకే ఎక్కువ అవకాశాలున్నాయంటూ సర్వేలన్నీ ఘంటాపథంగా చెపుతూ వచ్చాయి. సర్వేల అంచనాలను నిజంచేస్తూ మార్గరెట్ థాచర్, థెరిస్సా మే తర్వాత బ్రిటన్ పగ్గాలుచేపట్టినమూడో మహిళాప్రధానిగా లిజ్‌ట్రస్ రికార్డుసాధించారు. కన్సర్వేటివ్‌పార్టీ నేతలను ఎన్నుకునేందుకు గడచిన ఆరు వారాలుగా సాగిన హోరాహోరీప్రచారంతోపాటు పార్టీలో అంతర్గతంగా పోలింగ్ జరగ్గా తాజాగా ≫2

# నిమజ్జనం రగడ

### ఏర్పాట్లు చేయకుంటే ఎక్కడి విగ్రహాలు అక్కడే

9నే నిమజ్జనం

**సర్కార్‌కు ఉత్సవ సమితి హెచ్చరిక**



సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి భగవంత్‌రావు

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబర్ 5, ప్రభాత వార్త:**ప్రతియేటా మాదిరిగానే ఈయేడు కూడా సామూహిక గణేష్ నిమజ్జనం అనంత చతుర్ధశి రోజునే నిమజ్జనం చేయాలని నిర్ణయించినట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధానకార్యదర్శి డాక్టర్ భగవంత్‌రావు తెలిపారు.సోమవారం సిద్ధింబర్‌బజార్ సమీపంలోని భహెతీభవన్‌లోని గణేష్‌ఉత్సవ సమితి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవ సమితి ప్రతినిధులు రామరాజు, శశిధర్, కరోడిమల్, మాజీకార్పొరేటర్‌మెట్టు వైకుంఠం, శ్రీరామ్, వై.బాబుగురులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 6వ తేదిన మంగళవారం ≫7

### కెసిఆర్ కంటే గొప్ప హిందువు ఎవరు?

పెద్ద సంఖ్యలో పాండ్స్ ఏర్పాటు: మంత్రి తలసాని



సోమవారం హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ఈ దేశంలో సిఎం కెసిఆర్ కంటే గొప్ప హిందువు ఎవరున్నారని అని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. యాదాద్రి ఆలయ నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులకు దేవుళ్ళ పేర్లు పెట్టడం, బోనాలను ప్రభుత్వపండుగగా జరపగడం ఇవన్నీ ఎవరు చేస్తారని, ఇది ఒక కెసిఆర్‌కే సాధ్యమైందన్నారు. కెసిఆర్ సిఎం అయ్యాకా పండుగలను గొప్పగా జరుపుకోవాలని నిర్ణయించారని, నగరంలో బోనాలు ఉత్సవాలను గొప్పగా జరుపుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాకా, కెసిఆర్ సిఎం అయ్యాకా రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ≫7

# నేటి నుంచే అసెంబ్లీ



సభా ప్రాంతంలో భారీ బందోబస్తు

టిఆర్ఎస్‌పై యుద్ధానికి బిజెపి, కాంగ్రెస్ సన్నద్ధం

తొలిరోజు సభ ఆరంభం.. తర్వాత బిఎసి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు5:** మంగళవారం నుంచి ప్రారంభమయ్యే శాసనమండలి, శాసనసభ సమావేశాల నిర్వహణకు సర్వం సిద్ధమయ్యాయి. ఈసారి వర్షాకాల సమావేశాలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి. ఈనెల 6వ తేదీన ప్రారంభమైన తర్వాత గణేష్ నిమజ్జనం దృష్ట్యా అసెంబ్లీ సమావేశాల పని దినాలకు ఆరు రోజులపాటు సెలువులు ఉండనున్నాయి. తర్వాత 13వ,14వ తేదీలలో మరో రెండు రోజులు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అసెంబ్లీ ప్రాంగణంలో పోలీసు భారీ బందోబస్తు ఏర్పాటు చేశాయి.అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగేందుకు రెండు రోజుల ముందు ప్రభుత్వ,పోలీస్ ఉన్నతాధికారులతో అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంయుక్తంగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం నుంచి తెలంగాణ రాష్ట్ర 2వ శాసనసభ 8వ సెషన్ 3వ సమావేశాలు, శాసనమండలి 18వ సెషన్ 3వ సమావేశాలు ప్రారంభమవుతాయి. సభ హుందాతనాన్ని ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలని స్పీకర్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు పారదర్శకంగా జరగడానికి గత సమావేశాలలో లాగానే ప్రభుత్వం,అధికారులు సహకారం అందించాలని అధికారులను కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని, గత సమావేశాలకు సంబంధించిన ప్రశ్నలకు పెండింగ్‌లో ఉన్న జవాబులను వెంటనే పంపించాలని ఆదేశించారు.సమాచారాన్ని తెలుగు,ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో అందించాలని స్పష్టం చేశారు. సమావేశాలు జరిగినన్ని రోజులు ప్రభుత్వ శాఖ ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలని,ప్రతి శాఖ తరఫున ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. ఈ మేరకు వివిధ శాఖల అధికారులు నోడల్ అధికారులను నియామకం చేశారు. అసెంబ్లీ డిస్పెన్సరీలో కరోనా టెస్టింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయడంతోపాటు అవసరమైన సభ్యులకు బూస్టర్ డోస్ వ్యాక్సిన్ ఇచ్చేలా ఏర్పాట్లు చేశారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీ,మండలి పరిసరాల్లో సైతం ప్రశాంత వాతావరణం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈమేరకు అసెంబ్లీ,శాసనమండలి ఆవరణలో భారీ పోలీస్ బందోబస్తు ≫7

## ముగ్గురు తెలంగాణ ఉపాధ్యాయులకు జాతీయ ఉత్తమ అవార్డులు

ఢిల్లీలో ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ దినోత్సవం సందరర్భంగా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయులకు భారతప్రభుత్వం జాతీయ ఉత్తమఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేసింది. దేశ వ్యాప్తంగా 46 మందికి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం రాష్ట్రపతి భవన్‌లో అందజేశారు. అందులో భాగంగా తెలంగాణరాష్ట్రం నుంచి జాతీయఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ముగ్గురు ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయులకు ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు కేంద్ర విద్యా శాఖ ≫2




విద్యార్థులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

**8 మందిని ఎంజిఎంకు తరలింపు**

**నలుగురి పరిస్థితి విషమం**

**వరంగల్ ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 5:** హాస్టల్ విద్యార్థుల భోజనంలో బల్లి పడి విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైనఘటన వరంగల్‌జిల్లా వర్ధన్నపేటలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హాస్టల్‌లో విద్యార్థులు రాత్రిభోజనం తింటున్న క్రమంలో బల్లి భోజనంలో తారసపడింది. అప్పటికే హాస్టల్‌లో సగానికి పైగా విద్యార్థులు భోజనం చేయగా 33మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే సమీపంలో ప్రాథమికఆరోగ్య కేంద్రానికి తరలించిచికిత్స అందిస్తున్నారు. వీరిలో 8మంది వరంగల్‌లోని ఎంజిఎంలోకి తరలించగా 4విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ఈ సంఘటన గురించి తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరళివెళ్లారు. విద్యార్థుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.



**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 61.05 కోట్లు

మరణాలు-65.04 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 5903

మరణాలు - 9

రాష్ట్రంలో కొత్తగా **129 కేసులు**

మృతులు జీరో

7లో

రోజురోజుకూ పెరుగుతున్న సమస్యలు

భూ విక్రేతలు, కొనుగోలుదారుల మధ్య వివాదాలు

పరిష్కారానికి నోచుకోని లక్షల దరఖాస్తులు

కేబినెట్ సబ్ కమిటీతో కొంత ఉపశమనం

'ధరణి' నిర్వహణ బాధ్యత ఐఎల్ఎఫ్ఎస్‌కు

ఫారెస్ట్ ఆఫీసర్లు మొక్కలు నాటడంతో గిరిజన రైతులు లబోదిబో..

# జనం బతుకుపై ధరణి 'మాయ'

రోజా మొక్కకు ముళ్లు.. మొగ్గలుంటాయి. ముళ్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది... అలాగే మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఇదే విధంగా ప్రభుత్వం చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు.. మరి కొందరికి ఊరట కలిగించవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం కలుగుతుంది? మరెవరికి నష్టం చేకూరుస్తుంది? ఇలా కష్టనష్టాలకు గురైన వారిని ఎలా ఆదుకోవాలి? తదితర అంశాలను పరిగణనలోనికి తీసుకుని చట్టం చేయాలి. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ అమలవుతున్న తీరు చూస్తుంటే చట్టంపై సమగ్ర పరిశీలన జరిగిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.




**ఎం.వేదాంతా చార్యులు / హైదరాబాద్**

రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటికీ పరిష్కారంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ధరణి వెబ్ పోర్టల్ ప్రజలతో పాటు ప్రభుత్వం, అధికారులకు తలనొప్పిగా తయారైంది. ఈ పోర్టల్‌లో ఉన్న లోపాలు సమస్యలకు పరిష్కారం చూపక పోగా కొత్త సమస్యలకు దారితీస్తున్నాయి. స్వయంగా సీఎం కేసీఆర్ భూ సంబంధింత సమస్యలకు సర్వరోగ నివారిణిగా ప్రకటించి 2020 అక్టోబర్‌లో మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లిలో ఈ ≫2



సోమవారం కామారెడ్డిలో కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం కలెక్టర్‌ను అభినందిస్తున్న సిఎం కెసిఆర్

# జాతీయ పోరుకు ఇదే రూటు

≫ ఆయన అన్నారు. 60 ఏళ్ల పోరాటం చేయడంతో పాటు, తాను సావు నోట్లో తలపెడితేనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కేసీఆర్ అన్నారు. ఆనాటి నాయకత్వం చిన్న పొరపాటు చేసి తెలంగాణను ఆంధ్రలో కలిపితే మళ్లీ తెలంగాణ తెచ్చుకోవడానికి ఇన్నేళ్ల కష్టపడాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. ఒకనాడు నిజామాబాద్‌లో భారీ ప్రాజెక్ట్ ఉండేదని, వలస పాలనలో నిజాం సాగర్, సింగూరు నీళ్ల మనకు రాకుండా పోయాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రం సాధించుకుని రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నామని, ఇక్కడ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలుకావడం లేదని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఎన్‌పిఏల పేరుతో వ్యాపారులకు 12 లక్షల కోట్ల రూపాయలు దోచి పెట్టిందని, రైతులకు మాత్రం ఉచితాలు ఇవ్వవద్దని అడ్డంకులు పెడుతోందని ఆరోపించారు. దేశంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని, అయితే ఇక్కడి వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం షరతులు విధిస్తోందని, ఇదెక్కడి న్యాయమని ఆయన ప్రశ్నించారు. తరతరాలుగా అణచివేయబడుతున్న దళితులకు ప్రయోజనం కల్పించేందుకు దళిత బంధు తెచ్చామని, 300 తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చి వాటి అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించామని ఆయన అన్నారు. సిఎంఆర్‌ఎఫ్‌తో పేద ప్రజలను ఆదుకుంటున్నామని చెప్పారు. ఒకనాడు నిజామాబాద్ ఖలీల్‌వాడీ మైదానంలో తాను చెప్పినట్లు ప్రాణం పోయినా తెలంగాణ తెస్తానని, అభివృద్ధి చేస్తానని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. నిజామాబాద్ లక్కీగడ్డ నుంచి మోడీకి ప్రశ్నిస్తున్నానని దేశంలోని రైతులందరికీ సాగునీరు కరెంటు ఇస్తే లక్షా 45 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతాయని, ఎన్‌పిఏల కింద 12 లక్షల కోట్ల సంపదను అమ్ముకున్నారని, కేంద్రం రైతులను ఎందుకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం లేదని అన్నారు. బిజెపియేతర ప్రభుత్వం వచ్చిన వెంటనే దేశ రైతులందరికీ ఉచిత విద్యుత్ అందిస్తామని, మన రైతుల బావుల కాడ విద్యుత్ మీటర్లు పెట్టబడు కాదు వారు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు మీటర్లు పెడతామని కేసీఆర్ హెచ్చరించారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, రూపాయి రికార్డు స్థాయిలో పతనం అయ్యిందని, దళితులు, బలహీన వర్గాలు తీరని అన్యాయం జరుగుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు. దేశంలో ప్రతిపక్ష ప్రభుత్వాలను కుట్రలు పన్ని కూలగొట్టడం ఒక్కటే బిజెపికి తెలుసని అన్నారు. తెలంగాణలో పంటలు కాడ మంచినీరు కావాల్నా, మతకలహాల మంటలు కావాల్నా తేల్చుకోవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి చూసి భారత దేశమే ఆశ్చర్యపోతోందని, గ్రామాల్లో కులవృత్తులను కాపాడుకుంటున్నామని ఆయన చెప్పారు. ఒక ఇల్లు కట్టాలంటే చాలా కష్టం, కూలగొట్టడం చాలా సులభం, దేశం బాగుంటేనే రాష్ట్రం బాగుంటది, మతపిచ్చి, విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రం నుంచి సాగనంపాల్సిన తరుణం ఆసన్నమైందని ఆయన అన్నారు.

**నిజామాబాద్ అర్బన్‌కు వంద కోట్లు:** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి వంద కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఉమ్మడి జిల్లాలోని 8 నియోజకవర్గాల అభివృద్ధికి గంలో ఇచ్చిన ఎమ్మెల్యే ఫండ్స్‌కు అదనంగా మరో పది కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. దళిత బంధు పథకం ఇవ్వడం మన సామాజిక బాధ్యత అని అన్నారు. తనను జాతీయ రాజకీయాలకు వెళ్లేందుకు ఆశీర్వదించిన నిజామాబాద్ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**6-9-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ
ఏకాదశి రా.12-16; పూర్వాషాఢ సా.4-25
వర్జ్యం రా.11-51 ల 01-20
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. అనుకోని ప్రయాణ సూచన.

**మిథునం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన యోగం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**కన్య:** ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**తుల:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. ప్రముఖులతో పరిచయం.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా ఉండండి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** సామాన్యంగా ఉంటుంది. దూర ప్రాంత ప్రయాణం లాభిస్తుంది.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకు రుణాలు లభిస్తాయి.

**మీనం:** చిరకాల కోరిక తీరుతుంది. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి బాగుంటుంది.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# జనం బతుకుపై ధరణి 'మాయ'

≫ పోర్టల్‌ను ప్రారంభించారు. ప్రభుత్వంలో పారదర్శకత, భూమి రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, ఆస్తి సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయడంతో పాటు వారసత్వ విభజనను సరళీకృతం చేయడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో లొసుగులను తొలగించడం వంటి సౌకర్యాలను ఆన్‌లైన్ ద్వారానే పొందేందుకు వీలుగా ఈ పోర్టల్‌ను రూపొందించారు. ధరణి పోర్టల్‌లో ప్రజలకు సంబంధించిన వ్యవసాయ ఆస్తులు దాదాపుగా కోటి 45 లక్షల లక్షల ఎకరాలకు పైగా భూముల వివరాలు ఇందులో నిక్షిప్తమై ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా ఒక వ్యక్తి పేరిట ఉన్న భూమి ధరణి పోర్టల్‌లో మరో వ్యక్తి పేరు మీద చూపిస్తుండటంతో పాటు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ధరణి సమస్యలు వెల్లువెత్తుతుండటంతో రైతులు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు రైతులు తమ వ్యక్తిగత అవసరాల కోసం భూమిని క్రయ విక్రయాల కోసం రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లగా పాత పాస్ పుస్తకాలు చెల్లవనీ, కొత్తవి తీసుకోవాలంటూ పేచీ పెడుతున్నారు. తాజాగా, రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల అరెస్టు వివాదంలో నష్టపరిహారం కోసం వెళ్లిన కొందరు రైతుల పేరిట ఉన్న భూమి కూడా మాయం కావడం ధరణి సమస్యలకు అద్దం పడుతోంది. మరికొన్ని సందర్భాలలో తమ భూముల్లో ఫారెస్టు ఆఫీసర్లు మొక్కలు నాటుతున్నారని గిరిజన రైతులు లబోదిబోమంటున్నారు. ఈ భూములు తమవని అడిగితే వారిపై ఫారెస్టు అధికారులు భౌతిక దాడులకు దిగడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తుండటంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ తరహా సంఘటనలు అటవీ భూములు ఎక్కువగా ఉన్న గిరిజనులు అధికంగా నివసించే ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలలో చోటు చేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా, వ్యక్తిగత అవసరాల కోసం రైతులు సాగుభూమిని విక్రయిస్తుండగా ఆ భూమిని కొన్న వ్యక్తులు వెంచర్లుగా మారుస్తున్నారు. అయితే, ధరణి పోర్టల్‌లో ఇంకా భూమిని విక్రయించిన వారినే యజమానులుగా చూపించడంతో పాటు రైతుబంధుడబ్బులు కూడా అందుతుండటంతో భూ విక్రేతలు, కొనుగోలుదారులకు మధ్య యాజమాన్య హక్కుల విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ధరణి పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినప్పటి నుంచి జరుగుతున్న సంఘటనలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి.

మరోవైపు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివారు జిల్లాలలో ఈ సమస్యలు ఎక్కువగా తలెత్తుతున్నాయి. భూముల ధరలు ఎక్కువగా ఉండటంతో వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి రియల్టర్లు నాన్ అగ్రికల్చర్ ఫీజు చెల్లించి వెంచర్లుగా మారుస్తుండగా, ధరణి పోర్టల్లో వాటిని మళ్లీ వ్యవసాయ భూములుగా మారుస్తున్నారు. దీంతో ఒకటే భూమిని సాగుభూమిగా, ప్లాట్లుగా రిజిస్ట్రేషన్లు చూపిస్తున్నాయి. దీంతో రెవెన్యూ అధికారులు సదరు భూములను పట్టా భూములుగా పరిగణించి పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం ప్లాట్లుగా విక్రయించిన భూములను మళ్లీ సాగు భూములుగా మారుస్తున్నారు. ఆ తరువాత రైతు బంధు సొమ్ము ఖాతాలో జమ చేస్తున్నారు. దీంతో ఏనాడో భూములను అమ్మేసుకున్న వారికి కొత్త పాసు పుస్తకాలు జారీ చేస్తున్నారు. దీని ప్రకారం...భూమిని విక్రయించిన వారికి యాజమాన్య హక్కులు రావడంతో అప్పటికే వారి వద్ద కొనుగోలు చేసి వెంచర్లుగా మార్చిన రియల్టర్లు, ఆ ప్లాట్లను కొనుగోలు చేసిన యజమానులతో సంబంధిత భూమిపై తమకే హక్కులు ఉన్నాయంటూ గొడవలకు దిగుతున్నారు. దీంతో ధరణి పోర్టల్ తప్పిదాల కారణంగా రియల్టర్ల వద్ద ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోయామని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితమే కొనుగోలు చేసినట్లుగా సేల్ డీడ్ చూపించినప్పటికీ వినిపించుకోవడం లేదనీ, తమ వద్ద పాసు పుస్తకాలు ఉన్నాయంటూ దాడులకు దిగుతున్నారని పేర్కొంటున్నారు. అయితే, సమస్యను గుర్తించినప్పటికీ ధరణి పోర్టల్‌లో ఎలాంటి ఆప్షన్లు లేని కారణంగా ప్లాట్లుగా మారిన భూముల క్లాసిఫికేషన్ మార్చే అవకాశం లేని కారణంగా పరిష్కారం కావడం లేదు.

ఇదిలా ఉండగా, ధరణిలో ఇప్పటికే వివిధ మాడ్యూల్స్ ద్వారా రైతులు పెట్టుకున్న 5 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. 8.50 లక్షల సాదా బైనామాలదీ అదే పరిస్థితి. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు స్వయంగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. అయితే, రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో రెవెన్యూ సదస్సులు వాయిదా పడ్డాయి. తిరిగి ఈ సదస్సులను ఎప్పుడు నిర్వహించేది ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదు. దీంతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అధికారులు ఎలా పరిష్కరిస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలింది. కాగా, భూ సమస్యల పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతుల నుంచి వినతులు తీసుకోవాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అధికారులు సిద్దిపేట నియోజకవర్గంలోని ములుగు గ్రామంలో 272 దరఖాస్తులు అధికారులకు అందగా, ఇప్పటి వరకు కనీసం 132 సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోలేదు. తెలంగాణలో సంపూర్ణ భూవివరాలతో కూడిన పోర్టల్ ధరణిలో లోపాలకు ప్రభుత్వం చెక్ పెట్టేందుకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ ప్రారంభించిన సమయంలో పలు పొరపాట్లు దొర్లాయి. ధరణి పోర్టల్‌లో సర్వే నంబర్లు లేకపోవడం, విస్తీర్ణంలో పొరపాట్లు దొర్లడం, ఆధార్ నంబరుకూడా ఒకదానికి ఒకటి నమోదై ఉంటడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. వాటిని సరిచేసేందుకు మాన్యువల్‌గా అవకాశం లేకుండా పోయింది. దీనిపై ప్రభుత్వానికి వేల సంఖ్యలో ఫిర్యాదులు వెళ్లాయి. అధికారులు కూడా వీటి విషయంలో తలలు పట్టుకున్న పరిస్థితి ఉండటంతో పాటు రైతులు చాలా కాలంగా ఇబ్బంది పడుతున్నారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా అప్లికేషన్ ఫర్ పాస్‌బుక్ డేటా కరెక్షన్ పేరుతో ధరణి పోర్టల్‌లో కొత్తగా మరో మాడ్యుల్ ప్రవేశపెట్టారు. దీంతో బాధిత రైతులకు కాస్త ప్రయోజనం కలిగింది. పాస్ పుస్తకాలలో పేర్లను మార్చడం, భూమి వర్గీకరణ, భూమి రకం మార్పు, భూమి విస్తీర్ణాన్ని సరిచేయడం, సర్వే నంబర్లు మిస్ కావడం, నోషనల్ ఖాతాల నుంచి భూమిని బదలాయించడం, భూమి అనుభవంలో మార్పులకు ఈ కొత్త మాడ్యుల్‌లో అవకాశం కల్పించారు. తెలంగాణ భూ వివరాలకు సంబంధించిన ధరణి పోర్టల్‌లో నెలకొన్న ఈ ఎనిమిది రకాల సమస్యలకు ఒకే మాడ్యుల్‌తో పరిష్కారం చూపించింది ప్రభుత్వం సుదీర్ఘకాలంగా వెంటాడుతున్న ఈ సమస్యకు పరిష్కార మార్గం దొరకడంతో ఇటు బాధిత రైతులతో పాటు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కూడా రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. క్షేత్ర స్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహించి వాటి పరిష్కారం బాధ్యత ఎమ్మెల్యేలకు అప్పగించాలని ప్రభుత్వం ముందుగా భావించినప్పటికీ రాజకీయంగా సమస్యలు వచ్చే అవకాశం ఉందన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆ నిర్ణయం అమలుకు సాహసించలేదు. ధరణిలో దొర్లుతున్న చిన్నచిన్న తప్పుల కారణంగా మధ్య దళారులు లబ్ది పొందుతున్నారు. అధికారులు, కంప్యూటర్‌లో సాంకేతికంగా దొర్లిన తప్పులకు రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతుండటంతో మధ్య దళారులు ప్రవేశించి తప్పులు సరిచేయించుకోవడం మీ వల్ల కాదంటూ అసలు యజమానుల భూమిని తమ పేరుపై మార్చుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఐఎల్ఎఫ్ఎస్) అనే ప్రైవేటు కంపెనీకి అప్పగించింది. అత్యంత కీలకమైన భూ సంబంధిత సమ్యల పరిష్కారం బాధ్యత ప్రైవేటు కంపెనీకి అప్పజెప్పడం రెవెన్యూ చట్టానికి విరుద్ధమనీ, దానికి బదులుగా రెవెన్యూ చట్టాలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకు వస్తే అన్ని సమ్యలకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి సారించకుండా ప్రైవేటు ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించడం అంటే కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తయారైందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నిజాం కాలం నుంచి కొనసాగుతున్న రెవెన్యూ వ్యవస్థను కేవలం డిజిటల్‌గా నిర్వహించడం కష్టసాధ్యంగా మారడంతో భూ సంబంధ వ్యవహారాలలో అనేక సమస్యలు వస్తున్నాయి. ధరణి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హరీష్ రావు నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని వేసింది. ఈ కమిటీ ప్రయోగాత్మకంగా సిద్దిపేట నియోజకవర్గం ములుగులో పర్యటించి ప్రత్యేక సదస్సు నిర్వహించింది. అయితే, ఆ సమస్యలు కూడా నేటికీ పరిష్కారం కాకపోగా, అవి ఎప్పటికి పరిష్కారం అవుతాయో అనే విషయంపై అటు అధికారులు, ఇటు ప్రజలు ఎవరికీ స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా, ధరణిలో ఉన్న లోపాలు సరిదిద్దడానికి, ప్రభుత్వం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మార్గాలను అన్వేషించడానికి ప్రభుత్వం భూ సంబంధిత అంశాలు, సమస్యల పరిష్కారంపై విశేష అనుభవం ఉన్న శేషాద్రి అనే సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించింది. రెవెన్యూ విషయాల్లో కొంత అనుభవం ఉన్నప్పటికీ.. ఎందుకో ఏమో కాని ఆయన కూడా ఈ సమస్యల పరిష్కారానికై అడుగు ముందుకు వేయలేక పోతున్నారు. ఈ అధికారి కొన్ని సూచనలు చేసినప్పటికీ వాటి అమలుకు సంబంధించి ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ధరణిలో లోపాల కారణంగా చిన్నసన్న కారు రైతులు భూ యాజమాన్య హక్కులు కోల్పోతున్నారు. భూమి హక్కు పత్రాలు ఉండి కూడా ధరణి పోర్టల్ వచ్చిన తరువాత ప్రభుత్వం దాదాపు 25 లక్షల ఎకరాల భూమిని రెవెన్యూ చట్టంలోని క్లాజ్ 22ఎ ని అడ్డం పెట్టుకుని నిషేధిత భూముల జాబితాలో ఉంచింది. ప్రభుత్వ, అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూములు మాత్రమే ఈ క్లాజ్ పరిధిలోకి రావాల్సి ఉండగా, ఈ క్లాజ్ కారణంగా అసలైన భూ యజమానులు కూడా తమ భూములను విక్రయించే వీలు లేకుండా పోయింది. కాగా, 2006లో కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రభుత్వం సమగ్ర అటవీ చట్టం తీసుకొచ్చింది. ఈ చట్టం ప్రకారం అప్పటి వరకు అటవీ భూమిని వారసత్వంగా సాగు చేసుకుంటున్న వారికి సంబంధిత భూమిపై హక్కులు కల్పించింది. అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారులు ఈ చట్టాన్ని ఉల్లంఘిస్తుండంతో నిరుపేదలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిపై హక్కులు కోల్పోతున్నారు. మరోవైపు, వినోభా భావే భూదాన ఉద్యమం ద్వారా భూస్వాములు ఇచ్చిన 79 వేల ఎకరాలు భూదాన బోర్డు పరిధిలో ఉండేవి. ధరణి ఏర్పాటుతో రైతులు అనుభవిస్తున్న ఈ భూములపై హక్కులను సైతం నిషేధిత జాబితాలో పెట్టడమే కాకుండా ప్రభుత్వం భూదాన బోర్డునే రద్దు చేసింది. జహీరాబాద్ మండలంలో 3 తరాలుగా సాగు చేస్తున్న సుమారు 2 వేల ఎకరాల వ్యవసాయ పేద రైతుల పట్టా భూమిని ఏ విధమైన ఆధారాలు లేకుండా నిషేధిత భూముల జాబితాలో పెట్టారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికీ ఏదో ఒకరకమైన సంబంధం ఉండే భూమికి సంబంధించిన రెవెన్యూ చట్టాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిసిఎల్ఏకు పూర్తి స్థాయి అధికారి లేకపోవడం కూడా ధరణి సంబంధిత సమస్యలు పేరుకుపోవడానికి కారణమవుతున్నది. ప్రస్తుతం ధరణిలో సమస్యల పరిష్కారానికి కేవలం కలెక్టర్లకు మాత్రమే అధికారం ఉండగా, ఆయన సంబంధిత జిల్లా పరిపాలనా బాధ్యతలతో ప్రజలకు అందుబాటులో ఉండే పరిస్థితి లేకపోవడంతో ధరణికి సంబంధించి లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. వీటిలో అధికంగా పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆస్తి యాజమాన్య హక్కులకు సంబంధించిన కేసులే ఎక్కువగా ఉండటం గమనార్హం.




న్యూఢిల్లీలో సోమవారం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## ఫీజులు పెంపు

≫ హైకోర్టు అనుమతి ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే వసూలు చేసిన ఫీజులు పిటిషన్‌పై తుది తీర్పునకు లోబడి ఉండాలని ఉన్నత న్యాయస్థానం కాలేజీలకు స్పష్టం చేసింది. పాత ఫీజులకు, కొత్త వాటికి మధ్య పెరిగిన సొమ్మును కాలేజీల బ్యాంక్ ఖాతాల్లోనే ఉంచాలని.. ఒకవేళ తుది తీర్పు కళాశాలలకు వ్యతిరేకంగా వస్తే విద్యార్థులకు తిరిగి చెల్లించాలని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రంలోని 79 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో గత బ్లాక్‌పిరియడ్ కంటే ఈ ఏడాది ఫీజులు పెరగనున్నాయి. 36 కాలేజీలకు సంబంధించిన వార్షిక ఫీజు రూ. లక్ష దాటి ఉంది. వీటిలో అత్యధికంగా వార్షిక ఫీజు రూ. 1.73 లక్షలు ఉండగా.. కొన్ని కాలేజీలకు రూ. 1.55 లక్షలు.. మరికొన్ని కాలేజీలకు రూ. 1.50 లక్షలు.. ఇంకొన్ని కాలేజీలకు రూ. 1.45 లక్షలు వార్షిక ఫీజుగా ఉంది. పెరిగిన ఫీజుల భారం 10వేల ర్యాంక్ దాటిని బీసీలతోపాటు.. ఈబీసీ విద్యార్థులపై కూడా పడనుంది. అయితే ప్రభుత్వం నుంచి పెరిగే ఫీజులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుందా? లేదా? అనేది స్పష్టత లేదు. గత ఏడాది కంటే ఈ ఏడాది ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు భారీగా పెరగడంతో.. విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే గత రెండేళ్లుగా కరోనాతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుండగా.. ఇప్పుడు ఫీజులు పెరగడంతో ఇంకా ఆందోళన చెందుతున్నారు.

# బ్రిటన్ కొత్త ప్రధానిగా లిజ్‌ట్రస్

≫ తుదిఫలితాలు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో లిజ్‌ట్రస్‌కు 81,326 ఓట్లు రాగా, రిషిసునాక్‌కు 60,339 ఓట్లు వచ్చాయి. దీనితో దాదాపు 21 వేల ఓట్ల తేడాతో సునాక్‌పై లిజ్‌పైచేయిసాధించారు. బ్రిటన్‌ప్రధానిగా ఎన్నికైన సందర్భంగా లిజ్‌ట్రస్ తన ఆనందాన్ని వ్యక్తంచేసారు. తనకు ఓటువేసిన అందరికీ ఆమెకృతజ్ఞతలు తెలిపారు. తానుప్రజలప్రధానిగా ఉంటానని ప్రకటించారు. వచ్చే రెండేళ్లలో పన్నులు తగ్గించి ఆర్థికవ్యవస్థను బలోపేతంచేసేందుకు సాహసోపేతమైన ప్రణాళికలు రూపొందిస్తానని, ఇంధన సంక్షోభాన్ని పరిష్కరించగలనని ఆమె వెల్లడించారు. కన్సర్వేటివ్‌పార్టీనేత ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాతప్రారంభ దశలో రిషి సునాక్ ముందంజలో దూసుకెళ్లారు. ఎంపిల్లో ఎక్కువ మద్దతు ఆయనకే లభించింది. విదేశాంగమంత్రి ట్రస్‌కు టోరి ఎంపిల మద్దతు తక్కువనే చెప్పవచ్చు. వారిపోలింగ్‌లోట్రస్ రెండోస్థానంలోనిలిచారు. అయితే పార్టీసభ్యులు వేసే ఆన్‌లైన్ పోస్టల్ బ్యాలెట్‌ద్వారాపోలింగ్‌ప్రారంభం అయినప్పటినుంచి ట్రస్‌కు ఆధిక్యం పెరిగింది. అధికారంలోకి వస్తే వెంటనే పన్నులభారం తగ్గిస్తానని ట్రస్‌చేసిన ప్రకటన అందరినీ ఆకర్షించింది. ప్రత్యర్థి రిషి సునాక్ మాత్రం ద్రవ్యోల్బణానిన కట్టడిచేయడంపై ప్రధానంగా దృష్టిపెడతాననే నినాదంతోముందుకు వచ్చారు. ఇలా ప్రచారం ముగింపుదశకు చేరుకున్న సమయంలో వచ్చిన సర్వేలు లిజ్‌ట్రస్‌కే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనావేసాయి.

# ముగ్గురు తెలంగాణ ఉపాధ్యాయులకు జాతీయ ఉత్తమ అవార్డులు

≫ 46 మందిని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. అందులో ముగ్గురు తెలంగాణకు చెందినవారు ఉన్నారు. ఒకరు మహబూబ్‌నగర్‌జిల్లాకు చెందిన టి ఎన్ శ్రీధర్‌ఉండగా.. ములుగుజిల్లాకు చెందిన అబ్బాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కందాల రామయ్య ఉన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాచారంలోని ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌కిచెందిన ప్రిన్సిపల్ సునీతారావు కూడా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. వీరు ముగ్గురు కూడా సోమవారం రాష్ట్రపతి భవన్‌లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. రూ. 50,000 నగదుతోపాటు రజతం మెడల్‌ను అందించారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:05/09/22

| DAY - SINGAM SERIES Dr No:151 | DAY - KUIL SERIES Dr No:151 |
|---|---|
| 1st Prize Rs.100000/- 838465 | 1st Prize Rs.100000/- 741358 |
| 2nd Prize Rs.7000/- 55616 | 2nd Prize Rs.7000/- 58597 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04610 08051 12060 16633 18168 | 00617 09110 32819 42836 56609 |
| 18189 41560 47638 65343 85032 | 62903 78404 81248 81410 81758 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0655 0831 2103 3093 3211 3538 3911 | 1381 1717 1981 2996 3268 5609 6178 |
| 6218 8508 9315 | 7951 8929 9729 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0523 0689 1698 3784 5682 6124 6310 | 0812 1444 2739 3699 6274 6944 7324 |
| 6738 7199 8879 | 9296 9684 9844 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0077 1460 3473 5377 6275 7809 8921 | 0141 1322 3758 5059 6390 7553 9119 |
| 0096 1665 3729 5459 6433 7815 9003 | 0227 1702 3810 5100 6421 7599 9196 |
| 0169 1804 3796 5557 6541 7836 9184 | 0327 1792 3836 5264 6604 7816 9231 |
| 0183 2037 3839 5587 6692 7859 9214 | 0341 2083 4152 5268 6708 7845 9260 |
| 0313 2530 3871 5702 6727 7894 9256 | 0351 2519 4348 5274 6717 7897 9376 |
| 0354 2699 4056 5764 6861 7896 9260 | 0427 2774 4414 5307 6776 8251 9609 |
| 0398 2888 4498 5796 6881 7897 9266 | 0741 2837 4546 5396 6838 8293 9639 |
| 0402 3172 4544 5814 7024 8043 9288 | 0746 3275 4579 5468 6921 8298 9784 |
| 0733 3187 4597 5827 7338 8137 9729 | 0764 3298 4618 5623 6951 8338 9789 |
| 0868 3229 4615 5937 7392 8262 9893 | 0846 3341 4651 5672 7112 8492 9905 |
| 0961 3265 4849 5959 7440 8271 | 0979 3461 4818 5888 7131 8613 |
| 1094 3304 4966 6039 7456 8318 | 1020 3598 4840 5983 7209 8763 |
| 1353 3306 5006 6055 7555 8327 | 1058 3599 4883 6040 7250 8818 |
| 1407 3371 5030 6119 7609 8535 | 1080 3650 4942 6229 7454 8843 |
| 1419 3466 5316 6181 7696 8787 | 1211 3695 5029 6263 7465 8885 |

**ROSA DEER ROYAL MONDAY**
DrawDate on:05/09/22

| DAY - ROSA SERIES Dr No:151 | DAY - DEER SERIES Dr No:151 |
|---|---|
| 1st Prize Rs.100000/- 459586 | 1st Prize Rs.100000/- 678297 |
| 2nd Prize Rs.7000/- 39460 | 2nd Prize Rs.7000/- 27782 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10730 18201 23794 25366 45683 | 08679 15711 17072 26039 37073 |
| 51159 62063 68205 71750 73771 | 42785 46500 49014 49950 74257 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0056 0397 1654 2894 3694 4299 5789 | 0528 1698 2798 4391 5081 5289 5342 |
| 7832 8253 8685 | 8499 9164 9229 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1619 2000 2806 2943 3410 4338 4379 | 0460 1092 2504 2533 4214 4815 4978 |
| 4891 8479 9185 | 5539 5899 9800 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0024 1192 3087 4974 6462 7379 9014 | 0328 1009 2943 4518 6313 7632 8845 |
| 0062 1221 3110 4987 6531 7405 9312 | 0392 1078 3074 4521 6325 7819 9008 |
| 0063 1253 3217 5002 6581 7438 9477 | 0442 1137 3089 4840 6406 7845 9026 |
| 0186 1580 3274 5090 6610 7483 9506 | 0504 1281 3127 5002 6566 7893 9060 |
| 0373 1724 3379 5243 6730 7555 9523 | 0523 1329 3192 5120 6586 7933 9095 |
| 0404 1895 3534 5291 6789 7671 9662 | 0537 1347 3367 5136 6640 8023 9106 |
| 0549 1916 3635 5309 6910 7833 9823 | 0595 1356 3554 5432 6720 8052 9129 |
| 0592 2231 3702 5414 6924 7834 9836 | 0606 1376 3821 5581 6752 8096 9331 |
| 0622 2253 3724 5434 7028 8044 9902 | 0616 1615 3922 5601 6918 8100 9386 |
| 0647 2450 4096 5495 7041 8050 9964 | 0627 1680 4178 5642 6923 8109 9405 |
| 0668 2547 4141 5625 7070 8174 | 0695 1822 4334 5834 6979 8272 |
| 0760 2556 4228 5976 7240 8307 | 0710 1842 4357 6028 7132 8474 |
| 0822 2871 4407 6307 7247 8565 | 0731 1984 4473 6240 7183 8509 |
| 0965 3008 4527 6388 7297 8779 | 0800 2284 4474 6243 7503 8556 |
| 1058 3059 4530 6431 7304 8816 | 0899 2547 4514 6294 7606 8661 |

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:05/09/22

| DAY - THANGAM SERIES Dr No:151 | DAY - VAIRAM SERIES Dr No:10 |
|---|---|
| 1st Prize Rs.100000/- 376724 | 1st Prize Rs.50000/- 164739 |
| 2nd Prize Rs.7000/- 46966 | 2nd Prize Rs.7000/- 88013 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08773 13467 15448 23048 51940 | 19173 22186 25468 33617 36517 |
| 59843 71718 76034 83888 99296 | 54755 59346 60095 67966 85121 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0495 1724 3668 5622 5931 6252 6558 | 0967 1752 3419 4483 5517 6411 6661 |
| 6638 8354 9423 | 7694 8178 8857 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2833 3135 3804 4488 4824 5027 6253 | 1906 2830 3552 3623 5524 6387 6764 |
| 6708 7411 7679 | 7363 7908 8167 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0177 1411 2618 4205 5850 7515 8991 | 0140 1763 4154 4962 6440 8110 9113 |
| 0275 1462 2635 4605 6094 7637 9049 | 0142 1887 4156 5106 6655 8201 9306 |
| 0345 1528 2701 4635 6097 7749 9343 | 0198 2048 4196 5119 6732 8276 9398 |
| 0720 1574 2760 4688 6216 7835 9390 | 0200 2444 4235 5145 6799 8294 9450 |
| 0728 1736 2991 4942 6324 7962 9421 | 0354 2450 4306 5184 7173 8365 9466 |
| 0734 2148 2995 4974 6350 8060 9429 | 0484 2564 4407 5213 7176 8548 9553 |
| 0812 2201 3102 5069 6357 8081 9483 | 0757 2651 4453 5441 7183 8554 9608 |
| 0841 2202 3277 5303 6451 8085 9484 | 0809 3006 4549 6021 7449 8587 9718 |
| 0902 2223 3313 5326 6787 8132 9586 | 0965 3055 4562 6038 7587 8669 9842 |
| 1007 2283 3342 5356 6974 8183 9709 | 1003 3065 4733 6145 7747 8702 9896 |
| 1165 2336 3766 5394 7196 8514 | 1069 3313 4801 6179 7818 8807 |
| 1283 2353 3839 5396 7236 8706 | 1172 3400 4803 6182 7925 8903 |
| 1286 2394 3848 5476 7359 8866 | 1296 3528 4836 6224 7989 8921 |
| 1287 2408 4092 5711 7396 8917 | 1565 3643 4925 6227 8010 8950 |
| 1323 2451 4204 5751 7428 8938 | 1669 3941 4943 6359 8072 8959 |

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:05/09/22

| DAY - NALLANERAM SERIES Dr No:151 | DAY - MANI SERIES Dr No:10 |
|---|---|
| 1st Prize Rs.50000/- 571923 | 1st Prize Rs.50000/- 354161 |
| 2nd Prize Rs.7000/- 01703 | 2nd Prize Rs.7000/- 54990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 31726 36651 38142 41188 42954 | 16321 21327 23075 33968 38579 |
| 49386 55702 70352 83590 90942 | 43724 47673 55333 66514 83251 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0369 1401 3011 3452 3913 4658 4923 | 1493 1632 2670 2737 2905 4733 5426 |
| 5055 6397 9290 | 5531 7690 9542 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2404 2743 3067 4214 4770 5563 5604 | 0076 1449 1456 1855 3194 4771 5403 |
| 6686 7379 7955 | 5785 6776 7444 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 0974 2752 4262 5449 7585 9003 | 0025 1253 3099 4791 6247 7735 8506 |
| 0050 1152 2836 4263 5920 7622 9012 | 0058 1350 3131 4805 6359 7763 8554 |
| 0230 1613 2861 4302 5978 7683 9337 | 0105 1515 3156 5057 6375 7784 8932 |
| 0244 1647 2924 4334 6381 7766 9418 | 0230 1677 3322 5119 6517 7860 9090 |
| 0284 1764 3058 4394 6390 7916 9425 | 0321 1699 3347 5124 6719 7884 9322 |
| 0291 1815 3256 4415 6472 7976 9536 | 0353 1748 3431 5328 6994 7897 9451 |
| 0394 1928 3328 4461 6541 8100 9671 | 0435 1878 3447 5386 6996 7990 9490 |
| 0412 1953 3376 4617 6592 8129 9680 | 0503 1912 3641 5425 7090 8049 9539 |
| 0457 1976 3393 4805 6630 8358 9684 | 0537 2163 3668 5471 7258 8087 9578 |
| 0538 1990 3533 4813 6721 8473 9921 | 0649 2268 3721 5483 7317 8158 9963 |
| 0662 2062 3596 4883 6814 8479 | 0745 2320 3800 5613 7450 8190 |
| 0676 2199 3792 4984 6837 8714 | 0754 2375 3825 5631 7457 8196 |
| 0716 2348 3821 4988 6933 8747 | 1038 2412 3953 6166 7585 8364 |
| 0730 2673 3846 5105 7551 8751 | 1092 2659 4416 6224 7619 8375 |
| 0910 2702 3953 5385 7556 8976 | 1169 2866 4506 6241 7639 8496 |

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:05/09/22

| DAY - KUMARAN SERIES Dr No:151 | DAY - VISHNU SERIES Dr No:151 |
|---|---|
| 1st Prize Rs.50000/- 635386 | 1st Prize Rs.50000/- 635111 |
| 2nd Prize Rs.7000/- 26846 | 2nd Prize Rs.7000/- 42399 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11989 18439 21144 21370 50392 | 01268 02576 03323 51600 54846 |
| 52791 53018 75354 92805 98279 | 58793 69974 74916 86894 88178 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0715 0900 0948 1861 2557 2962 5322 | 0077 0500 1026 1891 3664 5502 5696 |
| 5571 9433 9882 | 6040 7472 8660 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0933 1819 2191 2776 3894 3905 4075 | 0847 0997 1676 1983 2615 4871 6095 |
| 6037 8425 8692 | 6679 9462 9594 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 1962 3263 4525 6161 7427 9245 | 0030 1233 2312 3756 5954 7696 9327 |
| 0092 2299 3390 4678 6232 7477 9277 | 0228 1290 2390 3999 6010 7697 9328 |
| 0225 2347 3404 4873 6428 7583 9291 | 0242 1359 2742 4216 6039 7769 9341 |
| 0292 2424 3507 5062 6467 8098 9352 | 0320 1454 2827 4375 6120 7900 9357 |
| 0518 2446 3562 5188 6629 8132 9524 | 0482 1528 3015 4439 6559 8005 9398 |
| 0572 2533 3662 5337 6697 8236 9554 | 0506 1561 3016 4783 6577 8054 9434 |
| 0919 2582 3762 5359 6877 8510 9625 | 0559 1620 3084 4813 6617 8364 9458 |
| 0975 2599 3861 5757 6905 8603 9938 | 0646 1660 3137 5005 6665 8582 9534 |
| 1164 2717 3998 5781 7094 8857 9951 | 0751 1770 3208 5220 6793 8636 9813 |
| 1200 2888 4132 5849 7168 8875 9992 | 0805 1857 3226 5376 6811 8733 9914 |
| 1404 2903 4259 5868 7240 8880 | 0839 1952 3299 5378 7095 8914 |
| 1667 2960 4313 5874 7288 8884 | 1020 2097 3387 5442 7278 9170 |
| 1692 3103 4379 5930 7296 8991 | 1096 2193 3429 5506 7288 9176 |
| 1903 3116 4382 5947 7332 9083 | 1098 2248 3671 5765 7473 9220 |
| 1926 3121 4384 5989 7423 9123 | 1099 2279 3677 5823 7515 9236 |

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:05/09/22

| DAY - SWARNALAXMI SERIES Dr No:151 | DAY - LION SERIES Dr No:10 |
|---|---|
| 1st Prize Rs.50000/- 454227 | 1st Prize Rs.50000/- 153768 |
| 2nd Prize Rs.7000/- 32785 | 2nd Prize Rs.7000/- 42610 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19362 21714 32498 43622 54777 | 18435 29869 31811 53165 53527 |
| 65518 76826 87337 98114 98825 | 64397 75456 86866 97783 97991 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1369 4316 5644 5645 7102 9046 9099 | 0828 1626 5895 6170 6420 7931 8064 |
| 9215 9374 9870 | 8666 9352 9602 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1012 1070 1831 2204 2216 4377 4633 | 1459 2175 2338 3218 4945 5917 7010 |
| 6189 7141 8860 | 8733 9365 9772 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0115 2218 3856 5196 6287 7334 8782 | 0166 1488 2649 4684 6060 8052 9630 |
| 0177 2227 3921 5277 6385 7438 8797 | 0382 1521 2747 4836 6225 8438 9650 |
| 0519 2334 4125 5335 6386 7559 9140 | 0398 1644 2774 4929 6244 8461 9690 |
| 0856 2519 4304 5337 6411 7656 9277 | 0490 1658 2787 4954 6249 8532 9711 |
| 0857 2525 4414 5452 6467 7677 9443 | 0569 1676 3276 4965 6530 8579 9729 |
| 0957 2682 4441 5497 6543 7870 9453 | 0576 1809 3277 4992 6609 8624 9732 |
| 0980 2691 4684 5579 6759 7902 9574 | 0762 1815 3425 5029 6616 8780 9853 |
| 1301 2755 4833 5609 6777 8097 9576 | 0797 1826 3496 5096 6867 8841 9883 |
| 1471 2928 4897 5814 6887 8130 9661 | 0864 1866 3806 5344 7205 9052 9891 |
| 1581 3002 4991 5971 7090 8144 9817 | 0897 1949 3901 5488 7223 9125 9991 |
| 1666 3136 5026 6076 7144 8287 | 0955 1959 3909 5560 7407 9128 |
| 1786 3219 5062 6094 7151 8310 | 0987 2399 3916 5567 7694 9129 |
| 1855 3628 5112 6161 7161 8522 | 0998 2400 4089 5574 7886 9484 |
| 1868 3707 5169 6231 7221 8740 | 1033 2452 4403 5986 7908 9516 |
| 2055 3804 5189 6261 7250 8754 | 1326 2483 4615 6027 8033 9567 |

# ప్రాణాలు హరిస్తున్న అతివేగం

## ప్రముఖుల కుటుంబాల్లోనూ విషాదం
## మిగుల్చుతున్న రోడ్డు ప్రమాదాలు
## సీటుబెల్టు ధరించి ఉంటే
## సైరస్ మిస్త్రీ బతికేవారు: పుణె పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో పారిశ్రామిక దిగ్గజం సైరస్‌మిస్త్రీ దుర్మరణం చెందడం దేశవ్యాప్తంగా అన్ని వర్గాలను శోకసంద్రంలో ముంచింది. ఈ ప్రమాదంలో మిస్త్రీ స్నేహితుడు జహంగీర్ పండోల్ కూడా మరణించగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం జరగడానికి కారును నడుపుతున్న అనాహిత పండోల్ అనే వైద్యురాలు నిర్లక్ష్యమే కారణమని, ఆమె అతి వేగంతో రాంగ్‌రూట్‌లో కారును నడపడం వల్లే వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొందని పోలీసులు చెబుతున్నారు. ఇక కారు వెనుక సీట్లో కూర్చున్న సైరస్‌మిస్త్రీతోపాటు ఆయన స్నేహితుడు జహంగీర్ పండోల్ సీటు బెల్టులు ధరించకపోవడంతో అన్ని రక్షణ వ్యవస్థలు కలిగిన ఖరీదైన మెర్సిడెస్ బెంజ్ కారులో ప్రయాణించినా వారిద్దరూ ఘటనా స్థలంలోనే దుర్మరణం చెందడం గమనార్హం. ఈ ప్రమాద సమయంలో మిస్త్రీతోపాటు ఆయన స్నేహితుడు జహంగీర్ సీటుబెల్టు ధరించివుంటే కారులో ఎయిర్ బెలూన్లు తెరుచుకుని అవి వారిద్దరిని కచ్చితంగా రక్షించి ఉండేవని పోలీసులు చెబుతున్నారు. ఒక్క సైరస్ మిస్త్రీయే కాదు.. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన అనేక రోడ్డు ప్రమాదాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా పలువురు ప్రముఖులు దుర్మరణం పాలయ్యారు.

ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న దేశాల్లో భారత్ మొదటి ఐదు స్థానాల్లో ఉన్నదంటే మన దేశంలో జరుగుతున్న ప్రమాదాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. దేశంలో యేటా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో లక్షా 25వేల మంది మరణిస్తుండగా, ఇందులో 70 శాతం 18 యేళ్ళ నుంచి 40 ఏళ్లలోపు వారే కావడం, వీరంతా కుటుంబాలకు మూల స్తంభాలుగా ఉన్నవారు కావడం గమనార్హం. తెలుగు రాష్ట్రాల్లో యేటా 15 వేలమంది దాకా రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తుండగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఇది కొంత ఎక్కువగానే ఉందని చెప్పాలి. రోడ్డుప్రమాదం చిన్నదైనా, పెద్దదైనా మరణాలు ఎక్కువగా ఉంటుండడం, ఇదే సమయంలో దీనికి నాలుగింతలు క్షతగాత్రులు ఉండడం మరో విశేషం. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారు బీద, మధ్య తరగతి ప్రజలైతే వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయి. సంపన్న వర్గాలైతే వారి కుటుంబాలు ఎలాగోలా నెట్టుకువస్తున్నా బీద, మధ్య తరగతి ప్రజల గోస మరింత తీవ్రంగా ఉంటోంది. ఇక రోడ్డు ప్రమాదాల్లో సామాన్యులు సంగతి ఎలా ఉన్నా చట్టాలు, న్యాయాలు, నిబంధనలు తెలిసిన ప్రముఖులు సైతం మరణిస్తుండడం శోచనీయమైన విషయం. అనేక సమయాల్లో అనేక అంశాలపై అనర్గళంగా మాట్లాడే ప్రముఖులు రహదారులపై ప్రయాణిస్తున్న సమయంలో చిన్నపాటి జాగ్రత్తలు పాటించకపోవడంతో అన్యాయంగా దుర్మరణం పాలవుతున్నారనేది కాదనలేని వాస్తవం.

సైరస్ మిస్త్రీ ఆయన స్నేహితుడు జహంగీర్ పండోల్ ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల మరణించారని అక్కడి పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి ఘటనలు తెలుగు రాష్ట్రాల్లో అనేకం జరిగాయి. ఇందులో మొదటిది 2012 నవంబర్ నెలలో శ్రీకాకుళం జిల్లాలో తెలుగుదేశం ముఖ్య నేత ఎర్రన్నాయుడు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురికాగా సీటు బెల్టు ధరించని కారణంగా తలకు బలమైన గాయం తగిలి ఆయన మరణించారు.

దీని తరువాత తెలుగుదేశం నేత లాల్‌జాన్‌పాషా హైదరాబాద్ నుంచి గుంటూరుకు కారులో వెళుతూ నల్లగొండ జిల్లా చౌటుప్పల్ వద్ద ప్రమాదానికి గురై దుర్మరణం పాలయ్యారు. గుంటూరులో జరిగే పంద్రాగస్టు వేడుకలకు హాజరయ్యేందుకు ఆయన కారులో వెళుతూ వాహనాన్ని వేగంగా నడపాలని డ్రైవర్‌కు పురమాయించారు. ఇదే సమయంలో వర్షం కురుస్తుండడంతో కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో లాల్‌జాన్‌పాషా సీటు బెల్టు ధరించి ఉంటే ప్రాణాలతో బయటపడేవారని పోలీసులు తెలిపారు. దీని తరువాత తెలుగుదేశం నాయకుడు నందమూరి హరికృష్ణ తనయుడు జానకీరాం కారులో గుంటూరు వెళుతుండగా చౌటుప్పల్ వద్ద రాంగ్ రూటులో వస్తున్న ట్రాక్టర్‌ను తప్పించపోయి కారు బోల్తా పడడంతో చనిపోయాడు. ఈ ఘటనలో జానకీరాం సీటు బెల్టు ధరించి ఉంటే ప్రాణాలతో బయటపడే వాడని పోలీసులు చెబుతున్నారు. అంతకుముందు పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లా మైసిగండి వద్ద బిజెపి నాయకురాలు ఝాన్సీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి లోనవగా ఆమె దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటనలో ఝాన్సీ సీటు బెల్టు ధరించి ఉంటే బతికేవారని పోలీసులు తెలిపారు. దీని తరువాత 2018 ఆగస్టు నెలలో సినీనటుడు ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణ ప్రయాణిస్తున్న కారు నల్లగొండ జిల్లా అన్నెపర్తి వద్ద ప్రమాదానికి గురవగా ఆయన దుర్మరణం చెందారు. ఈ ప్రమాదానికి కారు అతివేగంతో వెళ్లడమే కారణమని పోలీసులు తెలిపారు.



ఈ ఘటనకు ముందు ఔటర్ రింగు రోడ్డుపై తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ డిజిపి పేర్వారం రాములు మనవడితోపాటు ఇద్దరు మరణించారు. ఈ ఘటనలో కూడా చనిపోయిన ఇద్దరు సీటు బెల్టులు ధరించకపోవడం గమనార్హం. అంతకుముందు ఔటర్ రింగురోడ్డుపై పటాన్‌చెరు వద్ద జరిగిన ప్రమాదంలో కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుమారుడు ప్రతీక్ రెడ్డి సహా ఇద్దరు మరణించారు. ఈ ఘటనకు మితిమీరిన వేగం కారణమని తేలింది. ఈ తరహా ప్రమాదాలు నగరంలోనూ అనేకం జరిగాయి. ఐదేళ్ల క్రితం జూబ్లీహిల్స్ పరిధిలో సంపన్న వర్గానికి చెందిన ఓ యువకుడు తన స్నేహితురాలితో కలిసి పబ్‌కు వెళ్లి ఇంటికి వస్తుండగా మితిమీరిన వేగం కారణంగా కారు చెట్టుకు ఢీకొనడంతో ముందు భాగంలో ఉన్న యువతి చనిపోయింది. అదే యేడాది మే నెలలో తెల్లవారుజామున రెండు గంటల సమయంలో అప్పటి ఏపి మంత్రి నారాయణ కుమారుడు నిషీత్ నారాయణ తన స్నేహితుడు రాజారవితో కలిసి మెర్సిడెజ్ బెంజ్ కారులో ప్రయాణిస్తూ మెట్రో రైలు పిల్లర్‌ను ఢీ కొట్టడంతో ఇద్దరు దుర్మరణం చెందారు.

ఈ ఘటనలో నిషీత్‌తోపాటు రాజా రవి సీటు బెల్టులు ధరించినప్పటికీ, ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఉన్న బెలూన్లు తెరుచుకున్నప్పటికీ వారు ప్రయాణిస్తున్న వాహనం 210 కిలో మీటర్ల వేగంతో వెళుతూ మెట్రో పిల్లర్‌ను ఢీకొనడం వల్ల ఇద్దరు మరణించారు. ఒకవేళ నిషీత్, రాజారవిలు ప్రయాణించిన కారు పరిమిత వేగంతో వెళ్లివుంటే వారు కచ్చితంగా ప్రాణాలతో బయటపడే వారని పోలీసులు అంటున్నారు.

### స్పీడ్‌గన్‌లతో వేగాన్ని అంచనా వేస్తూ జరిమానాలకే పరిమితమవుతున్న పోలీసులు

ఇదిలావుండగా అతివేగంతో వెళుతున్న వారిని కట్టడి చేసేందుకు దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల పోలీసు, రవాణా శాఖలు స్పీడ్‌గన్‌లతో వాహనదారులను పట్టు కుంటున్నా వారికి జరిమానాలతోనే సరిపుచ్చుతోంది. అతివేగంతో వెళుతున్న వాహనదారులు పట్టుబడితే వారి లైసెన్స్‌లను రద్దు చేయడం లేదా నాలుగైదు రోజులపాటు జైలు శిక్ష విధించడం లాంటివి చేస్తే వాహనదారులు కచ్చితంగా భద్రతా ప్రమాణాలను పాటించి, ప్రమాదాలకు దూరంగా వుంటారని నిపుణులు అంటున్నారు.



గణపతికి పూజలు నిర్వహిస్తున్న డా. వకుళాభరణం కృష్ణమోహన్, ఉపేంద్ర, కిషోర్‌గౌడ్ తదితరులు

# ఖైరతాబాద్ గణేశుడికి డా. వకుళాభరణం ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** పర్యావరణహితంగా పూర్తిగా మట్టితో నిర్మింపచేసి కొలువుతీర్చిన ఖైరతాబాద్ పంచముఖ శ్రీమహా లక్ష్మీగణపతికి రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్ రావు తమ సభ్యులతో కలిసి సోమవారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనం అనిర్వచనీయ అనుభూతి కలిగించి ప్రసన్న తను చేకూర్చిందన్నారు. నిర్వాహకులు ఛైర్మన్ డా.వకుళాభరణం, సభ్యులు సిహెచ్.ఉపేంద్ర, కె.కిషోం ౯గౌడ్‌లకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ గత 68 యేళ్లుగా ఖైరతా బాద్‌లో గణేశుడిని ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించి నవరాత్రులు నిర్వ హిస్తుం డడం ఆనవాయితీగా కొనసాగడం గొప్పగా ఉందన్నారు. కోరిన మొక్కులను తీర్చే దేవుడిగా ఈ గణపతికి పేరుందని తెలుపుతూ రాష్ట్ర, దేశప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యవంతులుగా ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

# నర్సుపై అత్యాచారం కేసులో నిందితుడికి ముందస్తు బెయిలు

**హైదరాబాద్(సైఫాబాద్), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** నర్సుపై అత్యాచారం చేసిన ఘటనలో రాంనగర్‌కు చెందిన నిందితుడైన డాక్టర్ కోటం సందీప్ ఎట్టకేలకు నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కనిపించారు. గత నెల 10న బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కాగా నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీ సులు తెలిపారు. నిందితుడైన డాక్టర్‌ను కాపాడేందుకు అతడి తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించినట్లు సమాచారం.

న్యాయస్థానం సోమవారం నిందితుడికి ముందస్తు బెయిల్ ఇవ్వడంతో అతడు బెయిల్ పేపర్లతో నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు వచ్చాడు. హిమాయత్ నగర్‌లోని ఓ ఆసుపత్రిలో బాధితురాలు నర్సుగా, సందీప్ భరద్వాజ్ వైద్యుడిగా పనిచేస్తున్నారు. నైట్‌డ్యూటీలో ఉన్న వైద్యుడు నర్సును ప్రలోభాలకు గురిచేసి పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి ఆమెతో శారీరక సంబంధాలు కొన సాగించారు. కాలక్రమేణ పెళ్లి విషయాన్ని ఎత్తిన నర్సును అతను భౌతికంగా గాయపరిచారని రెండుసార్లు నారాయణగూడ పోలీసులను ఆశ్రయించారు. పోలీసు అధికారి గట్టిగా అతనికి వార్నింగ్ ఇవ్వడంతో ఆమెను పెళ్లి చేసు కుంటామని చెప్పి నమ్మించి ఆర్యసమాజ్‌కు ఆమెను తీసుకువెళ్లి మళ్లీ వెనక్కి తీసుకువచ్చారని తెలిసింది. దీంతో నిందితుడిపై నారాయణగూడ పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. 25 రోజులపాటు నిందితుడి అచూకీ తెలుసు కోకుండా పోలీసులు జాప్యం చేశారు. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేయ కుండా ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పోలీ సులే సలహా ఇచ్చినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

# స్పౌజ్ టీచర్ల అరెస్టు అక్రమం

## వారిని వెంటనే విడుదల చేయాలి: టిపిటిఎఫ్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** స్పౌజ్ టీచర్ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని.. అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) డిమాండ్ చేసింది. జిఒ 317లో భాగంగా భార్యాభర్తల బదలీలు బ్లాక్ చేయబడిన 13 జిల్లాలలోకి బదలీలు చేయాలని దీర్ఘకాలంగా ఉపాధ్యాయులు పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించడం లేదని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ విమర్శించారు.

సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలపడానికి వచ్చిన స్పౌజ్ బాధిత ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం వేళనైనా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేయాలని.. ఒక వైపు సన్మానాలు చేస్తూ.. మరోవైపు అరెస్టులు చేయడం ఉపాధ్యాయులను అవమానించడమేనని అన్నారు. అరెస్టు చేసిన ఉపాధ్యాయులను తక్షణమే విడుదల చేయాలని ముత్యాల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నర్సింగ్ విద్యార్థిని కేసులో హైదరాబాద్, హనుమకొండలో ఎన్ఐఎ సోదాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** సంచలనం రేపిన నర్సింగ్ విద్యార్థిని రాధ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ మరోసారి విచారణ చేబట్టింది. వైజాగ్‌కు చెందిన రాధ హైదరాబాద్‌లో వుండగా చైతన్య మహిళా సంఘం (సిఎంఎస్) అనే సంస్థ ప్రతినిధులు ఆమెకు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలను నూరిపోసి బల వంతంగా నక్సలైట్‌గా మార్చి ఎఒబిలో నక్సలైట్లలో చేర్పించారని రాధ తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈ కేసులో మొదట ఎపి పోలీసులు విచారించగా ఆ తరువాత జాతీయ దర్యాప్తు సంస్థ దీనిపై విచారణ చేబట్టింది. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు విచారించిన ఎన్ఐఎ తాజాగా సోమవా రం నాడు హైదరాబాద్‌తోపాటు హనుమకొండలో సోదాలు నిర్వహించింది. హైద రాబాద్‌లోని సిఎంఎస్ రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, హనుమకొండలోని కోకన్వీనర్ రాధ, సభ్యురాలు అనిత ఇళ్లలో ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరి ఇంట్లోని సాహిత్య పుస్తకాలు, విరసం పుస్తకాలను అధికారులు జప్తు చేశారు. ఈ కేసులో మరోసారి విచారణకు రావాలని ఎన్ఐఎ అధికారులు జ్యోతి సహా ఇద్దరిని ఆదేశించారు. కాగా ఎన్ఐఎ అధికారుల సోదాలపై జ్యోతి మీడియాతో మాట్లాడుతూ తమపై కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. నర్సింగ్ విద్యార్థిని రాధ కేసులో తమకు ఎలాంటి సంబం ధం లేదని, దీనిపై రాధ తల్లితో పోలీసులు బలవంతంగా తమపై తప్పుడు కేసును నమోదు చేయించారని ఆమె అన్నారు. మావోయిస్టుల భర్తీల గురించి ఎన్ఐఎ అధికారులు అడిగారని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని తాను చెప్పినట్లు ఆమె తెలిపారు. తన ఇంట్లోని కొన్ని పుస్తకా లను వారు జప్తు చేశారని ఆమె తెలిపారు. రాధా నిజంగానే నక్సలైట్లలో చేరిందా? అనే విషయం తనకు తెలియదని ఆమె తెలిపారు. తమ సంస్థలో మహిళల సభ్యత్వం, ఇతర కార్యకలాపాల గురించి ప్రశ్నించారని, మరోసారి విచారణకు రావాలని కోరారని ఆమె తెలిపారు. కాగా తెలంగాణలో మావోయిస్టు పార్టీ కార్యకలాపాలు పెరిగిపోయాయని వస్తున్న వార్తల నేపథ్యంలోనే హైదరా బాద్ సహా హనుమకొండలో ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించడం సంచలనం రేపింది.

# అప్‌గ్రేడ్ చేయకపోతే ఇలాగే జరుగుతుంది

## బెంగళూరు వరదలపై మంత్రి కెటిఆర్ స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** కర్ణాటక రాజధాని బెంగళూరును భారీవర్షాలు ముంచెత్తిన విషయం తెలిసిందే. వర్షం కారణంగా ఐటీ కారిడార్‌లోని తమ కంపెనీలకు రూ.225 కోట్ల నష్టం వాటిల్లినట్లు బెంగళూరు ఔటర్ రింగ్‌రోడ్ కంపెనీస్ ఆసోసియేషన్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి లేఖ కూడా రాసింది. దీనిపై తెలంగాణ ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. పెరుగుతున్న పట్టణీకరణతో మౌలిక వసతులను అప్‌గ్రేడ్ చేసేందుకు తగినంత మూలధనం లేకపోతే ఇలాగే జరుగుతుందని బెంగళూరు నగరాన్ని ఉద్దేశించి మంత్రి కెటిఆర్ ట్వీట్ చేశారు. 'మన నగరాలే దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తాయి. అటువంటి నగరాల్లో మౌలిక వసతులు బాగుండాలి. నాణ్యమైన రోడ్లు, నీరు, గాలి, నీటి నిర్వహణ సదుపాయాలు కల్పించడం పెద్దకష్టమైన పని కాదు, అందుకు అవసరమైన మూల ధనాన్ని కేంద్ర హౌసింగ్, అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ చూసుకోవాలి. పట్టణ ప్రణాళిక పాలనలో మనకు సంస్కరణలు చాలా అవసరం. నేను చెప్పిన మాటలు చాలామంది హైదరాబాదీలకు నచ్చకపోవచ్చు, ఎందుకంటే గతంలో ఇదే పరిస్థితి హైదరాబాద్‌కు వచ్చినప్పుడు కొందరు బెంగళూరు నేతలు మనల్ని విమర్శించారు. కానీ ఒక దేశంగా ఎదగాలంటే ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవాలి' అని ట్విట్టర్ వేదికగా మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు.

# విఆర్ఎలూ.. ఆందోళన చెందొద్దు, సర్కారుతో పోరాడుదాం

## మృతుడు అశోక్ కుటుంబానికి రేవంత్‌రెడ్డి ఫోన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** రాష్ట్రంలోని విఆర్ఏలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలపై అసెంబ్లీలో చర్చిస్తామని పిసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో బొల్లారం గ్రామానికి చెందిన వీఆర్ఏ అశోక్ మృతిపట్ల ఆయన తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అశోక్ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీఆర్ఏలు ఎవరూ ఆందోళనకు గురి కావొద్దని.. ప్రభుత్వంతో పోరాడుదామని సూచించారు. ఈ అంశంపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో మాట్లాడి అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామని తెలిపారు. వీఆర్ఏల సమస్యలపై సిఎం కెసిఆర్‌కు వివరంగా లేఖ రాస్తామని చెప్పారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వంతో కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.



### అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరగాలి: భట్టి

ప్రజా సమస్యలన్నింటిపైనా చర్చించేలా అసెంబ్లీ సమావేశాలు జరగాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆకాంక్షించారు. అసెంబ్లీ సమావేశాలు కనీసం 20 రోజులైనా జరపాలని ఆయన కోరారు. సెప్టెంబర్ 17పై బిజెపి, టిఆర్ఎస్ రాజకీయం చేస్తున్నాయని భట్టి విమర్శించారు. మునుగోడులో కాంగ్రెస్‌దే విజయమని,,, టిఆర్ఎస్‌కు రెండో స్థానమే దక్కుతుందని జోస్యం చెప్పారు.

అసెంబ్లీ సమా వేశాల కారణంగా పాదయాత్రకు వెళ్లలేకపోతున్నానని తెలిపారు.

కాగా, పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాలని ఉపాధ్యాయ సంఘాలు భట్టిని కోరారు. సిఎల్పీ కార్యాలయంలో పలువురు ఉపాధ్యాయ నేతలు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు.

# 9న కాళోజీ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 9న కాళోజీ జయంతి సందర్భంగా ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, కార్పొరేషన్లలో ఉత్సవాలు నిర్వహించాలని ఆదేశించింది. అన్ని జిల్లాల్లోనూ కాళోజీ జయంతి జరపాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

# బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు ప్రాధాన్యత

**తిరుమల,సెప్టెంబరు 5, ప్రభాత వార్తప్రతినిధి:** రెండేళ్ల తరువాత ఈనెల 27నుంచి తిరుమలకొండపై మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు ప్రాధాన్యత కల్పించి, పెద్దపీట వేయడానికి టిటిడి సిద్ధమవుతోంది. బ్రహ్మో త్సవాలు జరిగే తొమ్మిది రోజులు సర్వదర్శనాలకే పెద్దపీట వేసి, అన్ని ప్రివిలేజ్డ్ దర్శనాలు రద్దుచేశారు. సెప్టెంబర్ 27నుంచి మొదలయ్యే సాలకట్ల బ్రహ్మో త్సవాల్లో 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం, సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే కల్పించి, మిగిలిన 300 రూపాయలు ప్రత్యేక దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు అన్నీ రద్దుచేస్తున్నట్లు టిటిడి ఇప్పటికే ప్రకటించింది. .


IN THE COURT OF HON'BLE II ADDL. DISTRICT - CUM - II ADDL. MSJ - CUM - II ADDL. FAMILY COURT :: AT MEDCHAL
A.S. NO.246 OF 2015
BETWEEN:
**The Commander,** HQ, Andhra Sub-Area (TASA) Bollarum, Secunderabad and another ...Appellant
AND
**Mr. S.D. Karuna Karana and 4 others.** ...Respondents
To
1. **S.D.Karunakaran,** S/o S.D. Swamy, Aged about 71 Years, Occ : Ex-Serviceman
2. **B. Vardharajan,** S/o Babu, Aged about 60 years, Occ : Ex-Serviceman
3. **M. Raviraj,** S/o Maran, Aged about 47 years, Occ : Ex-Serviceman

All are residents of Jawahar Nagar Colony, Malkaram Village, Jawahar Nagar Grampanchayat, Shameerpet Mandal, Medchal-Malkajgiri District ...**Respondents 1, 3 & 4.**
Whereas the above named plaintiff filed the above appeal to set-aside the Judgement and Decree dated 23.12.2014 in O.S. No.204 of 2008 on the file of Principal Junior Civil Judge at Medchal, and the same is posted to 13.09.2022.
You are hereby directed to appear before the Hon'ble Court on 13.09.2022 at 10.30 A.M., either in person or through pleader, else the matter will be heard and decided Ex-Parte.
//BY ORDER OF THE HON'BLE COURT//
**Sd/- SOMASI SRINIVAS**
**ADDL. CENTRAL GOVERNMENT STANDING COUNSEL**
**COUNSEL FOR APPELLANTS**
FLAT NO.3, BLOCK NO.3
KRUPA APARTMENTS, MALKAJGIRI
HYDERABAD - 500 047.
PHONE : **99893-99393**


# టిఆర్ఎస్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలి

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పాలన తథ్యం : కేంద్రమంత్రి బిఎల్ వర్మ

**వరంగల్ ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబరు 5 :** రాష్ట్రంలో టిఆర్ఎస్ కుటుంబ పాలన సాగిస్తున్నదని కేంద్రమంత్రి బిఎల్ వర్మ అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో, నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన లోక్‌సభ ప్రవాస్ యోజన కార్య క్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వరంగల్, ఖమ్మం, మహ బూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఇన్‌చార్జిగా తనను నియమించిందని ఈ మూడు పార్లమెంట్ స్థానాలను గెలిపించే బాధ్యత తనకు అప్పగించారని అందులో భాగంగానే సోమవారం నర్సంపేట నియోజకవర్గంలో పర్యటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బీఎస్‌వర్మ మాట్లాడుతూ తాను కూడా ఒక రైతు బిడ్డనే, రైతుల సమస్యలు తనకు తెలుసు అని ఆయన ప్రసం గాన్ని ప్రారంభించారు. రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటను దళారుల చేతుల్లో ఉందన్నారు. రైతులు పండించిన పంటను నేరుగా అమ్ముకోవడానికి కేంద్ర ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలన్నింటిని దళారుల చేతుల్లో అప్పగించిందని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి మోడి కేంద్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాడని పథకాలను ప్రచారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్నారన్నారు. జన్‌ధన్ ఖాతాలు తెరిచి రైతులకు ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిందని ఆయన వివరించారు. కిసాన్ సమ్మాన్ నిధిని ఏర్పాటు చేసి రైతులకు తోడ్పాటును అందిస్తున్నామని తోడ్పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు రోజు రోజుకు పెరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రైతులను ఆదుకోవాలని ఫసల్ బీమ యోజన పథకాన్ని ప్రవేశపెడితే తెలంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం చాలా బాధకరమన్నారు. వర్షాల కారణంగా రైతులు ఇబ్బంది పడుతుంటే వారికి పంట నష్టం కూడా చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆయన తెలిపారు. పేదలకు వైద్యం ఖరీదు అవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆయుశ్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తే రాష్ట్రంలో అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. దేశంలో రైతుల ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.



వరంగల్ జిల్లా నెక్కొండలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బిఎల్ వర్మ

రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతు వ్యతిరేక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా 4935 రైతు ఆత్మహత్యలు జరిగాయని అన్నారు. ఒక్క సిద్దిపేటలోనే 624మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన విమర్శించారు. రైతులు పండించిన పంటలు కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం 42 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపారు.

కేసిఆర్ కుటుంబ పాలనకు చరమ్మ గీతం పాడటానికి రాష్ట్ర ప్రజలందరు సంసిద్ధులై ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు విటల్ నాయక్, బిజెపి నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, గటిక అజయ్‌కుమార్, తిరుపతిరెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం-దుండిగల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
టెండరు ప్రకటన
లెటర్ నెం.E1/Estimates/2022-23 తేది: 05.09.2022
దుండిగల్ పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగం, దుండిగల్ పురపాలక సంఘం పరిధిలో బి.టి. రోడ్డు ప్యాచ్ పనులు, వాటర్ ట్యాంకర్స్ ఎంగేజ్ చేసుకొనుట, ఓపెన్ నాలా నిర్మాణం మరియు ఇంటర్నల్‌లో వాటర్ సప్లై లైన్స్ వేయుట మొదలగు పనులు 15వ ఫైనాన్స్ నిధులు మరియు మునిసిపల్ సాధారణ నిధుల ద్వారా చేపట్టుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరనైనది. మొత్తం చేపట్టవలసిన పనుల సంఖ్య 7 పనుల విలువ: రూ.157.50 లక్షలు. షెడ్యూలు: 1) బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 06.09.2022 ఉ. గం.10.30, 2) బిడ్ దాఖలు చేయు చివరి తేది: 13.09.2022 ఉ.గం.10.30. ఇతర వివరములకు సంప్రదించుటకు సెల్ నెం.9491388409, దుండిగల్ పురపాలక సంఘం కార్యాలయం నందు సంప్రదించగలరు. సం/- కమిషనర్, పురపాలక సంఘం, దుండిగల్
DIPR.No.6437-PP/CL/Advt/1/2022-23, తేది: 05.09.2022

వార్త

రచయిత ఆవేశం రచన చేసేవరకే కాదు, సమాజం మారే వరకూ ఉండాలి.

-చార్లెస్ డీగాల్

# విజేత లిజ్‌ట్రస్


బ్రిటన్ ప్రధానమంత్రిగా ముందునుంచి అంచనావేసిన ప్రస్తుత విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్ ఎన్నికయ్యారు. తన సమీపప్రత్యర్థి భారత సంతతికి చెందిన రిషి సునక్‌పై కన్సర్వేటివ్ పార్టీపరంగా ఆమె ఆధిక్యత సాధించి విజేతగా నిలిచారు. 2015లో ఎన్నికలు జరిగిన తర్వాత నాలుగో ప్రధాన మంత్రిగా లిజ్‌ట్రస్ ప్రమాణంచేస్తున్నారు. ప్రస్తుతం బ్రెగ్జిట్ అనంతర సమస్యలతోపాటు, జీవన వ్యయభారం, పారిశ్రామిక అశాంతి, ఆర్థికమాంద్యం వంటి సమస్యలతో సతమతం అవుతున్న బ్రిటన్‌లో లిజ్‌ట్రస్ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఆర్థిక వృద్ధికి బాటలు వేస్తామని, పన్నులను తగ్గించి సామా న్య,మధ్యతరగతి వర్గాలకు మేలుచేస్తామని ఆమె ఎన్నికల ప్రచారం నుంచీ హామీలు కురిపించారు. పన్నులు తగ్గించడం ద్వారా ఆర్థికవృద్ధిని కూడా ప్రోత్సహిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రజల ఇంధన బిల్లులు తగ్గింపునకు కూడా మద్దతిస్తామని, అంతేకాకుండా బ్రిటన్‌ను దీర్ఘకాలికంగా సతమతం చేస్తున్న ఇంధన సరఫరాపై కూడా దృష్టి సారిస్తామని ట్రస్ స్పష్టం చేసారు. ఎన్నికల ఫలితాల అనంతరం ట్రస్ మాట్లాడుతూ బ్రెగ్జిట్‌తోపాటే ప్రస్తుతం బ్రిటన్‌ను వేధిస్తున్న ఆర్థిక సమస్యలను సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. 1.60 లక్షల మంది ఆన్‌లైన్, పోస్టల్ బ్యాలట్లను టోరీపార్టీ సభ్యులు లిజ్‌ట్రస్‌కే ఎక్కువ మద్దతునిచ్చారు. భారత సంతతికి చెందిన మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్ కూడా ఆమెకు చివరి వరకూ పోటీనిచ్చారు. బ్రిటన్‌లో మూడో మహిళా ప్రధానమంత్రిగా ఆమె ఇపుడు బాధ్యతలుచేపడుతున్నారు. మార్గరెట్ థాచర్, థెరెస్సామే తర్వాత ఇపుడు లిజ్‌ట్రస్ ప్రధానిగా ప్రమాణంచేస్తున్నారు. ఆక్స్‌ఫర్డ్‌లో 1975 జులై 26న జన్మించిన లిజ్‌ట్రెస్ గణితశాస్త్రంలో ప్రొఫెసర్ కుటుంబంలో జన్మించారు. ఆమె తల్లి కూడా ఒక నర్సుగాను ఉపాధ్యాయురాలిగా పనిచేసారు. కుటుంబం తర్వాత స్కాట్లాండ్‌కు మారిన తర్వాత 1985నుంచి కొద్దికాలం కెనడాలో నివసించారు. ఛార్టర్డ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్‌గా కూడా అర్హతసాధించిన ట్రస్ తదనంతరం రాజకీయాల్లోకి వచ్చారు. 1996లోనే ఆమె కన్సర్వేటివ్ పార్టీలో చేరి లండన్‌లోని గ్రీన్‌విచ్ బరో మండలికి పోటీ చేసి పరాజయం పొందారు. అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చిన లిజ్‌ట్రస్ బోరిస్‌జాన్సన్ మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా పనిచేసారు. ముందు బ్రెగ్జిట్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె ఆర్థిక భారం పెరుగుతుందని చెపుతూ వచ్చారు. అయితే తర్వాత తన వైఖరిని మార్చుకున్నారు. ఐరన్‌లేడీగా తనకున్న భావాలను నిర్మొహమాటంగా చెప్పే మనస్తత్వం ఉన్న లిజ్‌ట్రస్‌కు ఇపుడు బ్రిటన్ ప్రధానమంత్రి పదవి సవాళ్లతో కూడుకున్నదే. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను అంతర్జాతీయ వేదికలపై కూడా నిర్మొహమాటంగా ఖండించారు. రష్యా వైఖరిని ముందునుంచి బ్రిటన్ వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. రాజరిక వ్యవస్థను రూపుమాపాలని మొట్టమొదటిసారి 1994లోనే ఆమె లిబరల్ డెమొక్రాటిక్‌పార్టీలో ప్రసంగించారు. తర్వాత కొన్నాళ్లకు కన్సర్వేటివ్‌పార్టీలో చేరి ముందు కౌన్సిలర్‌గా గెలిచి తన కెరీర్‌కు బాటలు వేసుకున్నారు. ముందు ఇంధన కంపెనీ షెల్‌లో పని చేసిన ఆమె తర్వాత టెలికమ్యూనికేషన్స్ రంగంలో పనిచేసి రాజకీయాల్లోకి వచ్చారు. ఆగ్నేయలండన్‌లో నాలుగేళ్లపాటు కౌన్సిలర్‌గా వ్యవహరించిన ట్రస్ 2010లో ఎంపిగా వచ్చారు. అప్పటి పార్టీ నేత డేవిడ్ కేమరూన్ మైనార్టీ అభ్యర్థులను ప్రోత్సహించిన క్రమంలో లిజ్‌ట్రస్ క్రమేపీ పార్టీలో ఎదిగారు. ఆమె తనతో పనిచేస్తున్న అకౌంటెంట్‌నే వివాహమాడి తన వైవాహిక జీవితంపై వస్తున్న ప్రచారానికి చెక్‌పెట్టి విమర్శకుల నోళ్లు మూయించారు. లిజ్‌ట్రస్ ఎన్నిక కావడానికి ప్రధాన కారణాలు కూడా లేకపోలేదు. బోరిస్ జాన్సన్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన రిషి సునక్ ఎట్టి పరిస్థితుల్లోను ప్రధానిగా రాకూడదన్న కృతనిశ్చయంతో మాజీ ప్రధాని జాన్సన్ ఉన్నారు. రిషిసునక్ కంటే లిజ్‌ట్రస్ మేలన్న భావన తీసుకురావడంలో టోరీ ఎంపిలకు ఆయన అవగాహన కల్పించడంలో కూడా సఫలీకృతులయ్యారు. అంతేకాకుండా పార్టీగేట్ కుంభకోణాలు,తన సొంత ఇంటికి వేసిన ఖరీదైన చిత్రాలకు ప్రభుత్వ నిధులు వినియోగం వంటి వాటిపై ఆయన ఆరోపణలు ఎదుర్కొనడంతోపాటు విపక్ష లిబర్ డెమొక్రాట్స్‌నుంచి అవిశ్వాసం వరకూ వెళ్లారు. యూరోపియన్ యూనియన్ నుంచి వీడి బ్రిటన్‌ను స్వతంత్ర వ్యవస్థగా మార్చేందుకు ఇపుడిపుడే ప్రణాళికలు వేస్తున్న బోరిస్ జాన్సన్‌కు ఎదురైన ఈ అంతర్గత తిరుగుబాటు ఆయన్ను తీవ్రంగానే బాధించింది. అందుకు ప్రధాన కీలక భాగస్వామి రిషిసునక్ అనే ఆయన విశ్వసించారు. అందువల్లనే చివరి వరకూ పోటీలో నిలిచిన సునక్, లిజ్‌ట్రస్‌లలో ఆయన లిజ్‌ట్రస్‌కే మొగ్గుచూపించారు. అందులోనూ దేశాన్ని 200 యేళ్లకుపైగా పాలించిన వలస వాదుల రాజ్యంలో ఒక భారత సంతతికి చెందిన వ్యక్తిని ప్రధానిగా నిలిపేందుకు కన్సర్వేటివ్ పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు వచ్చాయన్నది నిర్వివాదాంశం. ఏది ఏమైనా చిట్టచివరి వరకూ గట్టిపోటీ ఇచ్చిన రిషిసునక్‌ను లిజ్‌ట్రస్ తన మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేదా అన్నది కూడా సందిగ్ధమే. సునక్ తాను బ్రిటన్ ఆర్థిక వృద్ధికి పాలక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానని ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ప్రకటించారు. మొత్తంగా చూస్తే ఎన్నికలు జరక్కుండానే బ్రిటన్‌లో నాలుగో ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తున్న లిజ్‌ట్రస్ సవాళ్ల బాటలో ముందుకు సాగాల్సిందే. అందుకు ఆదేశంలో ఎదుర్కొంటున్న సమస్యలే అని చెప్పకతప్పదు.

> విధుల నిర్వహణ మార్గమే పేరుప్రతిష్టల సంపాదనకు దారితీస్తుంది.



మహాత్మాగాంధీ

> సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

## ప్రజావాక్కు



### ఆర్థిక అసమానతలను తగ్గించాలి

దేశంలో నానాటికీ పెరుగుతున్న అసమానతలను తగ్గించేందుకు కృషి చేయాలన్న ఆర్థిక మండలి సూచనలు ప్రభుత్వాలకు శిరోధార్యం కావాలి. దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న వారి సంఖ్య గతఅయిదేళ్లలో12శాతం పెరగడం,టోకు ద్రవ్యోల్బణం ప్రభావం రిటైల్ ద్రవ్యోల్బణంపై పడిన కారణంగా నిరుపేదల సంఖ్యపెరగడం తిరోగమనానికి సంకేతం. కరోనా ముందు కనిష్ట నెలసరి ఆదాయం లేనివారు 40 శాతం కాగా ప్రస్తుతానికిఅది70శాతానికి పెరిగింది.కరోనా మిగిల్చిన కష్టాలను తీర్చడంపై ఆర్థికశాఖ దృష్టి సారించడం లేదని ఆర్థిక మండలితో పాటుక్రిసిల్ అధ్యయనం కూడా తేటతెల్లం చేస్తోంది. చమురు, గ్యాస్‌ధరలను ప్రభుత్వం స్వల్పంగా తగ్గించినా ఆ ప్రభావం నిత్యావసర సరుకులపై ఇంకా పడలేదు. మహిళలకు, యువకులకు కొవిడ్ ముందు ఉపాధి అవకాశాలను పునరుద్ధరించాలి. నానాటికీ పెరుగుతున్న ఆర్థిక అంతరాలను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి.

-ఎం.కనకదుర్గ, తెనాలి,గుంటూరుజిల్లా

### పట్టిసీమ నీరు విడుదల చేయాలి

కృష్ణాడెల్టాకు ముందుగా సాగునీరు వదిలిన ప్రభుత్వం ఇప్పటివరకు పట్టిసీమ నీటిని విడుదల చేయడంలో మౌనం వహించడం సరికాదు. కృష్ణాడెల్టా ఆయకట్టులో లేని గన్నవరం, మైలవరం, దెందులూరు నియోజకవర్గాలలోని కొన్ని గ్రామాల భూములకు పట్టిసీమ నీరే దిక్కు. ఇప్పుడు వర్షాలు కూడా ఆశాజనకంగా లేవు. వర్షాలు లేక వరిపొలాలు బెట్టకు వస్తున్నాయి. ఈపరిస్థితుల్లో ప్రభుత్వం మరింత ఆలస్యం చేయకుండా పట్టిసీమ నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలు కాపాడాలి. ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు చొరవ చూపి, నీరు విడుదల చేయించి, రైతులను ఆదుకోవాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గుంతలు పూడ్చండి!

ఎన్నికలకు ముందే మూడు రాజధానులంటూ ఓ కొత్త మంత్రిగారు ఊకదంపుడు మొదలెట్టారు. సంపూర్ణ మద్యనిషేధం అమలు జరిపే ప్రజలను ఓట్లుఅడుగుతామన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసే ఎన్నికలకు వెళతాం అని మరో మాట చెప్పారు. ఇలా పాలకుల బడాయి కబుర్లకు కొదవ లేదు. కనీసం రోడ్లపై పడిన గుంతలను పూడ్చలేని వారి సొల్లు కబుర్లకు ప్రజలు నవ్వుకుంటున్నారు.

-తలశిల రాజేంద్రప్రసాద్, పెనమలూరు, కృష్ణాజిల్లా

### ప్రజల ప్రాణాలకు భరోసా ఏది?

రాష్ట్రంలో అతిసార, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు, విషజ్వరాలతో ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. నగరాలు, పట్టణాలు, పల్లెల్లో పారిశుధ్యం పూర్తిగా లోపించింది. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ వ్యాధులు విజృంభిస్తున్నా పాలకులుఅప్రమత్తం కావడంలేదు. వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేదు. అధికారుల్లో జవాబుదారీతనం అంతకంటే లేదు. పత్రికల్లో పూర్తి ఆధారాలతో ప్రభుత్వ శాఖల్లో లోపాలను ప్రచురిస్తుంటే అధికారులు నిర్లజ్జగా పొంతన లేని సమాధానాలు, వాదనలతో దిగజారి మాట్లాడుతున్నారు. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది?.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### సంస్కారవంతులు

పిచ్చివాడి చేతిలోరాయిలా మనరాజకీయ నాయకులు వ్యాఖ్యలు చేస్తుండడం దురదృష్టకరం. అవి స్త్రీలపట్ల వారి ఆలోచనలను తేటపరుస్తున్నాయని చెప్పుకోవచ్చు. ఈ పురుషాధిక్య సమాజంలో స్త్రీలు ఇంకా అల్పులుగా, అధములుగా భావించబడడం మహాఘోరం. శారీరకంగాను,మానసికంగాను వారు బలిపశువులుగా లెక్కింపబడడం మరింతఘోరం. జీవితఖైదు అనుభవిస్తున్న కిరాతక మృగాళ్ల సంస్కారవంతులుగా పరిగణించబడి ప్రభుత్వం వారికి శిక్షలలోనూ రాయితీ ప్రకటించి విముక్తులను చేసి విడుదల చేయడం ఒక దుష్టసాంప్రదాయానికి సంకేతంగా నిలిచిపోతుంది. దానికితోడుగా విడుదలైన ఆ మృగాళ్లకు స్వాగతాలు పలకడం,సత్కారాలు జరపడం ఆందోళన కలిగించడమే కాకుండా సమాజం ఇంతగా దిగజారిపోయిందా, పతనం అయిపోయిందా అని ఆశ్చర్యం కలిగిస్తోంది. అది ఎటువంటి సంకేతాలకు హెచ్చరికలకు స్థానం అయిందో వేచిచూడాలి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అన్న క్యాంటీన్ల ధ్వంసం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం అటకెక్కించిన అన్న క్యాంటీన్ల పథకాన్ని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నిర్వహించడానికి ముందుకు వస్తే పాలకపక్షం ఆ క్యాంటీన్ల ధ్వంసానికి పూనుకోవడం సరికాదు. వాస్తవానికి అధికార పక్షం అంతకంటే మెరుగైన భోజనం పేదలకు పెట్టి వారి మెప్పుపొందాలి. అలాకాకుండా పేదల కడుపుకొట్టే ఉన్మాద చర్యలను ఎవరూ హర్షించరు, ఆమోదించరు. ఇలాంటి ప్రజావ్యతిరేక కార్యకలాపాలతో పాలకులు ప్రజలకు మరింత దూరమవుతున్నారు. ఇదే ధోరణి కొనసాగితే వచ్చే ఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, మర్లపాలెం, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# రిజర్వేషన్ల ఎత్తివేతకు కుట్ర?

**బ్రిటిషు ప్రభుత్వ కాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాల వారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ, ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసు కొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాలవారీగా బిసివర్గాల జనాభా వివరాలు సేకరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో జరగబోయే జనాభా లెక్కల సేకరణలో భాగంగా వెనుకబడిన కులాల వివరాలు సేకరించనున్నారు. ఓబిసి కులాల జనాభా వివరాల సేకరణ నిర్ణయంతోపాటు ఓబిసిలకు రాజకీయంగా కూడా రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం చేసినట్లయితే దేశ చరిత్రలోనే కాకుండా ఓబిసిల హృదయంలో ప్రధానమంత్రి మోడీ శాశ్వతంగా నిలిచిపోతారు.**



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం క్రమంగా విద్యాపరంగా రిజర్వేషన్లు ఎత్తివేయాలనే ఆలోచన చేస్తోంది. కేంద్రప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న జాతీయ విద్యా విధానం 2020 అందుకు ఉదాహరణగా చెప్పవచ్చు.జాతీ విద్యావిధానం 2020లో 1.1, 1.4, 2.3, 3.4, 4.44, 6.2,6.9, 6.16, 12.4, 14.4(బి),21.9,26.3 చాప్టర్లలో రిజర్వేషన్లు ఎత్తివేతకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. ప్రస్తుతం రాజ్యాంగపరంగా ఎస్సీ, ఎస్టీ, ఓబిసి వర్గాలకు లభిస్తున్న రిజర్వేషన్ సదుపాయాలను జాతీయ విద్యావిధానాన్ని ప్రాతిపదిక చేసుకొని కేంద్రప్రభుత్వం కేవలం ఒక జీ.వోతో ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యాసంస్థలలో రిజర్వేషన్లు నిలిపివేసింది. అదేవిధంగా కేటగిరిల ప్రాతిపదికన ప్రస్తుతం అందిస్తున్న స్కాలర్‌షిప్‌లను కూడా రద్దుచేసి, కేవలం మెరిట్ ఆధారంగా మాత్రమే స్కాలర్‌షిప్‌లు అందిస్తారు. బి.పి మండల్ సమర్పించిన నివేదిక మేరకు కేంద్రప్రభుత్వం విద్యా,ఉద్యోగాలలో ఓబిసిలకు కేవలం 27శాతం అమలు చేయడం ప్రారంభించినా (27సంవత్సరాలలో) నేటివరకు ఏవిభాగంలోనూ ఓబిసిల సంఖ్య 27శాతానికి చేరలేదు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని విభాగాలలో నేటికీ ఓబిసిలు కనిపించని స్థితి ఉంది. కేంద్రప్రభుత్వం ఓబిసి విభాగం సమాచారం ప్రకారం కేంద్ర ప్రభుత్వంలో గ్రూప్-ఎ అధికారుల సంఖ్య 84,705 మంది కాగా అందులో ఓబిసిలు 11,016 మంది(13.1 శాతం) మాత్రమే. గ్రూప్-బి అధికారులు 2,90,941 మందిగా ఉండగా వారిలో ఓబిసిలు 42,995 మంది(14.78 శాతం) మాత్రమే. చివరికి క్లరికల్ పోస్టులలో కూడా ఓబిసిలు 22.65 శాతం మాత్రమే. ఐఐటి, ఐఐఎంలను భారతదేశంలో ఉన్నతశ్రేణి విద్యాసంస్థలుగా భావిస్తారు.ఈ సంస్థలలో పనిచేసే ప్రొఫెసర్లలో కూడా ఓబిసిల సంఖ్య నామమాత్రమే. దేశంలో ఉన్న మొత్తం 23ఐఐటిలలో మొత్తం 8,856 మంది ప్రొఫెసర్లు పనిచేస్తుండగా అందులో ఓబిసిలు 329 మంది, ఎస్సీలు, 149 మంది, ఎస్టీలు 21 మంది ఉన్నారు. ఇక దేశంలో ఉన్న 18 ఐఐఎంలలో మొత్తం 784 ప్రొఫెసర్లలో ఓబిసిలు 27మంది, ఎస్సీలు 8మంది, ఎస్టీలు ఇద్దరు పనిచేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే దేశంలో 40 సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నాయి.వీటిలో ప్రస్తుతం 1125 మంది ప్రొఫెసర్లు పనిచేస్తుండగా వీరిలో ఓబిసిలు ఒక్కరు కూడాలేరు. ఎస్సీలు 39మంది, ఎస్టీలు 8మంది ఉన్నారు. ఈ సంస్థలలో పనిచేస్తున్న మొత్తం 2620 మంది అసోసియేట్ ప్రొఫెసర్లలో కూడా ఓబిసిలు ఒక్కరు కూడా లేరు. ఎస్సీలు 130 మంది, ఎస్టీలు 34 మంది ఉన్నారు. ఇక అసిస్టెంట్ ప్రొఫెసర్లు మొత్తం 7741 మంది ఉండగా అందులోఓబిసిలు 1113 మంది, ఎస్సీలు 931 మంది, ఎస్టీలు 423 మంది పనిచేస్తున్నారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలకు సంబంధించిన కార్యాలయాలలో మొత్తం 89 మంది సెక్రటరీలు, 93మంది అడిషనల్ సెక్రటరీలు పనిచేస్తుండగా వీరిలో ఒక్కరు కూడా ఓబిసిలు లేరు. న్యాయస్థానాల విషయానికి వస్తే భారతదేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులు చీఫ్ జస్టిస్ లలిత్‌తోసహా మొత్తం34 మంది న్యాయమూర్తులు ఉండగా వీరిలో ఓబిసి,ఎస్సీ సామాజిక వర్గాల నుంచి కేవలం ఒక్కొక్కరు మాత్రమే సేవలందిస్తున్నారు. వెనుకబడిన తరగతులు విభజనకు సంబంధించి ఉత్తర్వుల కోసం దేశవ్యాప్తంగా బిసివర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఓబిసి జాబితాలోని అన్నికులాలకు న్యాయం జరిగే విధంగా ఓబిసి వర్గీకరణ చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ చీఫ్ జస్టిస్ జి.రోహిణి నేతృత్వంలో అక్టోబర్ 2, 2017న కమిషన్ ఏర్పాటు చేశారు.ఆనాడు నిర్ణయించిన ప్రకారం ఈ కమిషన్ 12వారాల నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ




మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నివేదిక సిద్ధం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఇటీవల కేంద్రప్రభుత్వం కమిషన్ పదవీకాలంలో ఆరు నెలల పొడిగింపునకు కేంద్రమంత్రివర్గం పొడిగించింది. ఈ గడువు కూడా జులై 31వ తేదీతో ముగిసింది. ఇతర వెనుకబడిన తరగతుల వర్గీకరణ అంశం రాజకీయపార్టీల ఓట్లు సమీకరించే సాధనంగా మారినట్టుగా కనిపిస్తోంది. వెనుకబడిన తరగతులకు సంబంధించి తెలుగు రాష్ట్రాలతో సహా అనేక రాష్ట్రాలలో బిసి రిజర్వేషన్లను ఎబిసిడివర్గాలకు విభజన చేసి అమలు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం మాత్రం ఓబిసి రిజర్వేషన్లను అమలుచేసే సమయంలో ఓబిసిలందరిని ఒకే కేటగిరినా పరిగణిస్తోంది.ఓబిసి జాబితాలో 2,600కుపైగా కులాలు ఉన్నాయి. అయినా రిజర్వేషన్ ఫలాలను మాత్రం అభివృద్ధి చెందిన నాలుగైదు బిసికులాలవారే అందిపుచ్చుకుంటున్నారు.జస్టిస్ రోహిణి కమిషన్ ప్రాథమికంగా సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం ఓబిసికులాలలో దాదాపు900బిసి కులాలు విద్య,ఉద్యోగం,స్వయం ఉపాధి వంటి అంశాలలో ఒక్క ప్రయోజనం కూడా పొందలేదు. రాజకీయాలలో కూడా ఇదే పరిస్థితి. మండల కమిషన్ నివేదిక ప్రకారం దేశ జనాభాలో 52శాతం బిసి సామాజికవర్గాలు ఉన్నప్పటికీ చట్టసభలలో బిసి సభ్యుల సంఖ్యఏనాడు 20 శాతానికి మించలేదు. అగ్రకులాలు ప్రాధాన్యత కలిగిన హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటిరాష్ట్రాలలో బిసి పార్లమెంటు సభ్యుల సంఖ్య 12 శాతానికి మించడం లేదు. తెలుగు రాష్ట్రాలలో మొత్తం జనాభాలో 52 శాతం బిసిలు ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. జనాభా నిష్పత్తి ప్రకారం చూస్తే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీలో ఉన్న 296 స్థానాలకుగాను కనీసం 148 స్థానాలు బిసిలకు చెందాలి. కాని ఆయా పరిస్థితులు, పార్టీ అవసరాలను బట్టి 90 నుంచి 100 స్థానాలను మాత్రమే బిసిలకు కేటాయిస్తున్నారు. ఆ స్థానాలను కూడా సంఖ్యాపరంగాను, ఆర్థికంగా ముందున్న కొన్ని కులాలకు చెందిన వారికిమాత్రమే కేటాయిస్తున్నాయి. బిసిలలో తీరప్రాంతంలో సంఖ్యాపరంగా ఎక్కువగా ఉండే అగ్నికుల క్షత్రియులు, తెలంగాణలో ఎక్కువగా ఉన్న ముదిరాజ్‌లకు మాత్రం రెండు స్థానాలను కేటాయిస్తున్నారు. సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు సీట్లు ఇస్తే చాలు, మిగిలిన బిసి కులాలను ఖాతరు చేయాల్సిన అవసరం లేదనే భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. నిజానికి సంఖ్యాపరంగా యాదవ, గౌడవంటి కులాలు ఆధిక్యత కలిగిఉన్నప్పటికీ మిగిలిన నాయీ బ్రహ్మణ, విశ్వబ్రాహ్మణ, శాలివాహన, రజక, మహేంద్ర వంటి కులాల సంఖ్య కలిపితే 52 శాతం బిసి జనాభాలో 30 నుంచి 32శాతం ఉంటారు. కాని విడివిడిగా ఆయా కులాల సంఖ్యాబలం తక్కువగా ఉండటం వల్ల వారిని పట్టించుకొనే స్థితి కనిపించడం లేదు. ఉద్యోగాల విషయంలో కూడా ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా నిష్పత్తి ప్రకారం కనిపించదు. ఇటువంటి అనేక సమస్యలకు జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక ద్వారా పరిష్కారం లభిస్తుంది. అందువల్ల రోహిణి కమిషన్ తక్షణం నివేదిక సమర్పించేలా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, వాణిజ్యరంగాలలో ఇంతటి వివక్షత కొనసాగుతుండగా కేంద్రప్రభుత్వం వివక్షతను తొలగించడానికి బదులుగా నూతన విద్యావిధానం పేరుతో అసలు రిజర్వేషన్లను రద్దుచేయాలనే ఆలోచన చేస్తోంది. వెనుకబడిన తరగతులకు తీవ్ర ద్రోహం కలిగించే నూతన విద్యావిధానం 2020ను తక్షణం విరమించుకోవాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అదర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.కరుణానిధి డిమాండ్ చేస్తున్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకు శాస్త్రీయంగా వెనుకబడిన కులాల వివరాలను సేకరించలేదు. బ్రిటిషు ప్రభుత్వ కాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాల వారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ, ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసు కొంది. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా కులాలవారీగా బిసి వర్గాల జనాభా వివరాలు సేకరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. త్వరలో జరగబోయే జనాభా లెక్కల సేకరణలో భాగంగా వెనుకబడిన కులాల వివరాలు సేకరించనున్నారు. ఓబిసి కులాల జనాభా వివరాల సేకరణ నిర్ణయంతోపాటు ఓబిసిలకు రాజకీయంగా కూడా రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం చేసినట్లయితే దేశ చరిత్రలోనే కాకుండా ఓబిసిల హృదయంలో ప్రధానమంత్రి మోడీ శాశ్వతంగా నిలిచిపోతారు. ●

# నాయకుల ప్రవర్తనలో మార్పు రావాలి!

రావుశ్రీ

మన స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితాలను త్యాగంచేసి, సాధించిపెట్టిన ప్రజాస్వామ్యం నేటి వివిధ పార్టీల నేతల వలన మూకస్వామ్యంగా మారటం పట్ల ప్రజాస్వామ్య వాదులు ఆందోళన చెందుతున్నారు.ఒక మతాన్ని, ఒకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని, కావాలనే కించపరిచే విధంగా, మాట్లాడటం ద్వారా ఆయా పార్టీల మెప్పు పొందడానికి, హీరోగా మారడానికి, మీడియా, పత్రికల్లో పతాక శీర్షికన నిలవడానికి ఒకరికి మించి ఒకరు ఇటీవల పోటీపడుతూ ఉండుట విస్మయానికి గురిచేస్తోంది.కొన్ని సందర్భాల్లో అభాసుపాలుఅవుతున్నారు. నుపూర్‌శర్మ, రాజాసింగ్ తాజా ఉదాహరణలుగా మనముందు కనపడుతున్నారు. శృతిమించి ప్రవర్తించుట వలన సొంత పార్టీ నుంచే బయటకు పంపే పరిస్థితి ఏర్పడింది. తస్మాత్ జాగ్రత్త. మరెందరికో ఇది ఒక గుణపాఠం వలే తీసుకోవాలి. అసలు ప్రజాస్వామ్యవ్యవస్థలో, అధికారంలోకి వస్తే,ఏమి చేసేరో, ఏమి చేస్తామో, చెప్పి ప్రజలను ఓట్లు అడగాలి.కానీ ఇటీవల కాలంలో ఏ ఎన్నికలు జరుగుతున్నా, వివిధ ప్రాంతాల ప్రజల మధ్య చిచ్చు రాజేసే విద్వేష ప్రసంగాలు చేస్తూ ఓట్లు దండుకునే పరిస్థితికి దిగజారడం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చలా తయారవుతుంది. ఇకనైనా అన్ని పార్టీలు తమ సభ్యులకు ప్రవర్తనా నియమావళి కఠినంగా అమలు చేయాలి. లేకపోతే ఉగ్రవాదుల కంటే ప్రమాదంగా తయారై, దేశంలో అనేక ప్రాంతాలను కలహాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చివేస్తారు. ఉద్రిక్తత స్థలాలుగా మారిపోతాయి. శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతుంది. ప్రజలమధ్య అనైక్యత పెరిగి, తరచూ సమస్యాత్మక గ్రామాలుగా,పట్టణాలుగా మారిపోయి తరచూ 144సెక్షన్, కర్ఫ్యూలతో భయం గుప్పిట్లో ప్రజలు తిరిగే పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేనా ఈ 75 సంవత్సరాల అమృతోత్సవం సంబరాలవేళ మనం సాధించిన ఘనత, అవినోటి మీద వేలు వేసుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ఏమాత్రం ఎవరికీ, శ్రేయోస్కరం కాదు అని గ్రహించాలి. ఇప్పటికే అంతర్జాతీయంగా, భారత దేశంలో లౌకికవాదానికి విఘాతం కలుగుతోందని అనేకదేశాలు, సర్వేలు చెబుతున్నాయి. విద్వేష ప్రసంగాలు, అన్‌పార్లమెంటరీ పదాలు ప్రయోగించడం, అసభ్యంగా ప్రవర్తించడం, అవినీతికి పాల్పడటం వంటివి దాదాపు దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల నేతల్లో సర్వసాధారణంగా మారిపోతున్నాయి. ఇకనైనా అన్ని పార్టీలు సమాలోచనలు జరిపి, ప్రజాస్వామ్య పార్లమెంటరీ విధానానికి అనుగుణంగా చికిత్స ప్రారంభించాలి. లేకపోతే ఉగ్రవాదులు అయితే కొంతమందిని, కొన్ని ప్రాంతాలను టార్గెట్ చేస్తారు. కానీ ఈ నవీన ఉగ్రవాదులు తమ మాటలు చేష్టలు, ద్వారా మొత్తం దేశాన్నే ప్రమాదంలో పడేస్తారు. నిన్నటిదాకా ఉత్తరభారతదేశంలో కనపడే ఇటువంటి విద్వేష నేతలు, ప్రసంగాలు, ప్రాంతాలు, ఇప్పుడు మన దక్షిణాదిలో పెరుగుట ఆందోళన కలిగిస్తుంది. ఇది చాలా ప్రమాదకరం అని అందరూ గ్రహించాలి. నియమ నిబంధనలు అతిక్రమించి ప్రవర్తిస్తున్న నేతలు, ప్రజాప్రతినిధులపై తక్షణమే ఆయా పార్టీలు కఠిన చర్యలు తీసుకోవాలి.అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్య విలువలు కాపాడబడతాయి. ప్రపంచంలోనే భారత్, ఉన్నత ప్రమాణాలు గల దేశంగా మన్ననలను పొందుతుంది. టీవి డిబేట్‌లలో పాల్గొనే రాజకీయ నాయకులు తరచూ ఉద్రేకపడటం,నోరుజారడం, అన్‌పార్లమెంటరీ పదాలు ప్రయోగించడం పరిపాటిగా మారుతుంది. సభ్యసమాజం, మహిళలు, చిన్న పిల్లలు విస్తుపోవడం జరుగుతుంది.విచిత్రం ఏమిటంటే ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే సందర్భంగా ఇచ్చే సందేశాల్లో కూడా దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడే ప్రధాని, ముఖ్యమంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా సంబంధిత సందేశం ఇవ్వకుండా ఎన్నికల సభల్లో మాట్లాడే భాష, వేషాలతో ప్రత్యర్థిపార్టీలను, నేతలను టార్గెట్ చేస్తూ మాట్లాడం ఎంతవరకూ సమంజసం?కొందరు పదవీలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో కనీసం మీడియా సమావేశంలో మాట్లాడుట లేదు.కనీసం వారు చేసే పాలన బేరీజు వేసుకోవడం లేదు. వారివారి పార్టీ సభ్యులు, ప్రజాప్రతినిధులు తప్పు చేస్తున్నా, చూసి చూడనట్టు ఉంటున్నారు. క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంలేదు. అందుచేతనే దురుసు ప్రవర్తన, విద్వేష ప్రసంగాలు రోజురోజుకు పలు చోట్ల పెరుగుతుంది. అందరూ గమనించాలి.అటువంటి వారికి, ప్రజలే తమ ఓటుతో గుణపాఠం చెప్పాలి. ●

# భవిష్యత్తు అంతా సోషలిజానిదే!

జె.జె.సి.పి. బాబూరావు

జార్ చక్రవర్తుల నియంతృత్వ పాలన నుండి రష్యాని విముక్తి చేసి ప్రపంచ చరిత్రలో తొలిసారి మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని అన్వయించి సోషలిస్ట్ ప్రభుత్వాన్ని స్థాపించి తద్వారా యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్‌ని తీర్చిదిద్ది లెనిన్ సరికొత్త చరిత్రని సృష్టించారు. సోషలిస్ట్ వ్యవస్థని ఆచరణలో శాస్త్రీయంగా ఆవిష్కరించిన లెనిన్ స్వల్ప కాలంపాటు మాత్రమే పాలించి రష్యాని ఆధునీకరించి సూపర్ పవర్‌గా తీర్చిదిద్దడంలో విశేషకృషి చేశారు. క్రమంగా సామ్రాజ్యవాద అమెరికాని ఢీకొట్టే దిశగా రష్యా ఎదగడం మొదలైంది. రష్యా మొదటి ప్రపంచ యుద్ధంలో ఆసక్తి చూపడం కన్నా ఆధునిక రష్యాన్ని తీర్చిదిద్దే దిశగా లెనిన్ అనుసరించిన విధానాలు దేశ ప్రగతికి ఎంతగానో దోహదం చేశాయని ఘంటాపథంగా చెప్పవచ్చు. లెనిన్ కాలం తర్వాత ఉక్కు మనిషి జోసెఫ్ స్టాలిన్ కాలంలోనూ రష్యా ఉత్కృష్ట ప్రగతిని సాధించింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాలు చతికిలపడి పలచనమవడం దరిమిలా అమెరికన్ ఆధిపత్యాన్ని సవాల్‌చేసే దిశగా రష్యా ఎదిగి అమెరికా ఏకధృవ ప్రపంచానికి అడ్డుకట్ట వేయడం ద్వారాప్రపంచ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. నిజానికి లెనిన్, స్టాలిన్‌ల పాలనా కాలాన్ని సోషలిస్ట్ పాలనలో ఉత్కృష్టయుగంగా పేర్కొనవచ్చు. ఆ తర్వాత వచ్చిన పాలకుల పాలనలో నామమాత్రంగా సోషలిస్ట్ విధానాలు అమలు కావడం గమనార్హం. జోసెఫ్ స్టాలిన్ పాలనతో ప్రభావితుడై కమ్యూనిస్ట్ పార్టీలో చేరి అంచెలంచెలుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగాను, కేంద్ర కార్యదర్శిగాను అంతిమంగా దేశ అధినేతగాను ఒదిగి, ఎదిగిన మిఖాయిల్ గోర్బచెవ్ ప్రారంభంలో సరికొత్త ఒరవడిని సృష్టించారు. ఆయన జాతీయంగాను, అంతర్జాతీయంగాను అనేక సమస్యలు పరిష్కరించారు. అమెరికా, రష్యాల మధ్య సుదీర్ఘ కాలంపాటు కొనసాగిన ప్రచ్ఛన్న యుద్ధాన్ని ముగించే దిశగా ప్రయత్నించి అప్పటి అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌తో జరిపిన చర్చలు ఫలప్రదం కావడం ఫలితంగా ప్రచ్ఛన్న యుద్ధం ముగిసింది. అయిననూ నేడు పలు దేశాలు తమ ఆధిపత్యం చెలాయించడం కోసం యుద్ధాలు సాగిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా అమెరికా తనకు అనుకూలంగా లేని అనేక దేశాలపై యుద్ధోన్మాదాన్ని నిరాటకంగా కొనసాగిస్తూనే కీలుబొమ్మ ప్రభుత్వాలని ఏర్పరచడంలో అమితాసక్తిని ప్రదర్శిస్తూ పైకిమాత్రం ప్రజాస్వామ్య సూత్రాలు వల్లిస్తూ అంతర్గతంగా నిరంకుశంగా వ్యవహరిస్తుంది. తాజాగా రష్యా ఉక్రెయిన్ దేశాల యుద్ధం, చైనా, తైవాన్ దేశాల యుద్ధ సన్నాహాలు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. తైవాన్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా అనవసరంగా తలదూరుస్తూ అసహేతుకంగా వ్యవహరిస్తుంది. మిఖాయిల్ గోర్బచెవ్ నోబెల్ శాంతి బహుమతితోపాటు అనేక పురస్కారాలు పొందారు. ఆయన మొదట్లో నిబద్ధత కలిగిన కరుడుగట్టిన మార్క్సిస్ట్ లెనినిస్ట్‌గా పేరు గడించి శాస్త్రీయంగాను మార్క్సిజం, లెనినిజానికి కట్టుబడి ఉన్నాడు. అయితే క్రమంగా ఆయన సంస్కరణలు అవశ్యమని భావించి ప్రతిసారి స్టాలిన్ విధానాలను మెరుగుపరుస్తున్నని పేర్కొంటూనే స్టాలినిస్ట్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాడు. ఆయన క్రమానుగతంగా స్టాలిన్ విధానాలను నిరసించసాగాడు. నికిటా కృశ్చెవ్ అనుసరించిన డీస్టాలినైజేషన్ సంస్కరణలను సమర్థించాడు. సంస్కరణలే సోషలిస్ట్ వ్యవస్థని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దబడతాయని భావించి ఆయన ఆ దిశగా ముందుకు సాగారు. కాని ఆ సంస్కరణలు అంతిమంగా సోవియట్ యూనియన్ పతనానికి దారితీయడం విషాదకరం. మిఖాయిల్ గోర్బచెవ్ చివరి దశలో దార్శనికతని విస్మరించి పెరిస్ట్రోయికా, గ్లాస్ నాస్త్ వంటి సంస్కరణలు ప్రవేశపెట్టారు. సంస్కరణల ద్వారా ఆర్థికరంగంలో మరింతగా వృద్ధి జరుగుతుందని ఆయన అసహేతుక నిర్ణయాలతో తప్పటడుగులు వేశారు. ప్రజలకు లభించిన అపరిమిత స్వేచ్ఛ తన ప్రభుత్వ మనుగడకు సవాలుగా నిలిచింది. జనాగ్రహం కట్టలు తెంచుకోవడంతో అంతిమంగా యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ పతనానికి దారితీసింది. మిఖాయిల్ గోర్బచెవ్ అనుసరించిన దార్శనికత కొరవడిన అసహేతుక విధానాలతో దాదాపు డెబ్భైఐదేళ్లపాటు నిరాటకంగా కొనసాగిన తొలి సోషలిస్టు స్వప్నం ముక్కచెక్కలుగా ఛిద్రంకావడం పెను విషాదకరం. నేడు మిఖాయిల్ గోర్బచెవ్ మరణానంతరం సోషలిస్ట్ వ్యతిరేక వ్యక్తులు, శక్తులు గొప్ప యోధునిగా కీర్తిస్తున్నాయి. జన వ్యతిరేకతని పోగు చేసుకొని తీవ్ర ఆగ్రహావేశాలు కలిగి ఉన్న ఆయన సోషలిస్ట్ వ్యతిరేక శక్తులకు యోధుడుగా ఎలా కనిపిస్తున్నాడో అర్థంకావడం లేదు.ప్రపంచానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపిన లెనిన్ పోరాటం, స్టాలిన్ ఉక్కు సంకల్పాన్ని అంతిమంగా సోషలిస్ట్ వ్యవస్థ నిట్టనిలువునా కూలిపోవడానికి దోహదపడిన ఆయనను సోషలిస్ట్ వ్యతిరేకశక్తులు ఆ విధంగా ఆయనను కీర్తించడం సహజమే. అయితే గోర్బచెవ్ ప్రపంచ చరిత్రలో గొప్ప యోధుడు ఎంతమాత్రం కానేకాదు అనేది సాధారణీకరణ శ్రామిక జన బహుళ్యంలో గూడుకట్టుకొని ఉంది. సంక్షిప్తంగా చెప్పాలంటే అధినేతగా ఆఖరుదశలో నూతన ప్రపంచ ఉషోదయాన్ని సంస్కరణలతో అడ్డుకొని సోవియట్ యూనియన్‌లో సోషలిజం విచ్ఛిన్నానికి కారణభూతుడిగా నిలిచి తనచరిత్రని తానే సమాధి చేసుకున్న నేతగా ఆయనను పరిగణించవచ్చు. అయితే సోవియట్ యూనియన్‌లో సోషలిజం పతనం కావడంతో మానవజాతి మహాప్రస్థానం పెట్టుబడిదారీవిధానంతోనే పురోగమిస్తుంది. అని పెట్టుబడిదారులు నాడు కోడైకూశారు.కానీ అనతికాలంలోనే లాటిన్ అమెరికాలో పలుసోషలిస్ట్ ప్రభుత్వాలు ఏర్పడి నిరాటకంగా కొనసాగుతున్నాయి.ఏదిఏమైనా పెట్టుబడిదారీ పీఠాలు కదిలిపోవడం ఖాయం. భవిష్యత్తుఅంతా సోషలిజానిదే అనిఘంటాపథంగా చెప్పవచ్చు. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 5903, మృతులు 9
## దేశంలో మొత్తం బాధితులు 4,44,59,867

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5903 కేసులు నమోదయ్యాయి.9మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,59,867కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,80,464 మంది కోలుకోగా51,396మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,007కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,04,854కి చేరగా,79,48,226మంది వరకు కోలుకున్నారు.1,48,264మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 67,61,424కి చేరింది.అందులో 66,80,691మంది కోలుకున్నారు. 70,857మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,54,746కి చేరింది.అందులో 40,09,287మంది కోలుకున్నారు. 40,247 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,70,567కి చేరింది.అందులో35,27,521మంది కోలుకున్నారు.38,036మంది మరణించారు.



## నమ్మకద్రోహానికి శిక్షపడాల్సిందే: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ముంబయి, సెప్టెంబరు 5:** ఉద్ధవ్‌థాక్రే బిజెపికి నమ్మకద్రోహంచేసాడని ఆతడికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రకటనలు ఇపుడు మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనం కలిగించాయి. రాజకీయాల్లో నమ్మకద్రోహాన్ని సహించలేమని ఆయన అన్నారు. బిఎంసి ఎన్నికల్లో థాక్రేకు గట్టిగా బుద్ధిచెప్పాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఏదైనా సహించవచ్చేమోగాని నమ్మకద్రోహాన్ని మాత్రం భరించలేమని షా పేర్కొన్నారు. త్వరలో జరగనున్న బృహన్‌ముంబయి కార్పొరేషన్ ఎన్నికల్లో మిషన్ 150 సాధించడం ద్వారా ఉద్ధవ్‌థాక్రేకు బుద్ధిచెప్పాలని అమిత్‌షా బిజెపి నేతలకు స్పష్టం చేసారు. ఈమేరకు అమిత్‌షా తమ పార్టీనేతలకు కర్తవ్యబోధన చేయడం ఇపుడు థాక్రే వర్గంలో గుబులురేకెత్తుతోంది. మిత్రపక్షాలుగా ఉన్న శివసేన, బిజెపి తర్వాత బద్ధశత్రువుల్లా మారాయి. ఇటీవల శివసేనలో షిండే సంక్షోభంతో రెండుపార్టీలమధ్య ఉప్పునిప్పుతరహా వాతావరణం నెలకొన్నది. శివసేనలో చీలిక వచ్చిందంటే అందుకు ఉద్ధవ్‌థాక్రేయే కారణమని తదనంతర పరిణామాలు సైతం ఆతడే బాధ్యుడని షా పార్టీ సమావేశంలో పేర్కొన్నారు. ఏక్‌నాథ్‌షిండే తిరుగుబాటులో బిజెపి హస్తం ఉన్నదన్న వార్తలను ఆయన కొట్టిపారేసారు. థాక్రే ఆధ్వర్యంలోని ఎంవిఎ ప్రభుత్వాన్ని కూల్చడంలో కూడా తమ పాత్ర ఏమీలేదన్నారు. అనుకున్నట్లు అధికారాన్ని ఒక్కటే ఆశించి, ఆయన పార్టీని ముంచివేసిందన్నారు. థాక్రేకు ముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఎప్పుడూ చెప్పలేదని బహిరంగంగానే పారదర్శక రాజకీయాలు చేయడం మాకు సాంప్రదాయమని, తలుపులుమూసేసి రాజకీయాలుచేయడం మా పార్టీకి అలవాటులేదన్నారు. రాజకీయాల్లో మోసం చేసిన వారిని శిక్షించాల్సిందేనని షా ప్రకటించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మిషన్ 150గా పనిచేయాలని ఆయన దిశానిర్దేశంచేసారు.

# బెంగళూరులో వర్ష బీభత్సం

### నదులను తలపిస్తున్న రోడ్లు, రంగంలోకి బోట్లు



**బెంగళూరు, సెప్టెంబరు 5:** బెంగళూరు నగరం గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అతలాకుతలమవుతోంది. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. సోమవారం తెల్లవారుజాము నుంచే కురుస్తున్న భారీవర్షాలకు రోడ్లు నదులను తలపిస్తున్నాయి. అనేక ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. వరదల కారణంగా కాలనీలు నీటమునగటంతో పలువురు నీటిలో చిక్కుకుపోయారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అధికారులు విపత్తు నిర్వహణ బృందాలను రంగంలోకి దింపారు. బోట్ల సహాయంతో అధికారులు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నం చేస్తున్నారు. బెంగళూరులోని వర్తూరు శివారులో వరదలకారణంగా బోట్లను రంగంలోకి దింపారు. ఐటి హబ్ ఏరియా ముంపుకు గురైంది. బెల్లందూర్, సర్జాపూర రోడ్, వైట్‌ఫీల్డ్, ఔటర్ రింగ్ రోడ్, బిఇఎంఎల్ లే అవుట్ వంటి ప్రాంతాలు ఎక్కువగా భారీ వర్షాల కారణంగా ప్రభావితమయ్యాయి. ప్రజలు వరదలతో ముంపునకు గురైన ప్రాంతాల దృశ్యాలను ట్విట్టర్‌లో పంచుకుంటున్నారు. ఇదిలా ఉండగా, భారత వాతావరణశాఖ సెప్టెంబరు 9 వరకు కర్ణాటకలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బెంగళూరు, కోస్తా కర్ణాటకలోని మూడు జిల్లాలు, రాష్ట్రంలోని కొండ ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

### వరదలతో ఐటి సంస్థలకు రూ.225 కోట్ల నష్టం

నగరంలోని ఐటి కారిడార్‌ను కూడా వర్షం ముంచెత్తింది. పలు కంపెనీ ఆఫీసుల్లోకి వరదనీరు చేరింది. దీంతో ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలని అమెజాన్, విప్రో, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలు సూచిస్తున్నాయి. వర్షం కారణంగా తమ కంపెనీలకు రూ.225 కోట్ల నష్టం వాటిల్లినట్లు బెంగళూరు ఔటర్ రింగ్‌రోడ్ కంపెనీస్ అసోసియేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి లేఖ రాసింది. దీనిపై చర్యలు జరిపి నిర్ణయం తీసుకుంటామని సిఎం హామీ ఇచ్చారు. బెంగళూరులో సెప్టెంబరు 9 వరకు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు అంచనావేస్తున్నారు.

# కౌన్సిలర్ నుంచి బ్రిటన్ ప్రధాని వరకూ లిజ్‌ట్రస్

**లండన్, సెప్టెంబరు 5:** బ్రిటన్‌లో దాదాపు 40 యేళ్ల కిందట ఓ పాఠశాలలో నిర్వహించిన నాటకంలో ఓ బాలిక మార్గరెట్ థాచర్ పాత్ర పోషించింది. ఆ నాటికలో ఉత్తుత్తి ఎన్నికలు నిర్వహించారు. దానికి ముందు అభ్యర్థులు ప్రసంగించాలి. ఆ బాలిక కూడా అలాగే చేసింది. కానీ ఒక్క ఓటు కూడా ఆ బాలికకు రాలేదు. చివరికి తన ఓటు కూడా తనకు వేసుకోలేదు. దాదాపు 39 యేళ్ల తర్వాత ఆ బాలిక ఇప్పుడు దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. బ్రిటన్‌లో ఈ అత్యున్నత పదవి చేపడుతున్న మూడో మహిళగా సరికొత్త చరిత్ర లిఖించారు. ఆమే లిజ్ ట్రస్! బ్రిటన్ ప్రధాని పదవి నుంచి బోరిస్ జాన్సన్ వైదొలగుతారని తెలగానే ఆయన వారసుడిగా తొలుత వినిపించిన పేరు రిషి సునాక్. కానీ ప్రధాని పదవికోసం కన్జర్వేటివ్ పార్టీలో పోటీ మొదలైన కొద్ది రోజుల్లోగా సునాక్‌ను అధిగమించి లిజ్ ట్రస్ పేరు మార్మోగింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో టోరీలు లిజ్ ట్రస్‌ను ఎన్నుకున్నారు. కన్జర్వేటివ్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆమె దేశ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. 1975లో ఆక్స్‌ఫర్డ్‌లో వామపక్ష భావజాలం ఉన్న కుటుంబంలో లిజ్ జన్మించారు. ఆమె తండ్రి లెక్కల ప్రొఫెసర్ కాగా తల్లి నర్స్. వారి కుటుంబం తర్వాత గ్లాస్గోకు వలసవెళ్లింది. ఆమె చిన్నప్పుడు తల్లితో కలిసి అణ్వాయుధ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొంది. అప్పుట్లో అమెరికా అణ్వాయుధాలను రాయల్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో ఉంచాలని నిర్ణయించారు. ఆ తర్వాత రౌండేలో స్కూల్ విద్యాభ్యాసం పూర్తిచేసి, ఆక్స్‌ఫర్డ్‌లో చేరారు. అక్కడ ఫిలాసఫీ, పాలిటిక్స్, ఎకనామిక్స్‌ను ఎంపిక చేసుకున్నారు. విద్యార్థి రాజకీయాల్లో లిబరల్ డెమొక్రాట్ల తరఫున చురుగ్గా పాల్గొన్నారు. 1994లో ఆమె పార్టీలో ప్రసంగిస్తూ రాజరికాన్ని అంతమొందించాలన్నారు. లిబరల్ డెమొక్రాట్లు అందరికీ అవకాశాలు ఇవ్వడాన్ని విశ్వసిస్తారని పేర్కొన్నారు. పాలించడం కోసమే కొందరు పుడతారనే దానిని విశ్వసించబోమని చెప్పారు. ఆ తర్వాత కొన్నేళ్లకే ఆమె కన్జర్వేటివ్ పార్టీకి మారారు. డిగ్రీ తరువాత ఆమె అకౌంటెంట్‌గా పనిచేశారు. ఆసమ యంలో ఆమె హ్యూ ఓ లియారీని పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు సంతానం. 2001లో ఎన్నికల్లో కన్జర్వేటివ్‌పార్టీ తరఫున ట్రస్ హెమ్స్‌వర్త్ నుంచి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. మరోసారి 2005లో కాల్డర్ వ్యాలీలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత తొలిసారి ఆగ్నేయ లండన్ లోని గ్రీన్‌విచ్ నుంచి కౌన్సిలర్‌గా విజయం సాధించారు. 2008లో రైట్ ఆఫ్ సెంటర్ రిఫార్మ్ థింక్‌ట్యాంక్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా చేరారు. కన్జర్వేటివ్ పార్టీ నేత డేవిడ్ కేమరూన్ 2010లో జరిగిన ఎన్నికలకు ఆమెను అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఆ ఎన్నికల్లో ఆమె నార్‌ఫోక్ నుంచి పోటీ చేయడానికి ఎంపికయ్యారు. అక్కడ 13వేల ఓట్లతో గెలిచారు. 2012లో ఆమె వ్యక్తిగత జీవితంపై విమర్శలు రావడంతో పదవి నుంచి తప్పించాలనే యత్నం జరిగినా అది ఫలించలేదు. అదే యేడాది ఆమె విద్యాశాఖ మంత్రి అయ్యారు. ఈ క్రమంలో పాఠశాల సంస్కరణలపై డిప్యూటీ ప్రైమినిస్టర్ నిక్‌తో ఆమె గొడవపడ్డారు. 2014 నాటికి ఆమెను ప్రధాని కేమరూన్ తన కేబినెట్‌లోకి తీసుకుని పర్యావరణ శాఖ సెక్రటరీగా నియమించారు. 2015లో కన్జర్వేటివ్ సదస్సులో 'మనం మూడింట రెండువంతుల చీజ్ దిగుమతి చేసుకొంటున్నాం' అంటూ చేసిన ప్రసంగం బ్రిటన్ దృష్టిని ఆకర్షించింది. లిజ్‌ట్రస్ మొదట్లో బ్రెగ్జిట్‌ను వ్యతిరేకించారు. బ్రిటన్ తరఫున గళం వినిపించారు. కానీ ఇది ఐరోపాలో తీవ్ర సంక్షోభం కావడంతో ఆమె పాత్రను బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ ఎక్కువగా ప్రోత్సహించారు. ఫలితంగా ట్రస్ అనుకున్నట్టే పేరు గాంచారని చెప్పాలి. కానీ బోరిస్ ప్రధాని పదవి నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించడంతో మరోసారి లిజ్‌ట్రస్ పేరు తెరపైకి వచ్చింది. రిషిపై జాన్సన్ గుర్రుగా ఉండడంతో ట్రస్‌కు తెరవెనుక ఆమెకు మద్దతు పెరిగింది. ఫలితంగా రేసులో ముందు కొచ్చిన ఆమె ఇప్పుడు ప్రధానిగా విజయం సాధించారు.

# భారత్‌లో బంగ్లా పిఎం హసీనా
## నాలుగురోజుల పర్యటన



**ఢాకా, సెప్టెంబరు 5:** భారత్‌తో ఉన్న బహుముఖ సంబంధాలను మరింత సుస్థి రంచేసుకోవడానికి నాలుగురోజుల అధికార పర్యటన నిమిత్తం బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ హసీనా సోమవారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె భారతఅగ్రశ్రేణి నాయకత్వంతో భేటీ కానున్నారు. ఈ సందర్భంగా రైల్వేలు, శాస్త్ర, సాంకేతిక రంగం, నదీజలాల నిర్వహణ తదితర ఏడు ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకోనున్నారు. బిమన్ బంగ్లాదేశ్ విమానాశ్రయానికి చెందిన వివిఐపి విమానంలో ప్రధానమంత్రి షేక్ హసీనా, ఆమె పరివారం ఢాకా నుంచి బయలుదేరి న్యూఢిల్లీలోని పాలెం అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానం మేరకు తమ దేశ ప్రధాని షేక్ హసీనా నాలుగురోజుల అధికార పర్యటన వెళుతున్నారని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డా.ఎ కె.అబ్దుల్ మీనన్ ఆదివారం మీడియాకు వెల్లడించారు. భారత, బంగ్లాదేశ్ ప్రధానుల మధ్య జరిగే చర్చల్లో ముఖ్యంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మానవఅక్రమ రవాణాపై పోరాటంతోపాటుగా నదీ జలాల వాటాలు, జలవనరుల నిర్వహణ, సరిహద్దు నిర్వహణ, పెట్టుబడులు, ఇరు దేశాల భద్రతా సహకారం, వర్తక వాణిజ్యాల సంబంధాలు పెంపుదల, విద్యుత్, ఇంధన రంగాల్లో సహకారం వంటివాటిపై ప్రధానంగా దృష్టి సారించే అవకాశం ఉందని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డా. ఎకె అబ్దుల్ మీనన్ వివరించారు. అయితే ఈ అధికారిక పర్యటన సందర్భంగా నీటి నిర్వహణ, రైల్వేలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సమాచార, ప్రసార రంగాలపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. దాదాపు ఏడు ఒప్పందాలపై సంతకాల తర్వాత ఇరువురు ప్రధానాలు ఉమ్మడిగా ప్రకటన చేస్తారని ఆయన అన్నారు. ఈ ఉన్నతస్థాయి అధికారిక పర్యటన విజయవంతం అవుతుందని తాను ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2019 తర్వాత తొలిసారిగా బంగ్లాదేశ్ ప్రధాని హసీనా భారత్‌లో పర్యటిస్తున్నారు. కాగా, ప్రధాని బృందంలో ఆ దేశ విదేశాంగ మంత్రి మీనన్, వాణిజ్య శాఖ మంత్రి టిపు మున్షీ, రైల్వే మంత్రి మహ్మద్ నురుల్ ఇస్లాం సుజన్, లిబరేషన్ వార్ మంత్రి ఎకెఎం మొజమ్మెల్ హక్, ప్రధానికి ఆర్థికవ్యవహారాల సలహాదారు ఎకెఎం రహమాన్ ఉన్నారు. ఈపర్యటన ద్వారా భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య బహుముఖ సంబంధాలు మరింత బలపడాయని ముఖ్యంగా చారిత్రక, సాంస్కృతిక బంధాలు మెరుగుపడతాయని, అలాగే పరస్పర విశ్వాసం, అవగాహన రెండు దేశాల మధ్య పెంపొందుతాయని ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొన్నది. ఈపర్యటనలో భాగంగా భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖండ్‌లతో భేటీ కావడంతోపాటు వివిధశాఖల ముఖ్యులతో బంగ్లా ప్రధాని షేక్ హసీనా ద్వైపాక్షిక సంప్రదింపులు జరుపనున్నారు.

## 61కోట్లకు పైబడిన ప్రపంచ కరోనా బాధితులు
## 65.04 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, సెప్టెంబరు 5:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78వేలమందికిపైగా కరోనా బారినపడుతుంటే 834 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో ఇప్పటివరకూ 61.05 కోట్లమందికి కరోనాసోకి 65.04 లక్షలమంది చనిపోయారు. మరో 42,317 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.66 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.22కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.05 లక్షలమంది చనిపోయారు. మరో 9109 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.47 కోట్లమందికి కరోనా సోకి 15.26 లక్షలమంది చనిపోయారు. మరో 9090 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.85 కోట్లవరకూ ఉంటే మరో 46.20 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.49 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.69 లక్షలమంది చనిపోయారు. మరో 12,444 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 17.68కోట్లవరకూ నమోదుకాగా మరో 65.93లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.37 కోట్లకుపైగా నమోదుకాగా 13.26 లక్షలమందిచనిపోయారు. మరో 10,504 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.51 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,418 చనిపోయారు. 1.19కోట్ల మంది రికవరీకాగా మరో 4.15లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరసతో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19,642 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.95 లక్షల మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# గుజరాత్ ఓటర్లకు రాహుల్ భారీ హామీలు




**అహ్మదాబాద్, సెప్టెంబరు 5:** గుజరాత్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం రాజకీయాలు వేడెక్కాయి. రాజకీయ పార్టీలు వేటికవే హామీలు ఎక్కువ కురిపిస్తున్నాయి. ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ తనవంతుగా హామీలు కుమ్మరిస్తోంది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ హామీలను అగ్రనేత రాహుల్ గాంధీ సోషల్‌మీడియాలో ప్రకటించారు. గుజరాత్ సోదర సోదరీమణులందరికీ తాను మాటిస్తున్నానంటూ ఆయన పరివర్తన్ సంకల్ప్ సమ్మేళన్‌పేరిట కీలక అంశాలు వెల్లడించారు. రూ. 500కే గ్యాస్‌సిలిండర్,300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, రూ.10 లక్షలఖర్చువరకూ ఉచిత వైద్యం, రూ.3 లక్షలవరకూ రైతులకు రుణమాఫీ, రాష్ట్రంలోమూడువేల ప్రభుత్వ ఇంగ్లీషుమీడియం పాఠశాలల ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కరోనా మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలపరిహారం చెల్లిస్తామని, లీటరుకు రూ.5 చొప్పున పాల ఉత్పత్తిదారులకు సబ్సిడీ ఇస్తామని ప్రభుత్వ ఉద్యోగాల్లో కాంట్రాక్టు విధానానికి స్వస్తిచెప్పి నిరుద్యోగులకు మూడువేల చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. దేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ప్రత్యేకించి బిజెపి అధికారంలోకి వచ్చినతర్వాత మతవిద్వేషాలు, మతపరమైన హింస పెచ్చుమీరిపోయిందని ప్రకటించిన సంగతి తెలిసిందే. మెహంగాయ్‌పర్ హల్లాబోల్, భారత్ జోడో యాత్రలతో ఇపుడు కాంగ్రెస్ పార్టీకి నూతనోత్తేజం తెచ్చేందుకు పార్టీ అగ్రనాయకత్వం కృషి చేస్తోంది. ఇందులోభాగంగానే మోడీ అమిత్‌షాల స్వరాష్ట్రం గుజరాత్‌లో ఈసారి గెలిచితీరాలన్న లక్ష్యం, పట్టుదల పార్టీ కేడర్‌లో ఉంది.

# లైంగిక ఆరోపణలతో ఉరేసుకున్న బసవ సిద్ధలింగ స్వామి



**బెలగావి, సెప్టెంబరు 5:** కర్ణాటకలో పీఠాధిపతులపై లైంగిక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోక్సో కేసులో చిత్రదుర్గ మురుగ మఠాధిపతి శివమూర్తి శరణారు ఏకంగా అరెస్టు అయ్యాడు. హైస్కూల్ స్టూడెంట్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలతో ప్రస్తుతం శివమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. తాజాగా ఈ తరహా ఆరోపణలు ఎదుర్కొన్న మఠాధిపతి ఒకరు సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డారు. బెలగావిలోని శ్రీ గురు మదివాలేశ్వర్ మఠ్‌కు చెందిన బసవ సిద్ధలింగ స్వామి ఉరి వేసుకుని ప్రాణం తీసుకున్నాడు. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ దొరికింది. అయితే అందులో ఏముందనేది మాత్రం పోలీసులు వెల్లడించలేదు. తన క్వార్టర్స్ లోనే ఆయన ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అనుచరగణం పోలీసులకు వెల్లడించింది. అయితే తాజాగా ఇద్దరు కర్ణాటకలోని మఠాలలో జరుగుతున్న లైంగిక దాడుల గురించి ప్రస్తావిస్తూ ఓ విడియోను విడుదల చేశారు. అది సంచలనంగా మారింది అక్కడ. అందులో లింగాయత్ కమ్యూనిటీకి చెందిన బసవ సిద్ధలింగ పేరు కూడా ప్రస్తావన వచ్చింది. దీంతో ఆయన మనస్తాపం చెంది ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు అనుచరులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## బీహార్‌లో ఘోర పడవ ప్రమాదం: 10 మంది గల్లంతు



**పాట్నా, సెప్టెంబరు 5:** బీహార్‌లో ఘోర పడవ ప్రమాదం జరిగింది. గంగానదిలో పడవ బోల్తా పడింది. పశువుల మేతను తీసుకుని తిరిగి వస్తున్న 55 మంది అకస్మాత్తుగా గంగానదిలో పడిపోయారు. ఈత వచ్చిన వారందరూ సురక్షితంగా బయటపడినప్పటికీ, మరికొందరు గల్లంతయ్యారు. పడవ మునిగిపోవడంతో అంతా నదిలోకి దూకేశారు. అందులో ఈత వచ్చిన వారు ఒడ్డుకు చేరగా, మిగిలిన వారు గల్లంతయ్యారు. చిన్నబోటులో పరిమితికి మంచి ప్రయాణించడమే ఈ ప్రమాదానికి కారణమని చెబుతున్నారు స్థానికులు. ఈ ఘటనలో 10 మంది గల్లంతయ్యారు. 45మంది ఒడ్డుకు చేరారు. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది నదిని జల్లెడ పట్టారు. ఎంత వెతికినా గల్లంతైన వారి ఆచూకీ లభ్యం కాలేదు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. గజ ఈతగాళ్లు, రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగి గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. రోజులానే పశువుల మేత తెచ్చేందుకు కొందరు, కూరగాయలు కోసేందుకు మరికొందరు గంగాహర ద్వీపానికి బయలు దేరారు. తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. నదీ తీరానికి చేరి కన్నీరు మున్నీరవుతున్నారు.

# అతిపెద్ద కార్ల దొంగ ఢిల్లీలో అరెస్టు

### ముగ్గురుభార్యలు, ఏడుగురు పిల్లలు, 180 కేసుల దొంగ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఢిల్లీపోలీసులు దేశంలోనే అతిపెద్ద కార్లదొంగను అరెస్టుచేసారు. అనిల్‌చౌహాన్ అనే ఈ నిందితుడిని అరెస్టుచేసి మొత్తం వివరాలు రాబట్టారు. 52 ఏళ్ల అనిల్ విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. ఆతడి కెరీర్‌లో ఐదువేల కార్లను దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి దొంగిలించాడు. ఢిల్లీ, ముంబయి, ఈశాన్యరాష్ట్రాల్లోకూడా ఆతడు స్థిరచరాస్తులను కొనుగోలుచేసాడు. గడచిన 27 ఏళ్లలో సుమారు ఐదువేలకుపైగా కార్లను దొంగిలించి వారిని తిరిగి విక్రయించడంద్వారా భారీ సొమ్ములు కూడబెట్టాడు. విశ్వసనీయసమాచారం అందడంతో ఢిల్లీపోలీసులు ఆతడిని దేశ్‌బంధుగుప్తారోడ్డులో అదుపులోకి తీసుకున్నాడు. ప్రస్తుతం ఆయుధ స్మగ్లింగ్‌లో కార్యకలాపాలు జోరుగా సాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌నుంచి ఆయుధాలు తెచ్చి ఈశాన్యరాష్ట్రాల్లోని నిషేధిత సంస్థలకు సరఫరాచేస్తున్నాడు. అనిల్ చూడటానికి ఆటోరిక్షా డ్రైవర్‌గాకనిపిస్తాడు. ఢిల్లీలోని ఖాన్‌పూర్ ఏరియాలో నివసిస్తూ 1995నుంచి కార్లను దొంగిలించడం ప్రారంభించాడు. మారుతి 800 కార్లను దొంగిలించడంతో బహునేర్పరిగా నమోదయ్యాడు. చౌహాన్ దొంగతనం చేసిన కార్లను నేపాల్, జమ్ముకాశ్మీర్, ఈశాన్యరాష్ట్రాలకు పంపించి విక్రయించేవాడు. దొంగతనాల సమయంలో టాక్సీ డ్రైవర్లను కూడా హత్యలుచేసాడు. క్రమానుగతంగా అస్సాంకు మారి అక్కడ బసచేసాడు. అక్రమ సంపాదనసొమ్ముతో స్థిరచరాస్తులను దండిగా కూడబెట్టాడు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఆతడిపై మనీలాండరింగ్ కేసులు నమోదుచేసారు. గతంలోకూడా అనేకసార్లు చౌహాన్ అరెస్టు అయ్యాడు. 2015లో ఒకసారికాంగ్రెస్ ఎమ్మెల్యేతోపాటు అరెస్టుఅయ్యాడు. ఆ తర్వాతఐదేళ్లపాటు జైలులోనే ఉండి 2020 లో మళ్లీ విడుదలయ్యాడు. అనిల్‌చౌహాన్‌పై ఇప్పటి వరకూ 180కేసులు దాఖలయినట్లుతేలింది. అనిల్‌కు ముగ్గురు భార్యలు,ఏడుగురుపిల్లలున్నారు. అస్సాంలో ప్రభుత్వ కాంట్రాక్టరుగాకూడా మారాడు. స్థానిక నాయకులతో మంచి పరిచయాలు కలిగిఉన్నట్లు పోలీసులకుతెలిసింది. అంతేకాకుండా చౌహాన్ నుంచి ఆరుపిస్తోళ్లు,ఏడు కాట్రిడ్జ్‌లను స్వాధీనంచేసుకున్నారు.

## సిబిఐ ఒత్తిడి వల్లే డిప్యూటీ లీగల్ అడ్వైజర్ మృతి: డిప్యూటీ సిఎం సిసోడియా

### అవాస్తవమని కొట్టిపారేసిన సిబిఐ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇల్లు, కార్యాలయాలపై సిబిఐ దాడులు నిర్వహించింది. ఎన్ని దాడులు చేసినా ఎటువంటి ఆధారాలను సంపాదించకపోయిందని సిసోడియా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఎద్దేవా చేశారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ లీగల్ అడ్వైజర్ జితేంద్ర కుమార్ సిబిఐ సోదాలు నిర్వహించిన సందర్భంలో ఆయనపై ఒత్తిడి తేవడం వల్లే చనిపోయాడని సిసోడియా సిబిఐని తప్పుబట్టారు. దీంతో సిబిఐ ఎదురు దాడికి దిగింది. ఢిల్లీ ఎక్సైజ్ కుంభకోణం ఆరోపణలకు మృతిచెందిన డిఎల్‌పి జితేంద్రకుమార్‌కు ఎటువంటి సంబంధం లేదని సిబిఐ వివరించింది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసుపై జరుగుతున్న పరిశోధనను పక్కదారి పట్టించడం కోసమే సిసోడియా ఈ ఆరోపణలు చేస్తున్నారని సిబిఐ స్పష్టం చేసింది. ఆయన చేస్తున్న ఆరోపణలు అసంబద్ధంగా ఉన్నాయని కూడా పేర్కొంది. మృతి చెందిన ఆఫీసర్ జితేంద్రకుమార్‌కు కేసు విషయంలో జరుగుతున్న సోదాలకు ఎటువంటి సంబంధం లేదని, సిసోడియా బాధ్యతారహితంగా తమపై ఆరోపణలు చేస్తున్నారని సిబిఐ తీవ్రంగా విమర్శించింది. ఢిల్లీలో చార్జిషీట్‌లు నమోదైన కేసులను డిప్యూటీ లీగల్ అడ్వైజర్ ఇన్‌చార్జ్ అయిన జితేంద్రకుమార్ పర్యవేక్షిస్తారని అది ఆయన చేసే పని అని సిబిఐ ఒక నివేదికలో వెల్లడించింది. ఆఫీసర్ మరణానికి కారణాలను ఢిల్లీ పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారని, ఆత్మహత్య చేసుకున్న జితేంద్రకుమార్ సూసైడ్ నోట్‌లో ఎవరినీ ప్రస్తావించలేదని కూడా పేర్కొన్నారు. ఎక్సైజ్ పాలసీ కేసుపై పరిశోధన కొనసాగుతున్నదన్నారు. ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి ఎవరినీ నిందితులుగా పేర్కొనలేదని, అదేవిధంగా ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదని కూడా చెప్పారు. కేసు విచారణను పక్కదారి పట్టించడం కోసమే బాధ్యతగల అధికారి చనిపోవడానికి తామే బాధ్యులమంటూ సిసోడియా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సిబిఐ దుయ్యబట్టింది. 2021, 22 ఢిల్లీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఎక్సైజ్ పాలసి విధానంలో అక్రమాలు జరిగాయంటూ ఎఫ్ఐఆర్ నమోదయింది. దాంతో ఆగస్టు 19న ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా ఇల్లుతో పాటు 31 చోట్ల సోదాలు నిర్వహించింది. బిజెపి ప్రభుత్వం సోదాల వల్ల సాధించేదేమీ లేదని, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడిపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తారని సోసిడియా అన్నారు. సిబిఐ అధికారి ఒత్తిడితోనే నాపై తప్పుడు కేసు పెట్టారన్నారు. సిబిఐ పెట్టిన మానసిక ఒత్తిడి తట్టుకోలేక జితేంద్రకుమార్ రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇది ఎంతో దురదృష్టకరం. నేను చాలా బాధపడుతున్నానని సిసోడియా విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.

# రష్యా దౌత్యకార్యాలయంపై బాంబుదాడి

### ఇద్దరు దౌత్యవేత్తలు సహా 20మంది మృతి

**కాబుల్, సెప్టెంబరు 5:** అఫ్గానిస్థాన్ రాజధాని కాబుల్‌లోని రష్యాదౌత్య కార్యాలయంపై బాంబుదాడి జరిగింది. ఈ ఘటన లో ఇద్దరు దౌత్యవేత్తలు సహా 20 మంది మృతి చెందారు. దౌత్యవేత్తల మరణాన్ని రష్యా విదేశాంగ శాఖ ఒక ప్రటకనలో ధృవీకరించింది. రష్యా వార్తా సంస్థ ఆర్ఐఎ నొవెస్టీ ప్రకారం కాబుల్‌లోని దౌత్య కార్యాలయం బయట ఈ పేలుడు జరిగింది. కాబుల్‌లోని దారుల్‌మాన్ రోడ్డులోని ఈ కార్యాలయం వద్ద వీసాలకు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన వారి పేర్లను పిలిచేందుకు దౌత్యవేత్త బయటకు వచ్చిన సమయంలో ఈ పేలుడు చోటు చేసుకుంది. ఒక వ్యక్తి బాంబును శరీరానికి పెట్టుకొని వచ్చి పేల్చుకొన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ఇద్దరు దౌత్య సిబ్బంది కూడా చనిపోగా, మరో దౌత్య సిబ్బంది, సెక్యూరిటీ గార్డు గాయపడినట్లు తెలుస్తోంది. అఫ్గానిస్థాన్‌లో దౌత్య కార్యాలయం నిర్వహిస్తున్న అతికొద్ది దేశాల్లో రష్యా కూడా ఒకటి. ఇప్పటి వరకు ఈ దాడిపై తాలిబన్లు ఎటువంటి ప్రకటన చేయలేదు. మరోవైపు దాడికి బాధ్యత తీసుకోవడానికి ఏ సంస్థ ముందుకు రాలేదు. అమెరికన్లు ఆఫ్గాన్ గడ్డపై నుంచి వెళ్లిపోయినప్పటి నుంచి ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ దాడులు చేస్తోంది. ఈ సంస్థ లక్ష్యాల్లో తాలిబన్లే ఎక్కువగా ఉంటున్నారు.

# సంజయ్‌రౌత్ రిమాండ్ 14రోజులు పొడిగింపు



**ముంబయి, సెప్టెంబరు 5:** మనీలాండరింగ్‌కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టుచేసిన శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌కు మరో 14 రోజులపాటు జ్యుడిషియల్ కస్టడీని పొడిగిస్తూ ముంబయిలోని ఇడి ప్రత్యేక కేసుల విచారణకోర్టు సోమవారం ఆదేశాలు జారీచేసింది. పాత్రాచాల్ కుంభకోణంలో రౌత్‌పాత్ర ఉం దని ఆరోపించిన ఇడి అధికారులు రౌత్ ఇల్లు, కార్యాలయం, ఆయన బంధువుల ఇళ్లల్లో పలుదఫాలుగాసోదాలుచేసిన తర్వాత మనీలాండరింగ్ కింద కేసు నమోదుచేసారు. తర్వాత ఆయనను అరెస్టుచేయగా ఇడి కస్టడీ ముగిసిన తర్వాత కోర్టు ఆయనకు రిమాండ్ విదించిన సంగతి తెలిసిందే. కోర్టు తొలుత విధించిన రిమాండ్ గడువు సోమవారంతో ముగిసింది. ఇడి అధికారులు ఆయన ను కోర్టులో హాజరుపరిచారు. కేసు దర్యాప్తు ఇంకా పూర్తికానందున రౌత్‌ను తిరిగి జ్యుడిషియల్ రిమాండ్‌లోనే ఉంచాలని ఇడి తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. అదే సమయంలో బెయిల్ ఇవ్వాలంటూ రౌత్ కూడా పిటిషన్ ఏమీ దాఖలుచేయలేదని ఆయన తరపున న్యాయవాదికోర్టుకు తెలిపారు. దీనితో ఇడి వాదనతో ఏకీభవించిన కోర్టు రౌత్‌కు 14 రోజులపాటు రిమాండ్‌ను పొడిగించింది. కాగా ఈకేసులో ఇప్పటివరకూ తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ సంజయ్‌రౌత్ పిటిషన్ దాఖలు చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.

## కత్తులతో రెచ్చిపోయిన దుండగులు
## 10 మందిని హత్యచేసి పరార్..



**ఒట్టావా, సెప్టెంబరు 5:** కెనడాలో ఇద్దరు దుండగులు కత్తులతో రెచ్చిపోయారు. సంప్రదాయ తెగలు నివసించే ప్రాంతాలే లక్ష్యంగా విచక్షణా రహితంగా దాడు లకు తెగబడ్డారు. కనిపించిన వారినల్లా పొడుచుకుంటూ వెళ్లారు. మొత్తం రెండు ప్రాంతాల్లో 13 చోట్ల విధ్వంసం సృష్టించారు. ఈ మారణకాండలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. కెనడా చరిత్ర లో ఇప్పటి వరకు ఇలాంటి దారుణ ఘటన జరగలేదు. అమెరికాలో మాత్రమే తరచూ మాస్ షూటింగ్‌లు, హత్యలు జరుగుతుంటాయి. ఈ ఘటనపై కెనడా ప్రధాని ట్రుడో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన హృదయం ముక్కలైందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు ఇద్దరు నిందితులు డెమియన్ సాండర్సన్ (31), మైల్స్ సాండర్సన్ (30) కోసం పోలీసులు ముమ్మర గాలింపు చేపట్టారు. వీరి ఫోటోలను కూడా విడుదల చేశారు. అయితే నిందితులు ఏ కారణంతో దాడి చేసి ఉంటారనే విషయం మాత్రం ఎవరికీ అంతుపట్టడం లేదు. మృతులంతా జేమ్స్ స్మిత్ క్రీ నేషన్, వెల్డన్ గ్రామానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. జేమ్స్ స్మిత్ క్రీ నేషనల్‌లో 3,400 మంది మాత్రమే నివసిస్తారు. వ్యవసాయం, వేట, చేపలు పట్టడమే వీరి వృత్తి. వెల్డన్‌లో 200 మంది మాత్రమే జీవిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎవరినో లక్ష్యంగా చేసుకునే దుండగులు ఈ కిరాతక చర్యకు పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

# సెప్టెంబరు 17 చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియచేయాలి

● మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 తెలంగాణ స్వాతంత్ర్య చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియచేయల్సిన బాధ్యత మనం దరిపైనా ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం కవాడి గూడలోని సీజీవో టవర్స్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది ఆగస్ట్ 15, 1947 కానీ, తెలంగాణ రాష్ట్రానికి మాత్రం 1948, సెప్టెంబర్ 17 వరకు విముక్తి కలగ లేదని, జెండా ఎగరలేదని గుర్తుచేశారు. రజాకర్ల పాలనలో అరాచకాలు అత్యంత దారుణంగా జరిగాయని, మహిళలను సాముహికంగా మానభంగం చేయటం, మహిళలతో నగ్నంగా బతుకమ్మ ఆడించిన అతి దౌర్భాగ్యమైన ఘటనలను తట్టుకోలేక వందలాది మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజలు తమని తాము రక్షించుకోవటానికి బురుజులు నిర్మించు కున్నారని గుర్తు చేశారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా కొమురంభీం, చాకలి ఐలమ్మ, రామానందతీర్థ, దాశరథి రంగాచార్య, నారాయణరావు వంటి అనేకమంది




మహనీయుల ప్రోత్సాహంతో ఆనాటి ప్రజలు, మహిళలు చేపట్టిన వీరోచిత పోరాట ఫలితంగా సెప్టెంబర్ 17 తెలంగాణకు విముక్తి కలిగిందని వివరించారు. కర్ణాటకలో, మహారాష్ట్రలో, మజ్లిస్ ప్రభావంలేని రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో సెప్టెంబర్ 17ను ఘనంగా జరుపు కుంటూ ఉంటే మన తెలంగాణలో మాత్రం నేటి వరకు ఎటువంటి ఉత్సవాలు నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మహారాష్ట్రలో మరత్‌వాడీ ముక్తి సంగ్రామ్ దివస్ పేరుతో, హైదరా బాద్-కర్ణాటక విమోచన దినోత్సవంగా కర్ణాటకలో జరుపుతూ ఉంటే మన దగ్గర మాత్రం నేటివరకు గత చరిత్రను ప్రజలకు తెలియనివ్వకపోవటం దురదృష్టకరమని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఎదురుచూసిన రోజు, పోరాటాలు చేసిన వీరులకు నిజమైన గౌరవం లభించేరోజు ఈ సెప్టెంబర్ 17 కాబోతోందని తెలి పారు. స్వాతంత్ర్య పోరాటంలో అనేక త్యాగాలు చేసిన మహనీయుల పరాక్రమాలను నేటి తరానికి, యువతరానికి, భావితరానికి తెలియచేయాలనే ఉద్దేశ్యంతో నాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎగురవేసిన జేండాను 74 సంవత్సరాల తరువాత కేంద్ర ప్రభుత్వం తరఫున 2022, సెప్టెంబర్ 17 జాతీయజెండా ఎగురవేయ బోతున్నామని అన్నారు. రేపు రాబోయే సెప్టెంబర్ 17 ఒక చారిత్రాత్మకమైన రోజని, ప్రజలందరూ కూడా స్వచ్ఛంధంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ప్రతిగ్రామంలో ప్రతి బురుజుమీద సెప్టెంబర్ 17న జెండా ఎగురవేయాలని కోరారు.

### పిఆర్ శాఖలో కారుణ్య నియామకాల కోసం

## ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి వినతిపత్రం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ శాఖలో తక్షణమే కారుణ్య నియామకాలు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని రావా లని కోరుతూ కారుణ్య నియామకాల అభ్యర్థులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని నియామక అబ్యర్థులు కోరారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్‌ని కలిసి వినతి పత్రం అందించారు. గడిచిన ఆరు సంవత్సరాలుగా పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలు జరగడం లేదన్నారు. కలెక్టర్ పరిధిలో ఉన్న శాఖల్లో మాత్రం ఆయా నియా మకాలు కొనసాగుతున్నాయన్నారు. దీని ద్వారా గడిచిన ఏడు సంవత్స రాలుగా కారుణ్య నియామకాల కోసం ఎదురు చూస్తున్న దాదాపు 1500 మంది తీవ్ర నిరాశ, నిస్పృహాలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. విఆర్‌ఓలను పంచాయతీ రాజ్‌శాఖలో విలీనం చేయడం ద్వారా తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తాము ఏ శాఖలో పనిచేసేందుకైనా సిద్ధంగా ఉన్నామ న్నారు. తక్షణమే కారుణ్య నియా మకాలు చేపట్టి తమకు న్యాయం చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. దీనిపై స్పందించిన బండి సంజయ్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు.

## విఆర్‌ఎల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా

### కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** విఆర్‌ఎల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం వీఆర్‌ఏ జెఏసి నేతలు జగ్గారెడ్డిని సంగారెడ్డిలో కలసి తమ సమస్యలను అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన జగ్గారెడ్డి మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరిస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆ హామీని అమలు చేయడకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం వెంటనే వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో వీఆర్‌ఏల సమస్యల పరిష్కారంపై సీఎం కేసీఆర్ స్పష్టమైన హామీ ఇవ్వని పక్షంలో అనంతరం వారి కుటుంబాలతో కలసి పోరాటం చేస్తే సీఎం స్పందించి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉందన్నారు. దాదాపు 45 రోజులుగా వీఆర్‌ఏలు న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకై పోరాటం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమనీ, వారి సమస్య పరిష్కారం అయ్యే వరకూ తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# పేదల ఆర్థిక భద్రతే సిఎం కెసిఆర్ లక్ష్యం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని పేదలందరూ గౌరవప్రదంగా, ఆర్థిక భద్రతతో జీవించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని నరాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆసరా పెన్షన్లతో పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని సోమవారం సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవి, ఎయిడ్స్, ఫైలేరియా ప్రభావిత వ్యక్తులు, చేనేత, కల్లుగీతకార్మికులు, బీడీకార్మికులకు ఆసరాగా పించన్లు ఇచ్చి వారికి అండగా నిలుస్తున్నారని వివరించింది. తెలంగాణ ఏర్పడేనాటికి నెలకు 200 రూపాయలు ఉన్న పెన్షన్లను తెలంగాణ ప్రభుత్వం భారీగా పెంచింది. ఆసరా పెన్షన్ల కింద ప్రస్తుతం దివ్యాంగులకు నెలకు 3,016 రూపాయలు, ఇతరులకు 2,016 రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఇస్తుంది. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదలందరికీ ఇంత సంఖ్యలో, ఇంత మొత్తంలో పించన్లు ఇవ్వడం లేదు. అదే విధంగా పూర్తి పారదర్శకంగా ప్రతీ నెలా టంచనుగా లబ్దిదారుల ఖాతాలలో నేరుగా పెన్షన్ సొమ్మును ఒక్క తెలంగాణ ప్రభుత్వమే ఇస్తుంది. అలాగే రాష్ట్రంలో ఉన్న 5,906 మంది డయాలసిస్ బాధితులకు కూడా ప్రభుత్వం ఆసరా



పెన్షన్లు ఇస్తున్నది. ఆసరా పెన్షన్లు పొందే వయసును 65 నుండి 57 ఏండ్లకు తగ్గించింది. దీంతో ప్రస్తుతం ఉన్న ఆసరా పెన్షన్ లబ్దిదారుల సంఖ్య 35 లక్షల 95 వేల 675 నుండి 45 లక్షల 80 వేల 746కు చేరుతుంది. కొత్తగా ఇస్తున్న పెన్షన్లకు సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 3,000 రూపాయలను ఖర్చు చేయనుంది. అందులో 65 ఏండ్ల వయసు నిండిన, ఇతర లబ్ధిగరుల సంఖ్య 3 లక్షల 87 వేల 864 మంది ఉన్నారు అలాగే వయోపరిమితిని 57 ఏండ్లకు కుదించడం వలన మరో 5 క్షల 97 వేల 207 మంది లబ్ధి పొంద నున్నారు లబ్దిదారుల సంఖ్యకు అనుగుణంగా నిధుల కేటాయింపును కూడా రాష్ట్ర ప్రభుత్వం గణనీయంగా పెంచుతున్నది. ఆసరా పెన్షన్లకు నెలకు 975 కోట్ల 75 లక్షల రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేల 60 కోట్ల 23 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుతవనం వ్యయం చేయుచున్నది. వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

ప్రస్తుతం ఇస్తున్న పించన్లు 35 లక్షల 95 వేల 675, నెలకు ఇస్తున్న పించన్ల మొత్తం 771 కోట్ల 33 లక్షల రూపాయలు, సంవత్సరానికి ఇస్తున్న మొత్తం 9 వేల 255 కోట్ల 96 లక్షల రూపాయలు, 57 సంవత్సర వరకూ కొత్త పించన్లు 5 లక్షల 97 వేల 207 రూపాయలు, కావాల్సిన మొత్తం నెలకు 120 కోట్ల 40 లక్షల రూపాయలు, సంవత్సరానికి 1 వెయ్యి 444 కోట్ల 76 లక్షల రూపాయలు, ఇతర కొత్త పించన్లు 3 లక్షల 87 వేల 864, దీనికి కావాల్సిన మొత్తం నెలకు 84 కోట్ల 2 లక్షల రూపాయలు, ఏడాదికి 1 వెయ్యి 8 కోట్ల 24 లక్షల రూపాయలు, అలాగే ఇవన్నీ కలిపి మొత్తం పించన్లు 45 లక్షల 80 వేల 746 కాగా వ్యయం నెలకు 975 కోట్ల 78 లక్షల రూపాయలు చొప్పున నెలకు వ్యయం 12 వేల 60 కోట్ల 23 లక్షల రూపాయలు అవుతుందని సమాచార శాఖ వెల్లడించింది.

## విజయ పాల ధర లీటరుకు రూ.4 పెరుగుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విజయ డెయిరీ ద్వారా వినియోగదారులకు సరఫరా చేసే పాల ధరలను పెంచుతూ తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోపరేటివ్ ఫెడరేషన్ నిర్ణయించింది. ఈ పెరుగుదల ఈ నెల 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. పెరిగిన పాల ధరల ప్రకారం టోన్డ్ మిల్క్ లీటరుపై 4 రూపాయలు పెరగ్గా, అది 51 రూపాయల నుండి 55 రూపాయలకు చేరింది. అరలీటర్ ప్యాకెట్ ధర 26 రూపాయల నుండి 28 రూపాయలకు, డబుల్ టోన్డ్ మిల్క్ అర లీటరు ధర 24 రూపాయల నుండి 26 రూపాయలకు, ఆవు పాలు అరలీటర్ ప్యాకెట్ ధర 26 రూపాయల నుండి 28 రూపాయలకు పెరిగింది. కాగా తెలంగాణలో సేకరిస్తున్న పాల ధరలను పెంచుతూ గత నెల ఆఖరు వారంలో నిర్ణయం తీసుకుంది. గేదె, ఆవు పాల ధరలపై వెన్న శాతం ప్రకారం ధరలు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గేదె పాలకు లీటరుకు 2.71 రూపాయలు, ఆవు పాలకు 5 రూపాయల చొప్పున పెంచినట్లు విజయ డెయిరీ అధికారులు సోమవారం తెలిపారు. గేదె పాలు లీటరు ధర 46.69 రూపాయలు ఉండగా దాన్ని 49.40 రూపాయలకు పెంచింది. అలాగే ఆవుపాల ధరను లీటరు ప్రస్తుతం 33.75 రూపాయలు ఉండగా, దాన్ని 38.75 రూపాయలకు పెంచింది.

## టిఎస్‌ఆర్టీసి సిబ్బందికి వృత్తినైపుణ్య శిక్షణ

### గొప్ప మార్పునకు ఇదే శ్రీకారం
### ఉద్యోగులకు దిశానిర్దేశం చేసిన చైర్మన్, ఎండి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** టిఎస్‌ఆర్టీసిలో అన్ని స్థాయిల్లోని ఉద్యోగుల సమష్టి కృషి, వంద రోజుల కార్యక్రమం, అధికారుల ప్రణాళిక కార్యాచరణ అమలు వంటి విధానాల ఫలితంగా సంస్థ నష్టాలను తగ్గించుకోగలుగుతుందని టీఎస్ ఆర్టీసి చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి సజ్జన్నార్ అన్నారు. సిబ్బంది వృత్తి నైపుణ్యం పెంపు, ప్రయాణికులకు సంతృప్తికరమైన సేవలు, నష్టాలను తగ్గించడం, రాబడిని పెంచడం వంటి అంశాలపై ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం పేరిట నిర్వహిస్తున్న శిక్షణా తరగ తులు సోమవారం అన్ని డిపోలు, యూనిట్లులో ప్రారంభమయ్యాయి.

ఔవిధి నిర్వహణలో సమర్థత, నైతికత, నాణ్యమైన సేవలు, సానుకూల వైఖరి, స్వీయ ప్రేరణ, ప్రయాణికుల అంచనాలు, వారి నమ్మకాన్ని చూరగొనడం, ఒత్తిడి, నిర్వహణ పనితీరు మెరుగు పరచుకునేందుకు అనుభవం ఉన్న అధ్యాపకులతో ఈ శిక్షణను రూపొందించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి సజ్జన్నార్ మాట్లాడుతూ గత ఏడాది సంస్థ రూ.864.07 కోట్ల నష్టం చవిచూడగా ప్రస్తుత సంవత్సరంలో రూ.348.12 కోట్ల మేర నమోదు కావడం అంటే రూ.515.95 కోట్ల వరకు తగ్గించు కోగలిగిందంటే అందరి కృషి వల్లనే సాధ్యమైందన్నారు. కార్గో, పార్సిల్ ద్వారా 2021తో పోలిస్తే 2022లో గత జూలై మాసం వరకు సంస్థ రూ.11.02 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగలిగిందని చెబుతూ ఈ దిశలో అందరి ప్రయత్నం ఉండాలని కోరారు. వృత్తి నైపుణ్య పెంపునకు శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందనీ, ప్రయాణికులు కోరుకునే సురక్షితమైన ప్రయాణం, నమ్మకమైన సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.

## కరోనా నుంచి కోలుకున్న మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ కె.తారక రామారావు కరోనా నుంచి పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు ధృవీకరిం చారు. సోమవారం నిర్వహించిన కరోనా పరీక్షల్లో నెగటీవ్‌గా నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు మంత్రి కెటిఆర్ హాజరు కానున్నారు. ఆగస్టు 30న కరోనా పాజిటీవ్ నిర్ధారణ కావడంతో మంత్రి ఐసోలేషన్‌లో ఉన్నారు. కాగా మంత్రికి గత యేడాది ఏప్రిల్ 23న కరోనా సోకింది.

## సింగరేణి జెఎ రాత పరీక్ష కీ విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** సింగరేణిలో 177 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు గాను నిర్వహించిన రాత పరీక్షకు సంబంధించిన కీని సంస్థ అధికారులు విడుదల చేశారు. రాత పరీక్ష ఈ నెల 4వ తేదీన జరగ్గా, సోమవారం కీని విడుదల చేసినట్లు సింగరేణి డైరక్టర్ ఎస్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఒక ప్రకటనలో రాత పరీక్ష కీని సిగరేణి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎ, బి, సి, డి ప్రశ్నా పత్రాలకు సంబంధించిన కీలను అభ్యర్థులు చూసుకోవచ్చని తెలిపారు. అలాగే ఈ కీలోని సమాధానాలపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 7వ తేదీ ఉదయం 11 గంటల లోపు సింగరేణి వెబ్‌సైట్ మాధ్యమం ద్వారా దాఖలు చేయాలని సూచించారు. అలాగే ఈ అభ్యంతరాల విష యంలో అందుకు పూర్తి ఆధారాలను వెబ్‌సైట్ ద్వారా పంపించాలని చెప్పా రు. వీటిని సబ్జెక్టుల వారీగా నిపుణులు పరిశీలిస్తారన్నారు. అభ్యంతరాలను సమర్పించే సమయంలో అభ్యర్థులు తమ రిజిస్ట్రరు మొబైల్ నెంబర్, పుట్టిన తేదీ వివరాలను దాఖలు చేయాల్సి ఉంటుందని తెలియచేశారు



సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజుగౌడ్, వెంకన్నగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

## మునుగోడులో అన్ని పార్టీలు బిసిలకే టిక్కెట్లు ఇవ్వాలి

### లేదా తామే అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకుంటాం

### తెలంగాణ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మునుగోడు ఉపఎన్నికల్లో టికెట్‌ను అన్ని రాజకీయ పార్టీలు బిసిలకే కేటాయించాలని తెలంగాణ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం చిక్కడపల్లిలోని కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ కార్యాలయంలో సంఘాల కన్వీనర్ ఐలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్‌గౌడ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించి బలహీవర్గాలకు చెందిన వ్యక్తినే నిలబెట్టాలని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో బిసిలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలు 90శాతం ఉంటే 10శాతం లేని అగ్రకుల అభ్యర్థులకు టికెట్ ఎలా కేటాయిస్తారని వారు ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో కల్లుగీత కార్మిక వర్గాలకు చెందిన ఓటర్లు 49వేల మంది ఉన్నారని, ఈ వర్గానికి చెందిన సామాజికవర్గానికి అన్ని పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని పార్టీలకు తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరిం చారు. విలేకరుల సమావేశంలో గౌడ సంఘం ఉపాధ్యక్షులు పోతగాని ఐలయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల పెంపునకు

## మరిన్ని పరిశోధనలు అవసరం

● వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్ (అల్వాల్), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** దేశ ఆహార అవసరాలకు అనుగుణంగా రసాయన వ్యవసాయ పద్ధతులకు స్వస్తిపలికి సేంద్రియ వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం అల్వాల్ లయోలా కళాశాలలో పిజిపిఆర్ జాతీయ సదస్సుకు అయన ముఖ్య అతిధిగా హాజరుకాగా విశిష్ట అతిథులుగా కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, స్థానిక శాసనభ్యుడు మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. దేశంలోని రాబోయే తరాలకు ఆహారాన్ని సేంద్రియ పద్ధతులలో అందించే ప్రక్రియకు మరిన్ని పరిశోధనలు అవసర మని వ్యవశాయ శాఖ మంత్రి తెలిపారు. ప్రపంచానికి అన్నంపెట్టే దేశంగా భారత్ ఉండాలన్నారు. దేశంలో లభ్యమవుతున్న వనరులను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.

ఆహార దిగుమతులను గణనీయంగా తగ్గించుకోవాల్సిన దానిపై శాస్త్ర వేత్తలు మేధావులు సమాలోచనలు చేయాలని కోరారు. యుద్ధాలు, కలహాలుతో పలు దేశాలు నేడు ఆహారకొరతను ఎదుర్కొంటున్నాయని వివరించారు. భవిష్యత్తును ముంద స్తుగానే ఊహించి ఆహార కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత యువ శాస్త్రవేత్తలపై ఉందన్నారు. ఆహార భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మట్టిలోని సూక్ష్మజీవుల ప్రాముఖ్యత గురించి తాము చేసిన పరిశోధనలు ద్వారా విద్యార్థులు వివరించారు. సేంద్రియ వ్యవసాయంపై అసియాలోని పలు దేశాల్లో ఇటువంటి సదస్సులు జరుగు తున్న నేపథ్యంలో లయోలా కళాశాల ఓ కేంద్రం కావడం పట్ల యాజమాన్యం ఆనం దాన్ని వ్యక్తం చేసింది. రెండు రోజులుపాటు పిజిపిఆర్ సదుస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పిజిపిఆర్ వ్యవస్థాపకుడు ఆచార్య ఎంఎస్‌రెడ్డి(యుఎస్ఎ), ఆచార్య సాంబ శివరావు, మిజోరాం విశ్వవిద్యాలయం వైస్‌చైర్మన్ డాక్టర్ అరవిందకుమార్, ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీనివాస్‌రావు, ఫాదర్ కొప్పాల స్టానిస్ లూయిస్ తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు రాష్ట్రాల్లో అప్పుల భారం పెరిగిపోతోంది

● లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** తెలుగు రాష్ట్రాల్లో అప్పుల భారం పెరిగిపోతోందని లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వడ్డీలకే కొన్ని వేల కోట్లు చెల్లిస్తున్నారని తెలిపారు. అప్పు చేసి ఎవరూ పప్పు కూడు తినకూడ దని, ప్రభుత్వాలు అప్పు చేసి పప్పు కూడు తింటున్నాయని తప్పుబట్టారు. చాలా రాష్ట్రాల్లో ఇదే తీరు ఉందని పేర్కొన్నారు. ఒడిషాను చూసి తెలుగు రాష్ట్రాలు ఎంతో నేర్చుకోవాలని జేపీ సూచించారు. దేశంలో ఆర్థిక క్రమశిక్షణ అవసరమని అభిప్రాయ పడ్డారు. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం అప్పులను వాడాలి, అంతేకానీ సాధారణంగా ఖర్చుకోసం వాడకూడదని జయప్రకాశ్ నారాయణ సూచించారు.

## వచ్చే మూడేళ్లలో 1.23 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

### కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ లక్ష్యం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** దేశంలో ఇంధన భద్రతను కల్పిం చేందుకు వీలుగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా, ఇతర సంస్థలతో సహా 1.23 బిలియన్ టన్నుల ప్రతిష్టాత్మక లక్ష్యానికి బొగ్గు ఉత్పత్తిని పెంచే ప్రక్రియలో ఉన్నట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. తద్వారా కరెంట్ అధిక డిమాండ్ ఉన్న నెలల్లో కూడా విద్యుత్ ప్లాంట్ల పూర్తి అవసరాలను తీర్చడంతో పాటు, ఇతర వినియోగ డిమాండ్‌ను కూడా అధికమించేందుకు దేశీయ ఉత్పత్తి సరిపోతుందని అంచనా వేసినట్లు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు సోమవారం ఒక ప్రకటలో పేర్కొన్నాయి. కోల్ ఇండియా లిమిటెడ్ ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, వినియోగదారులకు సజావుగా రవాణా చేయడం కోసం సమీకృత ప్రణాళిక విధానాన్ని అవలంబిస్తున్నట్లు తెలిపాయి. ఇందులో భాగంగా సెంట్రల్ కోలల్ ఫీల్డ్ పరిధిలోని ప్రధాన బొగ్గు క్షేత్రమైన జార్ఖండ్‌లోని నార్త్ కర్పూరాకు చెందిన అమ్రపాలి, మగద్, గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ వంటి వాటిలో 19 బిలియన్ టన్నుల బొగ్గు వనరులను కలిగి ఉందని పేర్కొన్నాయి. ఇక్కడ 2025 నాటికి సుమారు 135 బిలియన్ టన్నుల ఉత్పత్తికి చేరుతుందని అంచనా వేసినట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ ఆ ప్రకటనలో వెల్లడించింది.

## మినీఅంగన్‌వాడీల అప్‌గ్రేడ్‌కు చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణలోని మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేసేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిం ది. జనాభా, లబ్దిదారుల సంఖ్య ఆధారంగా ఈ మినీ అంగన్వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మినీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 400 మంది, ఏజెన్సీ ప్రాంతాల్లో 300 మందికి పైగా ఉంటే వాటిని అంగన్వాడీ కేంద్రాలుగా మార్చనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 3,989 మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి.

# ఇంధనశాఖ కార్యదర్శి ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలి

● 12లోగా స్పందించకపోతే విద్యుత్ సౌధను ముట్టడిస్తాం : తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగుల సంఘం

● టిఎస్‌ఎస్పీడిసిఎల్ ప్రధాన కార్యాలయం ముందు భారీ ధర్నా

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** ఎస్సీ ఎస్టీ బిసి ఉద్యోగుల అభివృద్ధిని అడ్డుకునేలా ఇంధనశాఖ కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామమనోహార్, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య, జనరల్ సెక్రటరీ మేడి రమేష్‌లు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘం ఆధ్వర్యంలో మింట్‌కాంపౌండ్‌లోని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం ముందు ఉద్యోగులతో కలిసి పెద్దఎత్తున ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్యామనోహార్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో సినియారిటిని, మెరికట్‌కం, రోస్టర్‌కం, సినియార్టీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొంతమంది రిజె ర్వేషన్లు ఆపించడానికి కుట్ర చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు. ఈ నెల 12లోగా పరిష్కారం లభించకపోతే వేలాది మందితో విద్యుత్ సౌధను ముట్టడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడిసిఎల్, ఎన్పీడిసిఎల్‌లో అనాలోచితంగా జారీ చేసిన జీవోవో 954, టిజీవోవో 6/2021, ఎస్‌పివోవో 101/2021 ఆర్డర్‌లలో ఇచ్చిన సీనియార్టీని మెరిట్ ఆధారంగా కాకుండా రోస్టర్ విధానంలో జరపాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సబార్డినేట్ సర్వీస్ రూల్స్ 1996 కన్నా ముందు నుంచే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో రోస్టర్ విధాన ముందన్నారు. జనరల్ సెక్రటరీ మేడి రమేష్ మాట్లాడుతూ సమైక్యాంధ్రలో హక్కులంటాయి గానీ తెలంగాణలో ఉండవా అని ప్రశ్నించారు. మా హక్కులు ఎవరిబిక్ష కాదని పోరాడి సాధించుకున్నవే అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు వ్యతిరేకంగా ఇంధనశాఖ కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. ధర్నా అనంతరం టిఎస్ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో కంపెనీ అధ్యక్షులు



ధర్నాలో పాల్గొన్న అధ్యక్షుడు శ్యాంమనోహార్, జనరల్ సెక్రటరీ మేడి రమేష్ ఇతర ఉద్యోగులు

అనంద్‌బాబు, జనరల్ సెట్రకరీ బీచుపల్లి, కోశాధికారి కృష్ణ, ఎం.రవీందర్, రామారావు, జె.నర్సింహా, మేకల నాగరాజు, శరబంధతోపాటు పలు జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# గొప్ప సమాజాన్ని నిర్మించే శక్తి ఉపాధ్యాయులకే

## 200మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** సమాజంలో తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువుదేనని, తల్లి జన్మనిస్తే, తండ్రి నడక నేర్పితే, బతుకు నేర్పించేది టీచరేనని, ప్రపంచంలో ఎంతటివారైనా ప్రతీఒక్కరి అభివృద్ధి, అభ్యున్నతి వెనుక తప్పక ఉపాధ్యాయుడు ఉంటాడని, సమాజాన్ని నిర్మించే గొప్పశక్తి ఉపాధ్యాయులకే ఉందని, ముఖ్యంగా కరోనా సమయంలో టీచర్లు విద్యార్థులకు విద్యాబోధనలో చేసిన కృషి, పోరవ, వేసిన ముందడుగు సమాజం ఎన్నటికీ గుర్తుపెట్టుకుంటుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబిత ఇంద్రారెడ్డి అన్నారు. దీనితోపాటు అత్యుత్తమ విద్యాబోధనతో ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం, ఆసక్తి, విశ్వాసం ఎంతగానో పెరుగుతూ ప్రతీ సంవత్సరం పెరుగుతున్న అడ్మిషన్లే నిదర్శనమని అందుకు కారకులు ఉపాధ్యాయులేనని ఆమె స్పష్టం చేశారు. జీవితాన్ని, సమాజాన్ని చదివే శక్తివున్న మీరు విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలను, నైతిక విలువలను సమాజాన్ని అర్థం చేసుకునేట్టు చదువును నేర్పాలని ఆమె కోరారు. తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పి.సబిత ఇంద్రారెడ్డి, విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఆంతరంగిక వ్యవహారాలు, అగ్నిమాపకశాఖ మంత్రి మహ్మద్ మహమూద్‌అలీ, సాంస్కృతిక, పర్యాటక, క్రీడా, ఆబ్కారీశాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, గౌరవ అతిథులుగా ఎమ్మెల్సీలు కూర రఘోత్తంరెడ్డి, ఎ.నర్సిరెడ్డి, కె.జనార్ధన్‌రెడ్డి, ఆత్మీయ అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆర్.లింబాద్రి, కళాశాల సాంకేతిక విద్య కమిషనర్ నవీన్ మిట్టల్, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్, బోర్డ్ కార్యదర్శి సయ్యద్ ఉమర్ జలీల్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఎ.దేవసేన, తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన ప్రారంభించాలని ఆదేశించగా విధివిధానాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఉన్నత విద్యావిధానంలో సమూలమార్పులు తీసుకువచ్చి, మార్కెట్లో డిమాండున్న కోర్సులను ప్రవేశపెడుతూ జీవితంలో ఎన్నోవిధాలా ఉపయోగపడేలా కోర్సులను తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో వెయ్యి గురుకులాలను ఏర్పాటుచేసామని, ఇందులో 1150 గురుకులాల స్థాయిని 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్, దాదాపు 80 డిగ్రీ, 2 లా కాలేజీల స్థాయికి పెంచుకున్నామని, అలాగే మన ఊరు–మన బడి పథకంలో 7వేల పైచిలుకు కోట్లు ఖర్చుపెట్టి పాఠశాలలను మెరుగైన సంస్థలుగా తీర్చిదిద్దుతున్నామని, రాష్ట్రంలో విద్యాభివృద్ధిలో ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నా కేంద్రం నుండి అభినందన, సహకారం లేని దుస్థితి నెలకొందని, ఇది చాలా బాధాకరం, దౌర్భాగ్యకరమని, రాష్ట్రానికి చట్టప్రకారం రావాల్సిన విద్య నిధులను కూడా విడుదల చేయడం లేదని తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధ్యాయుల సమస్యలను, వ్యవస్థలో ఉన్న అవరోధాలను త్వరలో తీర్చి పరిష్కరించే దిశలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న భరోసానిచ్చారు. ఏదిఏమైనా కెజి టు పీజి ఉచిత విద్యనందించాలన్న సంకల్పంలో భాగంగా ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ వెళుతున్నామని, అన్నిరంగాలతోపాటు విద్యారంగాన్ని తెలిస్తా నా నికి చేర్చేందుకు కృషిచేస్తున్నా మని, వీటి విజయానికి ఉపాధ్యాయుల సహకారాన్ని కోరుతూ ఉపాధ్యాయ దినోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



సోమవారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేస్తున్న సబిత ఇంద్రారెడ్డి, మహమ్మద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు, విద్యాశాఖ ఉన్నతాధికారులు

మంత్రి మహ్మూద్‌అలీ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని వృత్తులలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనదని, టీచర్లతోనే సమాజాభివృద్ధి సాధ్యమని అన్నారు. నేడు ప్రపంచంలో అత్యున్నతస్థాయిల్లో ఉన్న వ్యక్తులు ఎదుగుదలకు, గొప్పవిద్యావంతులు కావడానికి కారణం ఉపాధ్యాయుల చలువేనని స్పష్టం చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు విద్యాబుద్ధులునేర్పి సమాజంలో మంచిపేరు, సమాజ మార్పుకు సక్రమమార్గంలో నడిపించేది ఏకైక మార్గదర్శకుడు ఉపాధ్యాయుడే అన్నారు. చదువుతోటే ముఖ్యం సంస్కారమని, విద్యార్థి దశ నుండే సంస్కారవంతులనుగా, సమాజాన్ని పట్టిపీడిస్తున్న కులమత జాతులకు అతీతంగా మంచి భావనతో విద్యను బోధించి తీర్చిదిద్దే బాధ్యత టీచర్లు, తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రస్తుతం ఎన్నో ఐటిఐలు మూలపడ్డాయని, పాలిటెక్నిక్ కళాశాలలు వాటి పెద్ద స్థలాలున్నాయని, పాలిటెక్నిక్‌లను ఇంజనీరింగ్ కళాశాలలుగా సులభంగా మార్పుచేయవచ్చునని, అలాగే ఐటిఐలను పాలిటెక్నిక్‌లుగా అభివృద్ధి చేసుకోవచ్చునని, ఇలా విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొస్తే ఎన్నో అవకాశాలున్నాయని, ఇందుకు ఉపాధ్యాయులు, కార్యదర్శులు, డైరెక్టర్లు రోజూవారి విధులు కాకుండా మన రాష్ట్రమునకొంటూ విద్యావిధానంలో సమూలమార్పులు తీసుకురావడానికి, ఆధ్యాపకుల సమస్య సరైనదిశలో పరిష్కరించేందుకు సమిష్టి కృషిచేయాలని సూచిస్తూ, అప్పుడే విద్యాభివృద్ధిలో సఫలీకృతులవుతామని స్పష్టం చేస్తూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు లింబాద్రి, నవీన్‌మిట్టల్, ఎమ్మెల్సీలు ప్రసంగించారు. చివరిగా వివిధ స్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన వారిని మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమ్మద్‌అలీ, శ్రీనివాస్‌గౌడ్‌ల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.



## విపక్షాల ఐక్యతకోసం శాయశక్తులా కృషిచేస్తా ప్రధాని కావాలన్న ఆకాంక్ష లేదు

### ఢిల్లీలో రాహుల్‌ను కలిసిన బీహార్‌సిఎం నితీష్‌కుమార్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ప్రతిపక్షాలన్నీ ఏకం అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని మళ్లీ 50సీట్లకే పరిమితం చేయగలుగుతామని ధీమా ప్రకటించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఇపుడు ఆదిశగా తన ప్రయత్నాలు ప్రారంభించారు. ఒకవైపు తెలంగాణ సిఎం చంద్రశేఖరరావు ఇటీవలే బీహార్ సిఎంను కలిసి చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష పార్టీలతోనే చర్చించేందుకుగాను ఢిల్లీ వచ్చి నకు వెళ్లిన నితీష్‌కుమార్ మొదటగా కాంగ్రెస్ నేత మాజీ ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీని కలిసి చర్చలు జరిపారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితిపై చర్చించిన వీరిద్దరూ ప్రతిపక్షాల ఐక్యతపైనే ఎక్కువ దృష్టిపెట్టారు. ముఖ్యమంత్రిగాసాగింది ఇద్దరునాయకులు కలుసుకుని చర్చలు జరిపారు. నితీష్‌కుమార్ బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఏనుంచి బైటకు వచ్చి ఆర్‌జెడి, కాంగ్రెస్‌లతో మహాకూటమి ఏర్పాటుచేసి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి రాహుల్‌ను కలిసి చర్చలు జరిపారు. దేశంలోప్రాంతీయ పార్టీలను బలపడేందుకు నిర్మాణాత్మక కృషిలు జరుగుతున్నాయని నితీష్ ఈసందర్భంగా పేర్కొంటూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు ప్రాంతీయ పార్టీలతోపాటు బిజెపియేతర పార్టీలన్నింటిని ఒకవేదికపైకి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. తనకు ప్రధానికావాలన్న ఆకాంక్ష ఎంతమాత్రం లేదని ఆయన అన్నారు. నితీష్‌కుమార్ సోమవారం ఢిల్లీకి చేరుకున్నారు. తన మూడురోజులపర్యటనలో ఎన్‌సిపి శరద్‌పవార్, ఢిల్లీసిఎం ఆమ్ ఆద్మీపార్టీనేత అరవింద్‌కేజ్రీవాల్, కర్నాటక హెచ్‌డికుమారస్వామి, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్‌యాదవ్, వామపక్ష పార్టీలనాయకులను కూడా కలుసుకునేందుకు నిర్ణయించారు. కుమార్‌తోపాటు ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడు లల్లన్ సింగ్, బీహార్‌మంత్రులు సంజయ్‌ఝా, అశోక్‌చౌదరిలు కూడా ఉన్నారు. జెడియు పార్టీవర్గాలప్రకారం కుమార్ మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక రాష్ట్రాల్లోకూడా పర్యటిస్తారని, విపక్షాల్లో ఐక్యత తీసుకునిరావడమే తన లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిసింది.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన సోరెన్: కూటమి సర్కార్‌కు 48మంది ఎమ్మెల్యేల ఓటు

**రాంచీ, సెప్టెంబరు 5:** జార్ఖండ్ అసెంబ్లీలో సోమవారం జరిగిన విశ్వాస పరీక్షలో సిఎం హేమంత్ సోరెన్ నెగ్గారు. సోరెన్ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా 48 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. విశ్వాస పరీక్షపై చర్చ సందర్భంగా బిజెపిపై నిప్పులు చెరిగారు సోరెన్. మైనింగ్ స్కాంలో అనర్హత వేటు వెంటాడుతున్న వేళ అసెంబ్లీలో బలపరీక్షకు సిద్ధమయ్యారు హేమంత్ సోరెన్. అయితే సిఎం ప్రసంగాన్ని అడ్డుకునేందుకు బిజెపి ఎమ్మెల్యేలు ప్రయత్నించడంతో గందరగోళం చెలరేగింది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం ఎమెమల్యేల సంఖ్య 81. మెజారిటీ కావాలంటే 42 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. విశ్వాసపరీక్షలో హేమంత్ సోరెన్‌కు మద్దతుగా 48 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. యుపిఎ కూటమికి 50 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. బిజెపికి 26 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. మైనింగ్ స్కామ్‌లో సిఎం హేమంత్ సోరెన్ అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఇసి సిఫారసు చేసింది. అయితే ఇప్పటివరకు గవర్నర్ ఇసి నివేదికపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కావాలనే బిజెపి తమ ప్రభుత్వానికి అడ్డంకులను సృష్టిస్తుందని హేమంత్ సోరెన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ముగ్గురు ఎమ్మెల్యేలు బెంగాల్‌లో ఉన్నారని, బెంగాల్‌కు వారు వెళ్లడం వెనక అస్సోం సిఎం హిమంత్ బిస్వా శర్మ హస్తం ఉందని ఆరోపించారు. దీనిపై విచారణకు వెళ్తున్న పోలీసులకు ఆయా రాష్ట్రాలు సహకరించడం లేదని జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ మండిపడ్డారు. రెండు రాష్ట్రాలు తలపడే వాతావరణం సృష్టించాలనుకున్నారని, హింసాత్మక వాతావరణాన్ని సృష్టించడానికి



ప్రోత్సహించాలని చూశారంటూ విమర్శించారు. ఇక్కడ యుపిఎ ప్రభుత్వం ఉన్నంతకాలం ఇలాంటివి చెల్లవని, త్వరలోనే తగిన సమాధానం లభిస్తుందంటూ జార్ఖండ్ సిఎం బిజెపిపై ధ్వజమెత్తారు. ఇటీవల కేబినేట్ ప్రవేశపెట్టిన తీర్మానం ప్రకారం, సోమవారం జరిగిన అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తన బలాన్ని నిరూపించుకున్నా రు. కాగా అక్రమ మైనింగ్ స్కామ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ శాసనసభ సభ్యత్వంపై వేటు పడనుందని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో జెఎంఎం కాంగ్రెస్, కూటమి ఎమ్మెల్యేలంతా సోరెన్‌కు మద్దతుగా నలిచారు.

## కన్యాత్వపరీక్షలో విఫలమైందని నవవధువుకు రూ.10 లక్షల జరిమానా

### రాజస్థాన్‌లో పంచాయతీ పెద్దల తీర్మానం



**బిల్వారా(రాజస్థాన్), సెప్టెంబరు 5:** కొత్తగా పెళ్లిచేసుకుని కోటి ఆశలతో అతారింట్లో అడుగుపెట్టిన నవవధువుకు చేదు అనుభవం ఎదురైంది. కన్యత్వ పరీక్షలో విధువు విఫలం కావడంతో భర్త అత్తమామలు దారుణానికి పాల్పడ్డారు. తన కన్యత్వాన్ని బజారుకీడ్చారు. పంచాయితీ నిర్వహించి ఆమెకు రూ.10 లక్షల జరిమానా విధించారు. రాజస్థాన్‌లోని బిల్వారాజిల్లాలో గత మే 11వ తేదీ బాధితురాలు 24కు బాగోర్‌కు చెందిన ఒక యువకుడితో వివాహం జరిగింది. వారి సాంప్రదాయం ప్రకారం కుక్డి విధానంలో నిర్వహించిన కన్యత్వ పరీక్షలో వధువు విఫలం అయింది. ఒక్కసారిగా అత్తింటివారు షాక్ అయ్యారు. అనంతరం దీనిపై వధువును నిలదీయ డంతో వరుడి గుండులు బద్దలయ్యే విషయం చెప్పింది. పెళ్లికిముందు తన ఇంటివద్ద ఉండే ఓ వ్యక్తి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు వెల్లడించింది. ఆగ్రహించిన ఆమె భర్త, అత్తమామలు ఆమెను చితకబాదారు. అనంతరం ఊరిపెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టించారు. పంచాయతీ పెద్దలు వధువు ఆమె కుటుంబానికి రూ.10 లక్షల జరిమానా విధించారు. డబ్బులు చెల్లించనందుకు వధువుతోపాటు ఆమె కుటుంబాన్ని అత్తింటివారు వేధించారు. అంతేకాకుండా ఆమెను పుట్టింటికి పంపించేసారు. దీనితో వధువు కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. వధువు భర్త మామపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే పోలీసులు కూడా ఆమె అత్తింటివారిపై సెక్షన్ 498ఎ, 384, 509, 120బి కింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సుభాష్ నగర్ పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వస్కూళ్ల అభివృద్ధికోసం కేంద్రం పిఎం శ్రీయోజన

### టీచర్స్‌డే రోజున మోడీ సర్కారు ప్రకటన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఉపాధ్యాయదినోత్సవం రోజున ప్రధానమంత్రి విద్యావ్యవస్థలో కొత్తపథకం ప్రారంభించారు. ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంశ్రీ)యోజన పేరిట ఈ పథకం సోమవారం ప్రకటించింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు అందుకున్న టీచర్లతో సమావేశం అయిన అనంతరం మోడీ ఈపథకాన్ని ప్రకటించారు. ఈమేరకు ఈపథకం వివరాలను ఆయన ట్విట్టర్‌వేదికగాపోస్టుచేసారు. ఈ పథకం ప్రకారం పిఎం శ్రీయోజనపేరిట దేశంలోని 14,500 ప్రభుత్వపాఠశాలలను అభివృద్ధిచేస్తారు. ప్రభుత్వ పాఠశాలలు మోడల్ స్కూళ్లుగా మారతా యనిప్రధాని ప్రకటించారు. ఈపథకం ద్వారా ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్న లక్షలా దిమంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని మోడీ పేర్కొన్నారు. కొత్త టెక్నాలజీ, స్మార్ట్‌క్లాస్ రూంలు ఈ పాఠశాలల్లో ఉంటాయని తెలిపారు. ఈ పాఠశాలల ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులకు మేలుజరుగుతుందని ఆయన విశ్వాసం ప్రకటించారు. టీచర్స్‌డేరోజున తన ప్రసంగంలో ప్రధాని దేశఆర్థికవ్యవస్థపైనా ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తయిన వేళ భారత్‌సాధించిన ఘనతను ప్రస్తావించారు. ఇటీవలే బ్రిటన్‌ను వెనక్కునెట్టిప్రపంచంలోనే ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని మోడీ వెల్లడించారు.

## భారతీయులను ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర

### నాలుగు ప్రధాన లక్ష్యాలతో యాత్ర సాగుతుంది: ఏఐసిసి అధికార ప్రతినిధి పవన్ ఖేరా

**హైదరాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** భారతీయులందరిని ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర సాగుతుందని ఏఐసిసి అధికార ప్రతినిధి పవన్ ఖేరా అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి, భారత్ జోడో కన్వీనర్ బలరాం నాయక్, సీనియర్ అధికార ప్రతినిధి బెల్లయ్యనాయక్, తివారిలతో కలిసి ఖేరా మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ జోడో యాత్ర ఎందుకు అవసరమో అన్న వివరాలను వివరించారు. ఆర్థిక అసమానత, సామాజిక విభజన, మన రాజ్యాంగ హక్కులను హరించివేస్తున్న నేపథ్యంలో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. ధనికులను మరింత దనవంతులుగా అవుతున్నారన్నారు. పేదల మరింత పేదలుగా మారుతున్నాన్నారు. కనికరం లేని ధరలు పెరుగుదల, రికార్డు స్థాయిలో నిరుద్యోగం కారణంగా సామాన్య ప్రజలు తీవ్రంగ నష్టపోతున్నారన్నారు. రైతులు, ఖేత్ మజ్దూర్లు అప్పుల భారంతో సమాధి అవుతున్నారన్నారు. 70 సంవత్సరాలుగా నిర్మించిన మన దేశ ఆస్తులను క్రోనీ క్యాపిటలిస్టులకు అమ్ముబడుతున్నాయన్నారు. సామాజికంగా కులం, మతం, ప్రాంతం, భాష, ఆహారం ఆధారంగా విభజిస్తున్నారన్నారు. ప్రజలు భయపడుతున్నారని, మహిళల్లో అభద్రతా భావం పెరుగుతుందన్నారు. సెప్టెంబరు 7న కన్యాకుమారి నుంచి ప్రారంభమవుతుందని, జమ్ము కశ్మీర్ వరకు కొనసాగుతుందన్నారు. 12 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతాలను కవర్ చేస్తుందన్నారు. తమిళనాడు, కేరళ, కర్నాటక, ఏపి,తెలంగాణ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాజస్థాన్ హర్యానా ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి జమ్ము, కశ్మీర్ మీదుగా 3500 కంటే ఎక్కువ దూరం ప్రయాణించేందుకు 150రోజులు పడుతుందన్నారు. దీనికి సంబందించిన పూర్తి వివరాలను వెల్లడించారు. తెలంగాణలోకి అక్టోబరు 24న రాహుల్‌గాంధీ ప్రారంభం అవు తుందన్నారు. మక్తల్‌లో నుంచి ప్రారంభం అయిన జుక్కల్‌లో ముగుస్తుందన్నారు. నాలుగుపార్లమెంటు, తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర సాగుతుందన్నారు. 15 రోజులుపాటు రాహుల్‌గాంధీపాదయాత్ర తెలంగాణలో ఉండ బోతుందన్నారు. ఐదు బహిరంగసభలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## కెసిఆర్ కంటే గొప్ప హిందువు ఎవరు?

» గొప్పగా ఉండాలని నిర్ణయించారని, ఇందులో భాగంగానే అనేక పండుగలు ఒకలాగా జరిగితే తెలంగాణ రాష్ట్రంలో ఒకలగా జరుపుతున్నామని అన్నారు. ఇవాళ మాట్లాడిన కొంత మంది వ్యక్తులు మాట్లాడిన తీరు బాధాకరమని, వెంటనే బతుకమ్మ పండుగను జరుపుతారు, కానీ వినాయక చవితి పండుగను జరపరని, తెలంగాణ రాష్ట్రంలో జరిపినట్లు ఎక్కడ జరగదని అన్నారు. వినాయక నిమజ్జనోత్సవంపై విస్తృత ఏర్పాట్లపై అనేకసార్లు సమీక్షలు జరిగాయని, సమైక్యతను ప్రతిబింభించేలా ఈ వేడుక ఉంటుందని, నగరంలో వినాయక నిమజ్జనం కోసం అనేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. చిన్న చిన్న పాండ్‌లు ఏర్పాటు చేశామని, అయితే అవి మురుగు నీరు అంటున్నారని, ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లుచేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోతే మేము చేస్తామని కొందరు అంటున్నారని, ఎలా చేస్తారని, ఇంత మంది పోలీసులను ఎక్కడ నుంచి తెస్తారని ప్రశ్నించారు. పండుగలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదని అన్నారు. హిందువుల పండుగలు అని అంటున్నారని, తాము ఎవరం అని, తాము స్వతాహగా వినాయకులను పెట్టినవారమని, బోనాలు చేసేవాళ్ళం, కృష్ణాష్టమి పండుగను ఘనంగా జరిపే వారమని, ప్రభుత్వంపై బురజచల్లేందుకు అనేక అవాస్తవాలను మాట్లాడారని, కరోనా వల్ల కొంత ఇబ్బందులు పడ్డామని, ఈసారి ఘనంగా జరుపుతామని అన్నారు.

## నగరంలో సందడిగా సాగుతున్న గణేష్ నిమజ్జనం

### వరుసగా రెండవ రోజు అనేకచోట్ల ట్రాఫిక్ జామ్, ఖైరతాబాద్ గణేషుడి సందర్శనకు భారీగా తరలివచ్చిన ప్రజలు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** జంటనగరాలలో గణేష్ నిమజ్జనం సందడిగా సాగుతోంది. సోమవారం నాడు ఆరవ రోజు ఉదయం నుంచి సాయంత్రం వ రకు ట్యాంక్ బండ్‌లో వందల సంఖ్యలో వినాయక విగ్రహాలను ఆయా ప్రాంతాల ప్రజలు నిమజ్జనం కోసం తీసుకురాగా ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్ చుట్టూ కోలాహలం నెలకొంది. మరోవైపు గణేష్ నిమజ్జన సందడి కారణంగా నగరంలోని అనేకచోట్ల వరుసగా రెండవరోజు కూడా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ఇక ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకునేందుకు సోమవారం కూడా భారీగా భక్తులు తరలిరావడంతో పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. దీంతో భక్తులు తమ వాహనాలను రోడ్లపైనే నిలిపి వేయడంతో లక్డికాపూల్ ప్రధాన మార్గంతో ఇతర మార్గాలలో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో గంటల తరబడి ట్రాఫిక్



సమస్యలు తలెత్తాయి. ఈ కారణంగా ఈ మార్గంతో పాటు ఇతర మార్గాలలోనూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి. మంగళ, బుధవారాల్లోనూ ఇదే పరిస్థితులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రాష్ట్రంలో తాజా కేసులు 129

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు5:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి.సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 129కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,196పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 10,755మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,24,808మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,032మంది కోలుకోగా (99.38శాతం)సోమవారం 192మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 1053కు చేరింది.సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 51కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## మహిళా శిశు సంక్షేమ శాఖలో 23 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్

### 13 నుంచే దరఖాస్తుల స్వీకరణ, మల్టీజోన్ల వారీగా పోస్టుల భర్తీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు5:** టిఎస్‌పిఎస్‌సి నుంచి మరో జాబ్ నోటిఫికేషన్ విడుదలైంది. మహిళా,శిశు సంక్షేమ శాఖాధికారి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిది. సోమవారంనాడు 23 పోస్టుల భర్తీకి టిఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 10వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.ఇతర వివరాల కోసం టిఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మల్టీజోన్ల వారీగా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. మల్టీజోన్ 1లో 17 పోస్టులున్నాయి. మల్టీజోన్2లో 6 పోస్టులుగా నిర్ణయించారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 ఏళ్ల మధ్యలో ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ,51,320 నుంచి రూ.1,27,310 వరకు జీతం ఉంటుంది. ఈ పోస్టులకు రాత పరీక్ష తేదీని త్వరలోనే వెల్లడించనున్నట్లు కమిషన్ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. తెలంగాణలో ఇప్పటికే పలు పోస్టులను ఆర్థిక శాఖ నుంచి అనుమతులు వచ్చాయి. రాష్ట్రంలో 80,039 ఉద్యోగాలను భర్తీ చేస్తామని అసెంబ్లీలో సిఎం కెసిఆర్ ప్రకటించినప్పటి నుంచి ఉద్యోగ నియామక ప్రక్రియ చకచకా సాగుతున్నది. ఏప్రిల్‌లో సిఎం కెసిఆర్ ప్రకటించగా కేవలం ఐదు నెలల్లోనే 65.5శాతం ఉద్యోగాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది.

## ఏర్పాట్లు చేయకుంటే ఎక్కడి విగ్రహాలు అక్కడే

» ఉదయం 8 గంటలకు ట్యాంకు బండ్‌పై ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కొంతమంది పోలీసులు 9వ తేదిన నిమజ్జనంలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. కావాలని వాటిని వాట్స్ఆఫ్‌లో ప్రచారం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. భక్తులను చెరువుల వద్దకు వెళ్లనివ్వడం లేదని,గణేష్‌ప్రతిమలను చెత్తలోపడేస్తున్నట్లు అగ్రహాం వ్యక్తం చేశారు.నిమజ్జనానికిప్రభుత్వం పక్కా ఏర్పాట్లు చేయాలని లేని పక్షంలో సామూహిక నిమజ్జనం రోజు ఎక్కడ ఉన్న వినాయకులను ఎక్కడిక్కడే నిలిపి వేస్తామన్నారు.ఎటువంటి అపశృతి లేకుండా ప్రభుత్వం జాగ్రత్త తీసుకోవాలన్నారు.బతుకమమ, క్రిస్‌మస్,రంజాన్,మొహర్రం పండుగల మీద ఉన్న ఆస్తకి గణేష్‌ఉత్సవాలపై ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కెటిఆర్‌కు ఏమాత్రం లేదని ఆరోపించారు.బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితికి కూడా అదే విధంగా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.అటువంటి చర్యలు పోలీసులు మానుకోవాలన్నారు.సత్యవతిసిన్హా 2001లో ఇచ్చిన జడ్జిమెంట్‌లో కూడా వినాయక సాగర్‌లో నిమజ్జనం చేయొద్దని చెప్పలేదన్నారు.24గంటలల్లోనే నిమజ్జనం చేసిన వ్యర్థాలను తొలగిస్తున్నారని,దీంతో కాలుష్యం కావడంలేదన్నారు.అందుకు ఎలాంటి సంఘటన జరిగిన, ప్రభుత్వమే భాద్యత వహించాలన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన, 8 సంవత్సరాల నుంచి, ముఖ్యమంత్రి కెసిఆర్ హిందు,వ్యతిరేక దోరణి, అవలంబిస్తున్నట్లు ఆరోపించారు.ఇష్టానుసారంగా హిందువులపై వ్యతిరేక వ్యాఖ్యాలు చేస్తున్నట్లు దుయ్యబట్టారు. తమిళనాడు జల్లికట్టు అంశంలో కోర్ట్‌లో కేసు ఉన్నా, ఏవిధంగా చర్యలు తీసుకున్నారో అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా నిమజ్జనాలకుఅదే విధమైన చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో నిమజ్జనంరోజు ఎక్కడి,విగ్రహాలు అక్కడపెట్టి నిరసనలు చేస్తా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఉత్సవసమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశ ఉత్సవాలను అడ్డుకుంటే ప్రగతి భవన్ వేదికగా నిమజ్జనం: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**హైదరాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** వినాయక నిమజ్జనాన్ని అడ్డుకనేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ సుప్రింకోర్టు ఉత్తర్వులను సాకుగా చూపి నిమజ్జనానికి ఆటంకాలు సృష్టించడం సిగ్గు చేటు అన్నారు. వెంటనే ప్రశాంత వాతావరణలో వినాయక నిమజ్జనం జరుపుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. లేకపోతే ప్రగతి భవన్ వేదికగా గణేష్ నిమజ్జనం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. వినాయక నిమజ్జనానికి ఎదురవుతున్న ఆటంకాలు, ఉపాధ్యాయ దినోత్సవం రోజున టీచర్ల అరెస్టు, హోంగార్డుల సమస్యలపై బండి సంజయ్ మాట్లాడారు. వినాయక ఉత్సవాలు జరుపుకునేందుకు ప్రతి సంవత్సరం రెవన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాలన్నారు. అన్ని అనుమతులు తీసుకున్న ఆటంకాలు కలిగిస్తుందనాన్నరు. ప్రతి సంవత్సరం గణేష్ మండపాలను తగ్గిస్తూ వస్తుందన్నారు. ప్రతినిత్యం కోర్టు నిబంధనలను ఉల్లంఘించే సిఎస్ నిమజ్జనానికి కోర్టు సాకులను చూపిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో పాతబస్తీలో రంజాన్ సందర్భంగా ర్యాలీలు చేశారు. బాదం, పిస్తాలు పంపినా మేము అడ్డుకోలేదని, గాంధీ ఆసుపత్రిలో అల్లాడుతున్న రోగులను పట్టించుకోలేదన్నారు. సిఎం కెసిఆర్ భయపడితే భయపడేది హిందూ సమాజం కాదన్నారు.

## నేటి నుంచే అసెంబ్లీ

» ఏర్పాటు చేశారు. 6వ తేదీన ఉదయం 11–30 గంటలకు అసెంబ్లీ,మండలి సమావేశాలు ఏకకాలంలో ప్రారంభం కానున్నాయి. ఉదయం దివంగతులైన మాజీ సభ్యుల సంతాప తీర్మానాలతో సభ ప్రారంభం కానుంది. అనంతరం పలు బిల్లులను ప్రవేశపెట్టనున్నారు. తర్వాత సభ వాయిదా పడనుంది. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షన బిఏసి సమావేశం జరగనుంది.తర్వాత మండలిలో కూడా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన బిఏసి సమావేశం జరుగనుంది. ఈ సమావేశాలలో సభ ఎన్ని రోజులు నడుపుకోవాలని, సభలో చర్చించాల్సిన అంశాలపై అజెండా రూపకల్పనపై ఏకాభిప్రాయానికి రానున్నారు. ఇదిలా ఉండగా, అసెంబ్లీలో అధికార టిఆర్‌ఎస్‌పై దూకుడు ప్రదర్శించేందుకు బిజెపి, కాంగ్రెస్ సన్నద్ధమయ్యాయి. ఈ రెండు పార్టీల సిద్దాంతాలు వేరైనా టిఆర్‌ఎస్‌పై విమర్శలు సంధించనున్నాయి. విపక్షాలు సభకు వచ్చే ముందు ఎవరికి వారుగా సమావేశమై వ్యూహ రచన చేసుకోనున్నాయి. బిజెఎల్పీ నేతగా మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.

## డెంగ్యూ నివారణకు హుటాహుటి చర్యలు

### జీహెచ్‌ఎంసీ సహా అన్ని మున్సిపాల్టీల్లో జ్వర సర్వే
### విరివిగా బూస్టర్ డోస్ కార్యక్రమం
### డెంగ్యూపై మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సంయుక్తంగా జూమ్ సమీక్ష

**హైదరాబాద్, సెప్టెంబరు5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డెంగ్యూ నివారణకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు, మున్సిపల్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీహెచ్ ఎంసీతోపాటు అన్ని మున్సిపాల్టీల్లోనూ జ్వర సర్వేను నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతోపాటు.. మున్సిపల్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు. రాష్ట్రంలో ప్రబలుతున్న డెంగ్యూ ఫీవర్‌పై మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సంయుక్తంగా సోమవారం అధికారులతో జూమ్ మీటింగ్‌లో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబసంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, జీహెచ్ ఎంసీ కమిషనర్‌లోకేష్, పబ్లిక్‌హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో జులై నెలలో 542 డెంగ్యూకేసులు ఉంటే ఆగస్టులో 1827కి పెరిగాయన్నారు. పగటిపూటకుట్టే మంచినీటి దోమవలన డెంగ్యూ వ్యాపిస్తుందన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన నెం.26/T7/DEE/DSE/SEW/2022-23, తేది: 02.09.2022
1) మహబూబాబాద్ జిల్లా యందు 2 నెం.ల FDR పనులు. 1 నెం. భవనపు పనులు మరియు హనుమకొండ జిల్లా యందు 1 నెం. RSI పని కొరకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాంపై ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను ఇ–మార్కెట్ ప్లేస్ అనగా "www.eprocurement.gov.in" నుండి 06.09.2022న సా.04.00 గం.ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. పై పనులకు టెండర్ల స్వీకరణకు చివరి తేది మరియు సమయము: 13.09.2022న మ.3.30 గం. లు., 2) మరిన్ని వివరములకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా "www.eprocurement.gov.in" పై చూడవచ్చును.
సం/– సూపరింటెండింగ్ ఇంజనీరు, (R&B) సర్కిల్, వరంగల్
DIPR.No.1490-DP/CL/Advt/1/2022-23, తేది: 05.09.2022



पंजाब नैशनल बैंक punjab national bank
Circle Office, Regency Plaza, 1st Floor, Plot No.3, H.No.7-1-450/RP/3/1/A, Maithrivihar Area, Ameerpet, Hyderabad-500016. E-Mail: cohydhrd@pnb.co.in
SHOW CAUSE NOTICE FOR PERSONAL HEARING
This is to inform that **Shri Anil Kumar Ettem** (5192782), **S/o. Shri Vijender Reddy Ettem**, Age: 26 years, working with **Punjab National Bank, Branch Office Mudigonda** as Peon cum Daftary, is under suspension due to alleged cash embezzlement. **Show Cause Notice dated 02.09.2022** is issued to **Shri Anil Kumar Ettem** on his last known address with advise to appear before the Disciplinary Authority on **07.09.2022** for his submissions. Since **Shri Anil Kumar** has not submitted his submissions on Enquiry Report within the stipulated time, the Disciplinary Authority issued **'Show Cause Notice'** to **Sh Anil Kumar Ettem** therein proposing gross penalty of 'Discharge from service with superannuation benefits'. Accordingly, **Shri Anil K. Ettem** is permitted to appear for a personal hearing along with his Defence Representative if any, in connection with the proposed punishment before the undersigned **on 07.09.2022 at 11 am at Punjab National Bank, Circle Office, Regency Plaza, 1st floor, Plot No.3, H.No.7-1-450/RP/3/1/A, Maithrivihar Area, Ameerpet, Hyderabad-500016.** In case of non-reporting on said date, final Orders will be passed in the matter on the basis of available facts and records.
Circle Head

# గణేష్ నిమజ్జన ఉత్సవంలో సందడే సందడి



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తాజాగా పుష్ప ది రూల్ షూటింగ్ కోసం రెడీ అవుతున్న సంగతి తెలిసిందే.. ప్రముఖ దర్శకుడు సుకుమార్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు..మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. వచ్చే ఏడాది చివర్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.. కాగా, బన్నీ తాజాగా తన ఫ్యామిలీతో విదేశాలకు వెళ్లి హాలిడే ఎంజాయ్ చేసి వచ్చారు.. గీతా ఆర్ట్స్ సంస్థలో ఏర్పాటు చేసిన గణేష్ వేడుకల్లో భాగంగా నిమజ్జనం ఉత్సవంలో ఆయన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.. తన కూతురు అర్హను తీసుకుని సోమవారం ఊరేగింపులో పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఊరేగింపు దారి పొడవునా అల్లు అర్జున్ ఫ్యాన్స్ చేసిన సందడి అంతా ఇంతా కాదు.. ఈ ఊరేగింపు తాలూకూ వీడియో ఇపుడు నెట్‌లో వైరల్ అవుతోంది.

# 'అల్లరి' నరేష్ 'ఉగ్రం' షూటింగ్



హీరో 'అల్లరి' నరేష్, దర్శకుడు వెంకట్ విజయ్ కనకమేడల సక్సెస్‌ఫుల్‌కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం మరింత విభిన్న కథ, కథనంతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది.. ఫస్ట్‌లుక్, టైటిల్ సూచించినట్టుగా అల్లరి నరేష్ ఉగ్రంలో ఫెరోషియస్ పాత్రలో కన్పించనున్నారు.. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ సోమవారం ప్రారంభమైందని ఒక గ్లింప్స్ వీడియోతో ప్రకటించారు. ముఖానికి నల్లటి మాస్క్‌లా రంగు, అల్లరి నరేష్ క్లోజప్‌లో కళ్లని అటు ఇటు తిప్పి దేనికోసమో వెతకటం, ఒక చోట చూపు నిలపటం, కళ్లు ఎర్రగా మారటం.. ఇలా చాలా టెర్రిఫిక్‌గా ఉంది. నేపథ్య సంగీతం కూడ ఎమోషన్‌ను మరింత ఎలివేట్ చేసింది. టైటిల్‌కు తగ్గట్టుగా ఈ గ్లింప్స్ వీడియో అల్లరి నరేష్ పాత్ర ఉగ్రరూపాన్ని తెలియజేస్తోంది.. నిర్మాత సాహు గారపాటి, హరీష్ పెద్ది, షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం5గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈసినిమాలో మిర్నా కథానాయికగా నటిస్తోంది. కొంత మంది ప్రముఖ నటీనటులు చిత్రంలో ముఖ్యమైనపాత్రల్లో నటిస్తున్నారు.. తూము వెంకట్ కథను అందించగా, అబ్బూరి రవి మాటలు రాస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ ప్రకటించారు.

# శర్వానంద్, రాశీఖన్నా కొత్త చిత్రం

ప్రామిసింగ్ హీరోశర్వానంద్ తన 33వ చిత్రం కోసం అత్యంత ప్రతిభ గల రచయిత, దర్శకుడు కృష్ణచైతన్యతో కలిసి పనిచేస్తు న్నారు. టాలీవుడ్‌లో విజయ వంతమైన నిర్మాతల్లో ఒకరైన టిజీ విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్టును పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈచిత్రం పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది.. ఈచిత్రం సోమవారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది..



నిర్మాతలు, చందూ మెండేటి, హను రాఘవపూడి, సుధీర్‌వర్మ, యువి క్రియేషన్స్ వంశీ, విక్రమ్ స్క్రిప్టును దర్శకుడికి అందించారు. తొలి సన్నివేశానికి ప్రమఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లాప్ ఇచ్చారు.. కృష్ణచైతన్య స్వయంగా దర్శకత్వం వహించారు. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్ నుంచి ప్రారంభం కానుంది.. పవర్‌ఫుల్ స్క్రిప్టులో శర్వానంద్ ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కన్పించబోతున్నారు రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. ప్రియమణి కీలకపాత్రలో కన్పించనున్నారు.. యువ న్ రాజా సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు.

# కచ్చితంగా థ్రిల్ ఫీల్ అవుతారు..

ఒక మంచం నుంచి స్టార్ట్ అయిన మనం పుట్టుక చివరికి మన చావుతో ఒక మంచంపైనే ముగుస్తుంది.. ఇలా ప్రతి మనిషి జీవితంలో మంచం అనేది ప్రధాన పాత్ర పోషిస్తుంది... అయతే ఒక మానవ జీవితంలో మనిషికి, మంచానికి ఉన్న రహస్య సంబంధం ఏంటి? అనే సస్పెన్స్ థ్రిల్లర్ కథా చిత్రమే 'రహస్య'.. ఎస్ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్టు, సారా ఆచార్ జంటగా శివ శ్రీ మీగడ దర్శకత్వంలో గౌతమ్ ఎస్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు, గ్లిమ్స్‌కు, పాటలకు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 9న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. ఈసందర్భంగా యూనిట్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ముఖ్య అతిథిగా మీలో ఒకడు హీరో కుప్పిలి శ్రీనివాస్, హీరో సతీష్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.. చిత్ర హీరో నివాస్ మాట్లాడుతూ, కెనడాలో ఉన్న నా దగ్గరకు ఈ కథ రావటం ఇందులో హీరోగా విశ్వతేజ అనే పాత్రలో ఎన్ఐఎ అధికారిగా నటించటం చూస్తుంటే చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న చిత్రమన్నారు. దర్శకుడు అనుకున్నట్టే చాలా బాగా తీశారన్నారు.. నిర్మాతలు ఖర్చుకు వెనుకా డకుండా నిర్మించారని అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో కుప్పిలి శ్రీనివాస్, చిత్ర దర్శకుడు శివశ్రీ మీగడ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజేష్, నటుడు సతీష్, డిఒపి సెల్వకుమార్, నటుడు వేదభాస్కర్, సంజయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.






# మిల్కీ..'బబ్లీ బౌన్సర్'గా...

పాన్ ఇండియా హీరోయిన్ తమన్నా నటిస్తున్న తాజా చిత్రం 'బబ్లీ బౌన్సర్'.. ఈచిత్రంలో తమన్నా లేడీ బౌన్సర్‌గా కన్పించనుంది.. ఈచిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శకుడు మధుర్ భండార్కర్ దర్శకత్వం వహించారు. నటి తమన్నా భాటియాను మునుపెన్నడూ చూడని విధంగా ఈచిత్రంలో చూపిస్తున్నారు దర్శకుడు.. ఈచిత్రాన్ని స్టార్ స్టూడియోస్ , జంగిలీ పిక్చర్స్ నిర్మిస్తున్నాయి.. తాజాగా బబ్లీబౌన్సర్ చిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈ ట్రైలర్‌లో ఫుల్ ఎనర్జిటిక్ రోల్‌లో తమన్నాను చూడవచ్చు.. దర్శకుడు దృష్టిలో. తన ఐకానిక్ ఆన్‌స్క్రీన్ పాత్రలకు పేరుగాంచిన బబ్లీ బౌన్సర్ ఒక సంతోషకరమైన సరదా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇందులో ప్రముఖ యూత్ ఐకాన్, పాన్ ఇండియా నటి తమన్నా లేడీ బౌన్సర్‌గా నటించారు. ఈచిత్రం ఈనెల 23న డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల కాబోతోంది.

# క్రైమ్, లవ్‌స్టోరీ 'నీకై నేను'

ఎన్‌జిఎస్‌పి క్రియేషన్స్ పతాకంపై శ్రీజిత్‌రెడ్డి , క్రిష్ కురుప్, అజయ్, రాజీవ్ కనకాల నటీనటులుగా కృష్ణకుమార్ అసూరి దర్శకత్వంలో నాగిరెడ్డి తారక ప్రభు, ఏ.హనీఫ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'నీకై నేను'.. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలు హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగాయి.. ముఖ్యఅతిథులుగా ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, హీరో,హీరోయిన్లపై తొలి షాట్‌కు క్లాప్ ఇచ్చారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఎస్.గోపాల్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, నేను ప్రిపేర్ చేసుకున్న కథను నిర్మాతలకు చెప్పగానే వారికి నచ్చి ఈ సినిమా చేయటాఇని ముందుకు వచ్చారన్నారు.. ఇక కథ విషయానికొస్తే ఇంటర్నేషనల్ బార్డర్ దగ్గరలో ఉండే ఘాట్ రోడ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న క్రైమ్, లవ్‌స్టోరీ అన్నారు. సింగిల్ షెడ్యూల్‌లో పూర్తిచేసి డిసెంబర్‌లో రిలీజ్ చేయటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఇలాంటి మంచి సినిమా చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు ధన్యవాదాలు అని తెలిపారు. నిర్మాత నాగిరెడ్డి తారక ప్రభు మాట్లాడుతూ, బిజినెస్‌లో ఉన్న తనకు సినిమా నిర్మాణం పట్ల ఇంట్రెస్ట్ ఉంద న్నారు. మంచి సినిమా తీద్దాం అనుకున్న టైంలో ఘాట్ రోడ్ నేపథ్యంలో క్రైమ్,లవ్‌స్టోరీని దర్శకుడు చెప్పగానే వెంటనే స్టార్ట్‌చేశామన్నారు. ఈనెల 15 నుంచి మునార్‌లో రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందన్నారు. మంచి నటీనటులు, సాంకేతిక బృందం లభించినట్టు తెలిపారు. హీరోయిన్ క్రిష కురుప్, హీరో శ్రీ జిత్ వడ్డి మాట్లాడారు.




# సంతోష్ శోభన్, ఫరియా జంటగా...




వినోదంతో కూడిన వైవిధ్యమైన చిత్రాలు రూపొందిస్తూ, విలక్షణమైన కథాంశాలను ఎంచుకుంటూ తనకంటూ ఒక మార్క్‌ను సంపాదించుకున్నారు దర్శకుడు మేర్లపాక గాంధీ.. తన సినిమాలన్నింటిలో వినోదం ప్రధానంగా ఉండేలా చూసుకున్నారు. ప్రస్తుతం ఆయన కొన్ని సూపర్‌హిట్‌లను సాధించి తనకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సంతోష్ శోభన్‌తో ఒక సినిమా చేస్తున్నారు. సంతోష్ హీరోగా నటించిన సూపర్‌హిట్ ఏక్ మినీ కథ కు మేర్లపాక గాంధీ కథ, స్క్రీన్‌ప్లే అందించినందుకు వీరి క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది.. యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న లవ్ అండ్ ఎంటర్‌టైనర్‌లో సంతోష్ శోభన్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటిస్తోంది.. వెంకట్ బోయనపల్లికి చెందిన నిహారిక ఎంటర్‌టైన్ మెంట్స్ తో కలిసి అముక్త క్రియేషన్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. ఈసినిమా షూటింగ్ చివరి దశలో ఉంది.. తాజాగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈసినిమా టైటిల్‌ను కూడ ప్రకటించారు. ఈచిత్రానికి 'లైక్ షేర్ సబ్‌స్క్రైబ్' అనే క్రేజీ టైటిల్ పెట్టారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. కథ చాలా విలక్షణమైనది తెలుస్తోంది. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నారు.

# బీజీఎం ఓఎస్టీ మ్యూజిక్‌కు విశేష స్పందన

'కింగ్' అక్కినేని నాగార్జునతో ప్రముఖ టాలెంటెడ్ దర్శకుడు ప్రవీణ్ సత్తారు తెరకెక్కించిన లేటెస్ట్ థ్రిల్లింగ్ యాక్షన్ మూవీ ' ది ఘోస్ట్'.. నాగార్జుకు జోడీగా సోనాల్ చౌహాన్ నటిస్తోంది.. ఈమూవీని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్లు కలిసి నిర్మిస్తుననఆనయి. ఇటీవల రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మూవీలో నాగార్జున స్పెషల్‌గా జపాన్‌కు చెందిన ఒక సాంప్ర దాయ లోహం తమహగనే తో తయారు చేయబడ్డ పవర్‌ఫుల్ కత్తిని కలిగి ఉండటం దాంతో విలన్స్‌ను వేటాడటం జరుగుతుంది. కాగా దాన్ని ఏవిధంగా సినిమాలో హీరో నాగార్జున సిద్ధంచేశారు. అనే దానిపై ఆసక్తి రేకెత్తించే చిన్న వీడియో టీజర్ ఇటీవల విడుదలైంది.. ఈ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. కాగా ఆ బీజీఎం ఓఎస్టీని సోమవారం రాత్రి యూట్యూబ్ మ్యూజిక్ సహా పలు ఆడియో ప్లాట్‌ఫామ్స్‌లో అఫీషియల్‌గా రిలీజ్ చేశారు.. ప్రస్తుతం ఈ ఓఎస్టీ మ్యూజిక్ అందరి నుంచి మంచి స్పందనతో దూసుకెళు తోంది.. సెప్టెంబర్ 30న విడుదల కాబోతోంది.





# కిచ్చా సుదీప్ 'కే3 కోటికొక్కడు'

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ హీరోగా శివ కార్తిక్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కే3 కోటికొక్కడు'.. గుడ్ సినిమా గ్రూప్ బ్యానర్‌పై శ్రేయాస్ శ్రీనివాస్, దేవేంద్ర డీకే సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రం ఇప్పటికే కన్నడలో విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది.. దాదాపు రూ.60 కోట్ల పైన వసూళ్లు సాధించింది. సుదీప్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా రికార్డు సృష్టించిన ఈచిత్రాన్ని తెలుగులో కూడ భారీగా విడుదల చేస్తున్నారు. మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రాన్ని ఈనెల 16న విడుదల చేస్తున్నట్టు నిర్మాత శ్రేయాస్ శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా నిర్మాతలు శ్రేయాస్ శ్రీనివాస్, సాయికృష్ణ విలేకరులతో మాట్లాడారు. కన్నడలో విజయవంతమైన కోటిగొబ్బ 3కి తెలుగు డబ్బింగ్ కే3 కోటికొక్కడు అని తెలిపారు. కిచ్చా సుదీప్, మడోన్నా సెబాస్టియన్, శ్రద్ధాదాస్, ఆషిక రంగనాథ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారని, నూతన దర్శకుడు శివ కార్తీక్ దర్శకత్వం వహించారని అన్నారు. గత ఏడాది అక్టోబర్ 21న కన్నడలో విడుదలై సినిమా పెద్ద విజయం సాధించిందని అన్నారు. సెప్టెంబర్ 16న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. తెలుగు చిత్ర పరిశ్రమలో తనను సపోర్ట్ చేస్తున్న అతిరథ మహారథులు ఈసినిమాను విడుదలచేస్తున్నారు.. కే3 కోటికొక్కడు పక్కా కమర్షియల్ మూవీ అన్నారు.. సుదీప్‌గారు యాక్షన్, కామెడీ ఇలా అన్ని రకాల ఎమోషన్స్ పండిస్తారని, షూటింగ్70 శాతం విదేశాల్లో జరిగిందన్నారు. ప్రేక్షకులకు ఈచిత్రం కనులపండువగా ఉంటుందన్నారు. మా ప్రొడక్షన్‌లో కొత్తసినిమాలుగా గోదారి కథలు అని ఒక సినిమా చేస్తున్నామని, మొత్తం 5 భిన్నమైన కథలు ఒక సినిమాగా వస్తున్నాయన్నారు..ఇండియన్ స్క్రీన్‌పై మొదటి ప్రయోగం ఇదే అన్నారు. అక్టోబర్ నుంచి షూటింగ్ ఉంటుందని, మురళి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారని అన్నారు.. కళ్యాణ్‌మాలిక్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ పరిస్థితుల్లో మార్పుల వచ్చాయన్నారు..





# జీవులకు ప్రాణం పోస్తూ అంతర్జాతీయ స్థాయికి..



అందమైన వర్ణాల్లో ఆకట్టుకునే పక్షులు.. బెదురు కళ్లతో చూసే హరిణాలు.. చూడగానే భలే ఉన్నాయే అనిపించినా, అవి ప్రాణం లేని జీవులని తాకితే కాని తెలియదు. టాక్సీడెర్మీ అనే కళతో చనిపోయిన జీవులకు ప్రాణం పోస్తూ అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది 32 ఏళ్ల దివ్య..

చనిపోయిన జంతువులు, పక్షులకు పూర్వపు ఆకృతినిచ్చి అచ్చంగా అవి బతికున్నట్టుగా తీర్చిదిద్దే కళ్లే టాక్సీడెర్మీ. సైన్స్‌పై పట్టుండి.. శిల్పకళ తెలిసిన వారికి మాత్రమే అబ్బే ఈ 'సై-ఆర్ట్'లో ఆరితేరిన నిపుణులు ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువమంది. వారిలో దివ్య ఆనంతరామన్ ఒకరు. అత్యుత్తమ టాక్సీడెర్మీ కళాకారిణిగా పురస్కారాన్ని అందుకున్న దివ్య ఈ రంగంలోకి రావడం కూడా చిత్రంగానే జరిగింది. న్యూయార్క్‌లో స్థిరపడ్డ తమిళ అమ్మాయి తను. 'అమ్మ బయాలజీ టీచర్. తన ల్యాబ్‌లో.. జార్లలో పెట్టిన జంతువుల కళేబరాలను చూసీ,చూసీ అవంటే భయం పోయింది. ప్రకృతిని దగ్గరగా చూస్తున్నా అనుకొనేదాన్ని. అప్పుడు నాకు ఐదారేళ్లు ఉంటాయి. ఇంట్లో బలి చచ్చిపడి ఉంది. దాన్ని నాకు ఇష్టమైన సముద్ర రాళ్లు దాచుకొనే పెట్టెలో పెట్టా. రెండ్రోజులకి ఆ పెట్టె నుంచి దుర్వాసన. అదే నా మొదటి వైఫల్యం. అమ్మకి తెలిసి.. వాటిని దాచిపెట్టడానికి వేరే పద్ధతి ఉంటుంద'ని చెప్పింది. ఆ తర్వాత రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన జంతువులని ఇంటికి తేవడం మొదలుపెట్టా. 'ఇప్పుడు కాదు.. దీనికో కోర్సు ఉంది. పెద్దయ్యాక అది చదివి అప్పుడు దాచిపెడుదువు' అంది అమ్మ. నిజానికి దీనకంటూ కోర్సుల్లేవు అప్పటికి. దాంతో.. ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులో చేరి షూ డిజైనర్‌గా స్థిరపడ్డా. ఖాళీ సమయాల్లో టాక్సీ డెర్మిస్టుల దగ్గర ఈ పని నేర్చుకున్నా. నాకు పట్టు వచ్చాక ఫ్యాషన్ డిజైనింగ్‌ని వదిలేసి, ఈ రంగంలోకి మారా' అంటుంది దివ్య.



**భవిష్యత్ తరాలకోసం..** టాక్సీడెర్మీ అంటే గ్రీక్‌లో చర్మాన్ని ఒక క్రమపద్ధతిలో అమర్చడం అనే అర్థం వస్తుంది. చనిపోయిన పక్షులు, పాలిచ్చే జంతువులు, ఎలుకలు వంటి వాటిని తీసుకుని కొన్ని నైపుణ్యాలతో వాటికి జీవకళ తీసుకొస్తారు. ఇది చాలా ఓపికతో కూడిన వ్యవహారం. గోతమ్ టాక్సీడెర్మీ అనే సంస్థను స్థాపించి వివిధ సంస్థలకు సేవలు అందిస్తోంది దివ్య. 'విద్యాసంస్థలు, మ్యూజియాలు, గ్యాలరీలు.. జంతువులపై ఆసక్తి ఉండి వాటి గురించి తెలుసుకోవాలి. అనుకొనే వారికి, సెలబ్రిటీలకు మా సేవలు ఉపయోగపడతాయి. అలాగే భవిష్యత్ తరాలకి ప్రకృతిలోని అనేక జీవుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకొనే అవకాశం ఈ కళ కల్పిస్తుంది. జంతు కళేబరాన్ని సేకరించి.. దాన్ని శుభ్రపరచాలి. ఒక్కో చర్మానికి ఒక్కో రకం రసాయనం వాడాలి. ఆకృతిలో తేడా రాకుండా మధ్యలో దూదిలేదా ఇతర మెటీరియల్‌ని వాడతాం. అచ్చంగా వాటి ఆకృతి రావాల్సిందే. ఎందుకంటే వాటిని అధ్యయనం కోసం తయారు చేస్తున్నాం కాబట్టి. దీనికి కళాకారులకుండే సృజనాత్మకత కూడా కావాలి. జీవుల అందం ఏ మాత్రం తగ్గకుండా ఉండేందుకు చెక్క, యాక్రిలిక్ పెయింట్స్, వ్యాక్స్, సిలికాన్, ఎపాక్సీ, ఎయిర్ డ్రైయింగ్‌క్లే వంటివి వాడి సహజ అందాన్ని తీసుకొస్తాం. నలభై సంవత్సరాలుగా దాచిపెట్టి కళేబరాలకు కూడా చక్కటి ఆకృతి తీసుకొచ్చి మ్యూజియాల్లో పెడతాం. అయితే ఇందుకోసం ఏ జంతువులని పడితే వాటిని తీసుకోకూడదు. స్థానిక చట్టాలని గౌరవించాలి అలనే దివ్య ఎన్నో రకాల జంతువులకు ప్రాణం పోసినా ఫ్లెమింగోలు, హమ్మింగ్‌బర్డ్ వంటివి చేసినప్పుడు చాలా సంతృప్తి చెందానంటోంది. తను రాణించడమే కాకుండా ప్రఖ్యాత మార్బిడ్ అనాటమీ మ్యూజియమ్‌లో బోధకురాలిగా చేరి ఎంతో మందికి శిక్షణ ఇస్తోంది. తీరిక సమయాల్లో వర్క్‌షాపులూ నిర్వహిస్తోంది. తన నైపుణ్యాలను గుర్తించిన 'ఇంగ్లాండ్ అసోసియేషన్ ఆఫ్ టాక్సీ డెర్మిస్ట్' బెస్ట్ టాక్సీ డెర్మిస్ట్ అవార్డుతో గౌరవించింది. ❑



# వంట నూనెలతో జాగ్రత్త



వంటకానికి మంచి రుచి కావాలంటే గిన్నెలో ఆయిల్ పడాల్సిందే. అయితే నూనెను ఎలా పడితే అలా నీళ్లలా వాడితే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. మనం వినియోగించే అన్ని రకాల నూనెల్లోనూ ఎసెన్షియల్ ఫ్యాట్స్ ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వుల శాతం పెరిగిపో తుంది. ఇవి ధమనుల్లోని రక్త ప్రవా హానికి అడ్డుపడతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్, గుండెపోటు, బ్రెస్ట్, ఒవేరియన్ క్యాన్సర్, దయాబె టిస్, హైపర్‌టెన్షన్, ఊబకాయం, కీళ్ల నొప్పులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.

నూనెను తగ్గిద్దామిలా ..◆ వేపుళ్ల బదులు తాలింపు, బేకింగ్, గ్రిల్లింగ్, స్టీమింగ్‌కు ప్రాధాన్యమివ్వండి. దీంతో ఎ,డి,కె-విటమిన్లు శరీరానికి పుష్కలంగా అందుతాయి.

◆ ఫ్రైడ్ స్నాక్స్‌కి బదులు రోస్ట్ చేసిన, లేదా స్టీమ్ చేసిన స్నాక్స్‌ను తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ◆ నూనెలు కాస్త తక్కువగా వాడేవారు. వంటలో పొరపాటున కాస్త ఎక్కువైతే తినడానికి ఇబ్బంది పడతారు. ఇలాంటప్పుడు నూనెను కొలత ప్రకారం వాడుకోవడమే అందుకు సరైన పరిష్కారం. ఇందులో భాగంగా డైరెక్ట్‌గా బాటిల్‌లో నుంచి నూనెను పోసే బదులు టీస్పూన్ లాంటి వాటితో ఆయిల్ వేయండి. అప్పుడు ఎంత నూనె వాడుతున్నారో మీకు తెలుస్తుంది. ◆ ఎల్లప్పుడూ ఒకే నూనెనుకాకుండా కాంబినేషన్ ఆయిల్స్‌ను వాడితే మంచిది. సన్‌ఫ్లవర్, రైస్ బ్రాన్, నువ్వులు, వేరుశెనగ, కొబ్బరి నూనెల్లో ఉండే మోనోశ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, పాలీ అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ మన బాడీకి చాలా అవసరం. మన శరీరం వాటిని స్వయంగా తయారుచేసుకోవలేదు. వంట నూనె ద్వారానే అవి శరీరానికి అందుతాయి. అందుకే వేరువేరు నూనెల్లిన కలిపి వాడుకోవడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి. ◆ అప్పడాలంటే అందరికీ ఇష్టమే. కానీ ఇవి వేయించాలంటే చాలా నూనె కావాలి. దీని కారణంగా అందులో ఉండే ఆరోగ్య ప్రయోజనాలన్నీ కూడా ఆవిరైపోతాయి. కాబట్టి అప్పడాలని సన్నటి మంటపైన కాల్చుకుంటే ఆయిల్ వాడాల్సిన అవసరమే ఉండదు. ◆ నూనె వినియోగానికి సంబంధించి నెలకు ఎంత వాడుతున్నామో ఒక లెక్క వేసి చూసుకోండి. అప్పుడు మీకు కూడా ఒక అగాహన వస్తుంది. దీన్ని బట్టి అవసరం అనుకుంటే ఈ టిప్స్ ద్వారా నూనె వాడకాన్ని తగ్గించవచ్చు.

**ఇవి కూడా పాటించండి ....** ◆ వంట నూనెను ఎక్కువ సేపు వేడి చేస్తే అందులో ఉండే విటమిన్లు శరీరానికి అందవు. అంతేకాదు. ఏ నూనెనైనా నాలుగుసార్ల కంటే ఎక్కువ మేడిచేసి వాడకూడదు. ◆ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇప్పటికే వాడిన నూనెతో తాజా నూనెను కలపకండి. ◆ నూనెను వేడి చేసినప్పుడు వాటి టెంపరేచర్ కూడా మారుతుంది. ఏ టెంపరేచర్ వద్ద నూనె పొగ రావడం మొదలు పెడుతుందో దానిని 'స్మోకింగ్ పాయింట్' అంటారు. దీనిపై కొంచెమైనా అవగాహన కలిగి ఉండాలి. ◆ ఒకసారి వాడిన నూనెను మరోసారి వాడే ముందు పాత్రలో అడుగున ఉన్న ఆయిల్‌ను వదిలేస్తే మంచిది లేదంటే వడగట్టుకుని వాడాలి. ◆ వంట నూనెపై సూర్యరశ్మి పడకుండా చూడాలి. నేరుగా ఎండ పడడం వల్ల నూనెలో కొన్ని రసాయనిక మార్పులు జరిగే అవకాశం ఉంది◆ వేపుళ్లకి వాడిన నూనెని మళ్లీ వేయించడానికి ఉపయో గించకండి. ఇందువల్ల శరీరంలోకి ట్యాక్సిన్స్ చేరే ప్రమాదం ఉంది. ◆ వంట నూనె కొనే ముందు అందులో ఉన్న కొవ్వు శాతం చూసి మరీ కొనాలి. వంట కు వాడే నూనెలో 8 నుంచి 10 శాతం శ్యాచురేటెడ్ కొవ్వు ఉండాలి. అంతకన్నా ఎక్కువ ఉంటే ఆరోగ్యానికి ప్రమాదకరం. ❑

# షాంపూ వాడుతున్నారా..

షాంపూతో తలస్నానం చేసేసి, కండిషనర్ పెట్టేస్తే.. హమ్మయ్య..జుట్టు శుభ్రపడిపోయిందని భావిస్తుంటారు చాలామంది. కానీ వాటివల్ల ఉపయోగమేమీ ఉండదని



నిపుణులు చెబుతున్నారు. మరెలా? ఏం చేయాలంటారు? అనేగా.. అయితే ఇవిగో మీ కోసమే ఈ చిట్కాలు...

**చుండ్రు మాయం...**

గుడ్డులోని పచ్చసొనకు కొద్దిగా కొబ్బరి పాలు, విటమిన్ 'ఇ' నూనెను కలిపి తలంతా పట్టించండి. అలా గంటసేపు ఉంచుకుని, ఆరాక తలస్నానం చేయాలి. ఈ మిశ్రమం తలలోని చుండ్రును పోగొడుతుంది.

**జుటు రాలదు...** రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో తేనె, తగినంత నీరు కలిపి.. మరీ చిక్కగా లేదా పల్చగా కాకుండా మధ్యస్థంగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పూర్తిగా పట్టించాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులాగా మెరవడమే కాదు. పెరుగుతుంది.

**పెరుగుదల మొదలిలా....**

జుట్టు పోషణకు అరటి పండు చక్కటి పరిష్కారం. ఈ పండు గుజ్జుకు కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించాలి. దీన్ని 45 నిమిషాల వరకు ఉంచి, తలస్నానం చేయాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే చిట్టిన వెంట్రుకలు తిరిగి 'మామూలు స్థితి లోకి

రాలదుకూడా.

# మేకప్ మెరుపులు..

వివాహ వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించాలంటే.. ముఖానికి కాస్త మెరుగులద్దాల్సిందే. అందుకోసమే ఈ సింపుల్ మేకప్ టిప్స్.

◗ ప్రత్యేక సందర్భాల్లో కళ్లను మెరిపించాలనుకున్నప్పుడు కేవలం మస్కారా వేసుకుంటే సరిపోదు. పసిడి రంగుతో కళ్లను తీర్చిదిద్దాల్సిందే. అలంకరణ పరిభాషలో దీన్నే స్మోకీ ఐస్ అంటారు. మన భారతీయుల చర్మతత్వానికి ఈ పసిడిరంగుతో చేసే అలంకరణ చక్కగా నప్పుతుంది.



◗ ముందుగా కళ్ల అడుగున కన్సీలర్ రాసుకోవాలి. దీనివల్ల నల్లని వలయాలు కనిపించకుండా ఉంటాయి. ఆపై ప్రైమర్ రాసి.. ఐషాడో వేస్తే ఎక్కువ సేపు కళ్లు తాజాగా ఉంటాయి. ◗ కొన్ని రకాల ఐషాడోలు అంటే గ్రే, ముదురు రంగులు కళ్లని అలసిపోయినట్టు కనిపించేలా చేస్తాయి. దాంతో వయసు మరీ ఎక్కువగా కనిపిస్తుంది. బదులుగా లేత రంగులు వేస్తే చిన్నవయసువారిలా కనిపిస్తారు. ◗ద్రవరూపంలో ఉన్న లైనర్ కన్నా జెల్ రకాన్ని వాడితే మంచిది.

మస్కారాని కూడా ఎంత తక్కువ వేసుకుంటే అంత బాగుంటుంది. కనురెప్పల పైభాగంలో ఏ మస్కారాని వేయాలి తప్పించి.. అడుగున భాగంలో కాదు. ముఖంపై ముడతలని దాచిపెట్టేందుకు షిమ్మర్‌ని వాడుతుంటారు. కానీ దానివల్ల అవి మరింత స్పష్టంగా కనిపి స్తాయి. బదులుగా మ్యాటీ పౌడర్ వాడితే. అలంకరణ సహజంగా కనిసి స్తుంది. ◗ ద్రవరూపంలో ఉన్న లైనర్ కన్నా జెల్ రకాన్ని వాడితే మంచిది. మస్కారాని కూడా ఎంత తక్కువ వేసుకుంటే అంత బాగుంటుంది. కనురెప్పల పైభాగం లోనే మస్కారాని వేయాలి తప్పించి. అడుగున భాగంలో కాదు. ◗ ముఖం పై ముడతలని దాచిపెట్టేందుకు షిమ్మర్‌ని వాడుతుంటారు.కానీ దానివల్ల అవి మరింత స్పష్టంగా కనిపి స్తాయి. బదులుగా మ్యాటీ పౌడర్ వాడితే. అలంకరణ సహజంగా కనిపిస్తుంది. ❑

# జొన్నల్లో ప్రోటీన్లు ఎక్కువే..



ఇటీవల రాత్రిపూట చాలామంది రోటీలు తింటుండటం చూస్తూనే ఉన్నాం. మరికొందరు గోధుమరొట్టెలకు బదులు కాస్తంత మార్పు అంటూ జొన్నరొట్టెలు తింటున్నారు. తక్కువ వర్షపాతంలో కూడా జొన్నలు తేలిగ్గా పండుతాయి. కాబట్టి వర్షపాతం అంతగా లేనిచోట కూడా జొన్నలను విస్తృతంగా సాగుచేస్తుంటారు. అందుకే చాలా సంస్కృతుల్లో జొన్నన్నం, జొన్నరొట్టెలూ నిత్య ఆహారంగా ఉన్నాయి. మనం రెండు మూడు తరాల కింద వరి ఆహారానికి మారకముందు జొన్న అన్నం, జొన్నరొట్టెలు తినడమే పరిపాటి.

జొన్నల్లో ప్రోటీన్లు ఎక్కువే. అందుకేజొన్న రొట్టెల్ని బలవర్థక ఆహారంగా పరిగణిస్తుంటారు. వీటిల్లో ఐరన్, క్యాల్షియమ్, పొటాషియమ్, ఫాస్పరస్ వంటి పోషకాలు ఎక్కువ. థయామిన్, రైటోఫ్లేవిన్ వంటి బీకాంప్లెక్స్‌కు సంబంధించిన విటమిన్లు ఎక్కువ. జొన్నల్లో ఉండే ఫీనాలిక్ యాసిడ్స్, ట్యానిన్స్ చయాంథోసయనిన్ వంటి పోషకాలు అనేక రకాల క్యాన్సర్లను నివారిస్తాయి. అన్నిటికంటే ప్రధానమైన అంశం.. జొన్న తినేవారికి స్థూల కాయం వచ్చే అవకాశాలు దాదాపు లేట్టే. అందువల్ల ఊబకాయం (ఒబేసిటీ) ద్వారా వచ్చే ఎన్నో అనర్థాలను నివారిం చినట్లు అవుతుంది. గుండె ఆరో గ్యానికీ జొన్న ఎంతో మేలు చేస్తుంది. ఇందులోని పీచుపదార్థాలు జీర్ణవ్యవస్థకు వచ్చే ఎన్నో రకాల సమస్యలను నివారిస్తాయి. మలబద్ధకం సమస్నఉ స్వాభవికంగా అధిగమించవచ్చు. యాంటీ ఆక్సిడెంట్స్ కూడా ఎక్కువగా ఉండటం వల్ల చాలా కాలంపాట యౌవనంగా కనిపించడం సాధ్యమవుతుంది. గ్లూటెన్ కారణంగా గోధుమ వల్ల అలర్జీ ఉన్నవారికి ఇది ఒక ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. ❑

**చెలి చిట్కా**

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# హనుమ జన్మ సందేశం

**ఆధ్యాత్మికం**

త్రిపురాసుర సంహారంలో విష్ణువు సహకారం అందుకున్న పరమశివుడు కృజ్ఞుడై హనుమంతుడిగా అవతరించి, రావణ సంహారంలో విష్ణు అవతారమైన శ్రీరాముడికి సహకరించాడని పరాశర సంహిత చెబుతోంది. ఒకరి నుంచి ఉపకారం పొందిన వారెవరైనా కృజ్ఞతతో మెలగాలన్నదే హనుమ జన్మలోని సందేశం. వాల్మీకి రామాయణం ప్రకారం పుంజికస్థల అనే అప్సరస బృహస్పతి శాపం వల్ల భూలోకంలో వానర ప్రభువైన కుంజరునికి అంజనాదేవి పేరుతో కుమార్తెగా జన్మించింది. వానర రాజు కేసరి భార్య అయింది. హనుమంతుని జన్మ రామేశ్వరులను అను



సంధానించింది కనుక రామేశ్వరం వద్ద రామ సేతు నిర్మాణానికి కూడా హేతువైంది. హనుమ అసలు పేరు సుందరుడు కనుకే వాల్మీకి సీతాన్వేషణ కాండకు సుందర కాండమని పేరు పెట్టారు. ❑


# 'మెడిటరేనియన్' బెస్ట్ డైట్

నవతరం జీవనశైలికి తగ్గట్టుగా వారి ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయి. ఆర్యోగ్యం మీద స్పృహ పెరుగుతున్న కొద్దీ కొత్త కొత్త డైట్ ప్లాన్స్ మెనూలో చేరుతున్నాయి. కీటో వెగానిజం.. ఇలా అనేకానేక డైట్‌ప్లాన్స్ పాటిస్తున్నారు.అయితే వీన్నింటికన్నా మధ్యధరా ప్రాంతంలో తీసుకునే' మెడిటేరినియన్' డైట్ చాలా మంచి దంటున్నారు పరిశోధకులు. ప్రాసెస్ట్ ఫుడ్ లేకుండా.. చేపలు, తృణధాన్యాలతో ఆరోగ్యకరమైన ఫ్యాట్స్‌ను అందించే 'మెడిటేరనియన్' డైట్2020లో మంచిదని ఆహార నిపుణులు పరిశోధనలో తేలింది. ప్రముఖ న్యూట్రిషనిస్టు మధుమేహ నిపుణుల నేతృత్వంలో ఇటీవల ఒక అంతర్జాతీయ సంస్థ చేసిన సర్వేలో ఈ డైట్ వరుసగా మూడోసారి అగ్రస్థానంలో నిలవడం విశేషం. ఈ విషయాన్ని ఒక అతర్జాతీయ నివేదికలో పేర్కొ న్నారు. మెడిటేరనియన్ డైట్ ఫాలో అవ్వడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చన్నారు.

**డైట్‌లో ఏముంటుంది? ...** మధ్యధరా సముద్ర తీర ప్రాంతాల నుంచి ఈ డైట్ కాన్సెప్ట్ వెలుగుచూసింది. మధ్యధరా ప్రాంతాల్లో ఎక్కువగా నట్స్ పండిస్తారు. వీటిని ఎక్కువగా తినడం వల్లే ఈ ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండటమేగాక వారి జీవనకాలం ఎక్కువగా ఉంటోందని పరిశోదనలో తేలింది. 'మెడిటేరనియన్' డైట్ అనేది సాంప్రదాయక వంటకాలతో కూడుకుని ఉంటుంది. ఇందులో ఎక్కువగా సీఫుడ్ అంటే చేపల వంటివి.తాజా ఉత్పత్తులు, తృణధాన్యలతో పాటు తాజా కూర గాయలు. పండ్లు ఉంటాయి. ఈ డైట్ భాగంగా ప్రతీ రోజూ కూరగాయలు. పండ్లు, తృణధాన్యాలు తీసుకోవాలి. వారాంతంలో మాత్రమే నాన్‌వెజ్ (చేపలు, కోడి మాంసం, గుడ్లు) తీసుకోవాలి. డెయిరీ ఉత్పత్తులను తగ్గించాలి. రెడ్‌మీట్, చక్కెర విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలి. ఈ డైట్ తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్లు. ఫైబర్ సరైన మోతాదులో లభిస్తాయి. మొక్క ఆధారిత (కూరగాయలు) ఆహారంలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది కాబట్టి పలు కేన్సర్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ డైట్‌ను ఫాలో అవ్వడం వల్ల గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండొచ్చంటున్నారు పరిశోధకులు. ❑



# పనీర్ గ్రేవీ



**కావలసినవి:** పనీర్- రెండొందల గ్రా. ఉల్లిపాయలు, టమాటాలు-నాలుగు చొప్పునఅల్లం, వెల్లుల్లి ముద్ద -చెంచావేరుశనగలు-మూడు చెంచాలు(వేయించి పొడి చేయాలి)పచ్చిమిర్చి ముక్కలు-చెంచాజీలకర్ర, ధనియాలపొడి-చెంచా చొప్పునకొబ్బరిపాలు-కప్పు ఉప్పు, కారం- రుచికితగినంత పసుపు-చిటికెడునూనె-మూడు చెంచాలుకొత్తిమీర తరుగు-కొద్దిగా

**తయారుచేసే విధానం:** రెండు ఉల్లిపాయల్ని తరిగి మిక్సీలో మెత్తగా చేయాలి. మిగతా రెండింటినీ సన్నగా తరగాలి. టమాటాలను కడిగి ప్యూరీ తయారుచేయాలి. ఇప్పుడు మందపాటి అడుగున్న పాత్రలో నీళ్లు పోసి పొయ్యిమీద పెట్టాలి. అందులో ఉప్పు, పనీర్‌ముక్కలు వేసి ఉడికించాలి. చల్లారాక నీళ్లు వంపి పక్కనపెట్టాలి. బాణలిలో నూనె వేడిచేసి జీలకర్ర ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. ఆ తరువాత ఉల్లిపాయ, అల్లంవెల్లుల్లి మిశ్రమం చేర్చాలి. రెండు నిమిషాలయ్యాక టమాట గుజ్జు కలపాలి. నూనె పైకి తేలాక ధనియాలపొడి, శనగపొడి, కొబ్బరిపాలు, పచ్చిమిర్చి ముక్కలు, అరకప్పు నీళ్లు వేసి మూతపెట్టాలి. గ్రేవీ తయారయ్యాక ఉడికించిన పనీర్ ముక్కలు వేయాలి. ఐదునిమిషాలయ్యాక కొత్తిమీర చల్లి దించేస్తే సరిపోతుంది. ❑

# చాహల్, పంత్‌లపై వేటు తప్పదా?



**దుబాయ్:** ఆసియాకప్‌ను ఎనిమిదోసారి ముద్దాడాలన్న లక్ష్యంతో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో ప్రవేశించిన భారత్‌కు ఆదివారం పాక్‌జట్టుతోజరిగిన మ్యాచ్ మంచి గుణపాఠం అయింది. సూపర్ ఫోర్‌లోభాగంగా పాకిస్థాన్‌తోజరిగినపోరులో భారత్ ఐదువికెట్లతేడాతో ఓడిపోయింది. పేలవమైన బౌలింగ్, పీల్డింగ్ భారత్ విజయాన్ని దూరం చేసాయి. ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారత్ తన తదుపరి రెండుమ్యాచ్‌ల్లోను విజయాలు సాధించాల్సి ఉంది. ఈ క్రమంలో

## నేడు శ్రీలంకతో భారత్ అమీతుమీ

దుబాయ్ వేదికగా మంగళవారం శ్రీలంకతో భారత్ తాడోపేడో తేల్చుకోనుంది. ఆప్ఘనిస్తాన్‌పై విజయంతో శ్రీలంక సూపర్‌నాలుగు పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది. భారత్‌ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే భారత్ ఈమ్యాచ్‌లో తప్పక నెగాల్సి నపరిస్థితులున్నాయి. పాక్‌తోజరిగిన మ్యాచ్‌లో ఘోరంగా విఫలం అయిన రిషబ్‌పంత్, యుజువేంద్రచాహల్‌లను పక్కనపెట్టే అవకాశంఉంది. వీరిస్థానాల్లో దినేశ్ కార్తీక్, అక్షర్‌పటేల్‌లను బరిలోకిదింపే ఛాన్స్ లేకపోలేదు. పటేల్‌స్థానంలో రవిచంద్రన్ అశ్విన్‌ను కూడా దించవచ్చు. అశ్విన్‌ను తీసుకుంటే మాత్రం భారత్ బ్యాటింగ్‌లో ఎడమచేతి బ్యాటర్ ఉండడు. దాంతో చాహల్‌స్థానంలో అశ్విన్‌కంటేకూడా అక్షర్ పటేల్‌ను తీసుకునే అవకాశంఉంది. ఇక ఓపెనర్లు రాహుల్ రోహిత్‌లు ఫామ్‌లోకి రావడం కోహ్లీ నిలకడ చూపిస్తుండటం భారత్‌కు కలిసొచ్చే అంశాలు. అదే సమయంలో శ్రీలంకను తక్కువగా అంచనావేయడానికి వీలులేదు. టోర్నీని దారుణంగా ప్రారంభించినా జట్టు తర్వాతపుంజుకుంది. టీమ్‌లో ఆల్‌రౌండర్లు ఉండటం ఆజట్టుకు కలిసొచ్చే అంశం. 8వ వరుసవరకూ బ్యాటింగ్‌చేసే సత్తా ఉంది. అదే ఆజట్టుకు బలం. ఓపెనర్లు నిసంక, కుశాల్ మెండిస్‌లు ఫామ్‌లోఉన్నారు. మిడిలార్డర్‌లో అసలంక మాత్రమే పరుగులకోసం ఇబ్బందిపడుతున్నాడు. గుణతిలక, కెప్టెన్ షనక, రాజపక్స ఇలా అందరూ తమదైన రోజున ఎంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించగలరు. ఆల్‌రౌండర్లుహసరంగ, కరుణరత్నే ఇటు బౌలింగ్ అటు బ్యాటింగ్‌లతో కీలకంగా ఉంటారు. వీరిప్రధాన సమస్య అనుభవ లేమి. భారత్ ఎట్టిపరిస్థితుల్లోను శ్రీలంకను తక్కువ అంచనా వేయడానికివీలులేదు. టి20ల్లో ఈరెండు జట్లు ఇప్పటివరకూ 25సార్లు పోటీపడ్డాయి. అందులో భారత్ 17సార్లు గెలిచింది. ఏడుసార్లు శ్రీలంక గెలిస్తే ఒక మ్యాచ్ రద్దయింది. ఇక మంగళవారం జరిగే మ్యాచ్‌లో టీమిండియాలో రోహిత్‌శర్మతోపాటు రాహుల్, కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, దీపక్‌హుడా, దినేశ్‌కార్తీక్, అక్షర్‌పటేల్/అశ్విన్, భువనేశ్వం కుమార్, రవిబిష్ణోయ్, అర్షదీప్‌సింగ్‌లుంటారు.

### తన వివాదాస్పద గురువుకు
## దాదా టీచర్స్‌డే విషెస్



**కోల్‌కత్తా:** టీమిండియా మాజీ కెప్టెన్‌ప్రస్తుత బిసిసిఐ బాస్ సౌరవ్ గంగూలీ టీచర్స్‌డే సంద ర్భంగా తన క్రికెట్ గురువులకు శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఇష్ట మైన గురువులు అంటే తనకు కోచ్‌లుగా పని చేసిన వారిని గుర్తుచేసు కుంటూ దాదా ఫేవరేట్ టీచర్ అనే విడియోను షేర్‌చేసాడు. టీచర్స్‌డే సందర్భంగా దాదా స్మరించుకున్నవారిలో ఆతని చిన్ననాటికోచ్ దివంగత దెబోమిత్రా, తన ఇష్టమైన కోచ్ జాన్‌రైట్, టీమిండియాను అత్యంత విజయవంతమైన కోచ్ గ్యారీ కిర్‌స్టన్, అలాగే టీమిండియా వివాదాస్పద కోచ్‌గ్రెగ్‌చాపెల్‌లకు టీచర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు.

గంగూలీ గుర్తుచేసుకున్న నలుగురు కోచ్‌ల్లో గ్రెగ్‌చాపెల్ పేరునుప్రస్తావించడం ఆసక్తికరంగా మారింది. చాపెల్ టీమిండియా కోచ్‌గాపనిచేస్తున్న కాలంలో దాదాను ఎంతో ఇబ్బందిపెట్టాడు. ఓదశలో కోచ్‌మాటలు విని దాదాను జట్టునుంచి కూడా తప్పించారు. చాపెల్‌కారణంగా టీమిండియాలో విభేదాలు రచ్చకెక్కాయి. ఆటగాళ్లు రెండుగ్రూపులుగా విడిపోయి గంగూలీ, చాపెల్‌గ్రూపులుగా మారారు. ఆటనుగాలికొదిలేసిన సందర్భాలున్నాయి. ఈనేపథ్యంలో గంగూలీ చాపెల్‌పేరును ప్రస్తావిస్తూ టీచర్స్‌డే విషెస్ చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## ద్రవిడ్ మేనేజ్‌మెంట్ వెరీపూర్
### పాక్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ఆగ్రహం

**దుబాయ్:** టీమిండియా మేనేజ్‌మెంట్‌పై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ద్రవిడ్ నేతృత్వంలోని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు జట్టు ఎంపిక కూడా చేతకావడంలేదని అసహనం వ్యక్తంచేసాడు. అసలు భారత్ తుది జట్టులో ఆడే ఆటగాళ్లపై తుదినిర్ణయం తీసుకోవాలని, భవిష్యత్తులో ఎలాంటి కాంబినేషన్‌ను కొనసాగించాలనుకుంటున్నారనే విషయం తెలియజేయాలన్నాడు. జట్టు ఎంపికలో ఇంత గందరగోళం ఏమిటని మండిపడ్డాడు. జట్టు ఎంపికలో రోహిత్‌సేన ఇంత గందరగోళానికి ఎందుకు గురవుతున్నదో అర్థం కావడంలేదని షోయబ్ పేర్కొన్నాడు. ముందుగా భారత్ తమ తుదిజట్టులో ఎవరిని ఆడించాలనుకుంటుందున్న అంశంపై స్పష్టంగా ఉండాలన్నాడు. భవిష్యత్తు ఆటగాడు ఎవరు రిషబ్‌పంత్, దినేశ్ కార్తీక్, దీపక్ హుడా, రవిబిష్ణోయ్‌లలో ఎవరిని కొనసాగించాలనుకుంటున్నారు ముందుగా తుదిజట్టును ఎంపికచేయండి ఎందుకంటే భారత్ జట్టు ఎంపిక గందరగోళంగా



ఉంది. అసలు టీమ్ మేనేజ్‌మెంట్ ఎందుకింత అయోమయంలో ఉందంటూ ప్రశ్నలు గుప్పించాడు. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో ఓడిన భారత్ ఫైనల్‌కు చేరాలంటే శ్రీలంక, ఆప్ఘనిస్తాన్‌లతో తప్పకుండా గెలవాలి. గెలవడమే కాకుండా మెరుగైన రన్‌రేట్ సాధించాలన్నది గుర్తుంచుకోవాలని అక్తర్ పేర్కొన్నాడు.



## పంత్, పాండ్యాలకు రోహిత్ క్లాస్

**దుబాయి:** ఆసియాకప్ 2022 సూపర్‌ఫోర్ దశ మ్యాచ్‌ల్లో ఆదివారం భారత్‌పాక్‌జట్లు మధ్యజరిగిన హోరాహోరీపోరులో టీమిండియా బౌలర్లుచేసిన తప్పిదాల కారణంగా పాక్‌కు విజయం లభించింది. గ్రూప్‌దశలో రోహిత్‌సేన చేతిలో ఎదురైన పరాభవానికి పాక్‌ప్రతీకారంతీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి పాక్ ఆహ్వానంతో తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కోహ్లీ 60 అర్ధసెంచరీతోరాణించడంతో నిర్ణీత ఏడు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేసింది. ఓపెనర్లు రోహిత్‌శర్మ 28, కెఎల్‌రాహుల్ 28పరుగులతో ఇన్నింగ్స్‌కు పటిష్టమైన పునాదివేసారు. అయితే మధ్యలో రిషబ్‌పంత్ 14 పరుగులుచేసాడు. హార్దిక్ పాండ్యా అనవసర తప్పిదాలకారనంగా భారత్ భారీ స్కోరుచేసే ఛాన్స్ చేజార్చుకుంది. పంత్ అనవసర రివర్స్ స్వీప్‌కు యత్నించి వికెట్‌ను సమర్పించుకోగా హార్దిక్ షార్ట్‌బంతిని సరిగ్గా ఆడలేక సులువైన క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. నిర్లక్ష్యపు షాట్ ఆడిన పంత్‌పై విరుచుకుపడిన రోహిత్ మ్యాచ్‌సందర్భంగా హార్దిక్‌తోనూ వాగ్వాదానికి దిగాడు. పంత్‌పై డ్రస్సింగ్‌రూమ్‌లో ఎగిరెగిరిపడిన రోహిత్ బ్యాటింగ్‌కు వెళ్లేముందు హార్దిక్‌తోనూ వాదించినట్లు లైవ్‌లోకనిపించింది. రోహిత్ వీరిద్దరిపై ఆగ్రహం వ్యక్తంచేసిన విడియోలు ప్రస్తుతం నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. పంత్ రోహిత్‌క్లాస్ పీకుతుంటే సంజాయిషీ చెప్పుకునే ప్రయత్నంచేయగా హార్దిక్‌మాత్రం రోహిత్‌కు ఎదురుసమాధానం చెపుతున్నట్లు విడియోలో కనిపించింది. నువ్వేంటి నాకుచెప్పేది అన్నట్లుగా హార్దిక్ హావభావాలున్నాయి. దీనితో వీరిద్దరిమధ్య ఏదోజరుగుతుందని నెటిజన్లు ట్వీట్లు పెంచారు. ఐపిఎల్‌లో హార్దిక్‌ముంబై ఇండియన్స్‌ని వదిలి వెళ్లడానికి కూడా రోహిత్ కారణమని పాండ్యా అభిమానులు అంటుంటారు. పాక్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలం అయిన హార్దిక్ బౌలింగ్‌లోనూ దారుణంగా నిరాశపరిచాడు. నాలుగు ఓవర్లలో ఒక వికెట్‌తీసి 44 పరుగులు ఇచ్చాడు. గ్రూప్‌దశలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పాక్‌ను ఒంటిచేత్తో మట్టికరిపించిన హార్దిక్ ఈమ్యాచ్‌లో టీమిండియా ఓటమికి పరోక్షంగా కారణమయ్యాడు.

## టైటిల్ స్పాన్సర్‌షిప్ సాధించిన 'మాస్టర్‌కార్డ్'




**న్యూఢిల్లీ:** బిసిసిఐ ఆధ్వర్యంలో స్వదేశంలో జరిగే జాతీయ, అంతర్జాతీయ క్రికెట్‌మ్యాచ్‌ల టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులను గ్లోబల్ పేమెంట్స్ అండ్ టెక్నాలజీ కంపెనీ మాస్టర్‌కార్డ్ సాధించింది. ఈమేరకు బిసిసిఐ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటివరకూ బిసిసిఐ టైటిల్ స్పాన్సర్‌గా ప్రముఖ డిజిటల్ చెల్లింపులసంస్థ పేటిఎం కొనసాగింది. అయితే పేటిఎం తప్పుకోవడంతో మాస్టర్‌కార్డ్ ఆ స్థానాన్ని భర్తీచేయనుంది. పేటిఎం అభ్యర్థనమేరకే బిసిసిఐ టైటిల్ స్పాన్సర్ హక్కులను మాస్టర్ కార్డ్‌కు మళ్లించింది. ఈ డీల్‌కు సంబంధించిన ఒప్పంద ప్రక్రియ మొత్తంపూర్తిచేసినట్లు బిసిసిఐ వెల్లడించింది. కాగా బిసిసిఐ 2015లో పేటిఎంతో నాలుగేళ్లకుగాను 203 కోట్లకు ఒప్పందం చేసుకుంది. నాటినుంచి భారత్‌లోఆడే దేశవాళీ, అంతర్జాతీయమ్యాచ్‌లకు పేటిఎం టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించింది. ఈనెల స్వదేశంలో ఆస్ట్రేలియాతోజరిగే మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి మాస్టర్‌కార్డ్ బిసిసిఐ కొత్త టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుంది. బిసిసిఐ మాస్టర్‌కార్డ్‌ల మధ్య ఒప్పందం 2023 మార్చి వరకూ కొనసాగుతుందని బిసిసిఐ తన ప్రకటనలో వివరించింది.

## ఒక్కరోజులో ఐటి రంగానికి రూ.225కోట్ల నష్టం

**ముంబై, సెప్టెంబరు 5:** ఇండియన్ సిలికాన్ వ్యాలీకి కొత్త కష్టాలు వచ్చాయి. ప్రస్తుతం ఇది ఐటి కంపెనీలకు ఆందోళన కలిగిస్తున్నాయి. కరోనా తర్వాత కోలుకుంటున్న తరుణంలో ఇబ్బందులపై ఆవేదన చెందుతున్నాయి. గత వారం బెంగళూరులో కురిసిన భారీ వర్షాల కారణంగా ట్రాఫిక్ స్తంభించిన విషయం మనందరికీ తెలిసిందే. కానీ ఈ వర్షాలు ఐటి కంపెనీలకు ఒక్కరోజే ఏకంగా కోట్లలో నష్టం వచ్చింది. దీనిపై ఐటి కంపెనీల సంఘం కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైకి లేఖ రాసింది. బెంగళూరులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తమ ఉద్యోగులు విధులకు ఆలస్యంగా వచ్చారని ఐటి కంపెనీలు తమ లేఖలో తెలిపాయి. ఉద్యోగులు తమ ఇళ్ల నుంచి కార్యాలయాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ కారణంగా విలువైన పనిగంటలు వృధా అయ్యాయని వెల్లడించాయి. అలా తమకు రూ.225 కోట్ల నష్టం వచ్చిందని ఐటి కంపెనీలు పేర్కొన్నాయి. ముఖ్యంగా బెంగళూరులో ఓఆర్‌ఆర్ రోడ్డులో మౌలిక వసతులు అధ్వాన్నంగా ఉన్నాయని, దీంతో కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వానికి తమ గోడును కంపెనీలు వెల్లబుచ్చాయి. ప్రస్తుతం విపరీతమైన వృద్ధిని సాధిస్తున్న బెంగళూరు మౌలిక సదుపాయాల సామర్థ్యంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రాంతంలో గణనీయంగా పెట్టుబడులు పెట్టిన కంపెనీలకు నష్టాలు రాకుండా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని



కంపెనీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఐటి కంపెనీలతో సహా అన్ని కంపెనీలకు ఆర్థికంగా నష్టం వాటిల్లకుండా చూడడం ప్రభుత్వ కర్తవ్యమని, తద్వారా బెంగళూరు నగరం, రాష్ట్ర ప్రతిష్ట దెబ్బ తినకుండా చూడాలని లేఖలో టెక్ కంపెనీలు కోరడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర రాజధానిలో వర్షాలు, నీరు నిలిచిపోవడం కారణంగా జరిగిన నష్టాలు, పరిహారంపై చర్చిస్తామని కర్ణాటక ముఖ్యమంత్రి తెలిపారు.

## సందిగ్ధంలో షాపూర్‌జీ పల్లోంజీ మేనేజ్‌మెంట్

**ముంబై, సెప్టెంబరు 5:** టాటా గ్రూప్ మాజీ చైర్మన్ సైరస్ మిస్త్రీ కారు ప్రమాదంలో దుర్మరణం చెందడం భారత్ వ్యాపార రంగంలో విషాదాన్ని మిగిల్చింది. మిస్త్రీమరణంతో 157 యేళ్ల చరిత్ర, ఎన్నో బిలియన్ డాలర్ల ఆదాయం ఉన్న షాపూర్జీ పల్లోంజీ (ఎస్పీ) గ్రూప్ భవిష్యత్‌పై



నీలి నీడలు కమ్ముకున్నాయి. సైరస్‌తండ్రి ఈ గ్రూప్ సిఇఒ పల్లోంజి మిస్త్రీ గత జూన్ చివర్లో మరణించారు. 'దిఫాంటమ్ ఆఫ్ బాండే హౌస్'గా ఆయన ఎంతో పేరు గడించారు. ఇప్పుడు పల్లోంజి చివరి వారసుడైన సైరస్ కూడా మృతి చెందడంతో ఈ గ్రూప్ బాధ్యతలు ఎవరు తీసుకుంటారన్నది చర్చనీయాంశమైంది. 1865లో సైరస్ ముత్తాత సీనియర్ పల్లోంజి మిస్త్రీ స్థాపించిన 30 బిలియన్ డాలర్లవిలువైన ఎస్పీ కంపెనీకి టాటా గ్రూప్‌లో 18.6 శాతం వాటా ఉంది. అక్టోబరు 2016లో టాటా గ్రూప్‌తో జరిగిన బోర్డు తిరుగుబాటులో సైరస్ మిస్త్రీని గ్రూప్ చైర్మన్‌గా తొలగించిన తర్వాత మిస్త్రీ, టాటా మధ్య గొడవ భారతదేశంలో అతిపెద్ద కార్పొరేట్ వైరాన్ని రేకెత్తించింది. సైరస్ పర్యవేక్షణలో టాటా గ్రూప్ 12.5 శాతం వృద్ధి చెందింది. కానీ అప్పులు రూ.1.89 లక్షల కోట్ల నుంచి రూ.2.29 లక్షల కోట్లకు పెరిగింది. మరోవైపు రియల్ ఎస్టేట్, కన్స్యూమర్ గూడ్స్, సౌర విద్యుత్, ఇంజినీరింగ్, నిర్మాణ రంగాల్లో 50 కంటే ఎక్కువ దేశాల్లో విస్తరించిన ఎస్పి కంపెనీలో 50వేల మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. డిసెంబర్ 2012లో టాటా గ్రూప్‌కు చైర్మన్‌గా నియమితులైనప్పటి నుంచి సైరస్ తన కుటుంబ వ్యాపార కార్యకలాపాలకు దూరంగా ఉన్నారు. వాటిని తన అన్న షాపూర్ మిస్త్రీకి అప్పగించారు. 2019 చివరి నుంచి ఎస్‌పి గ్రూప్‌లో పలు మార్పులు వచ్చాయి. షాపూర్ కుమారుడు 26యేళ్ల పల్లోన్ గ్రూప్ హోల్డింగ్ కంపెనీ బోర్డులోకివచ్చారు. ఆయన కుమార్తె తాన్య గ్రూప్ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలను నిర్వహిస్తోంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870


| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్ప్‌డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |

## సేవల రంగంలో అత్యధిక ఉపాధి !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ప్రస్తుత యేడాది ఆగస్టులో భారత సేవా రంగం కార్యకలాపాలు ఊపందుకున్నాయి. అంతకుముందు జులైలో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయిన తర్వాత గత నెలలో సేవల రంగం బలంగా పుంజుకుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి (పిఎంఐ) వెల్లడించింది. కొత్త ఆర్డర్లు గణనీయంగా పెరగడం, వ్యాపార కార్యకలాపాలు పుంజుకోవడం వంటి పరిణామాలతోనే సేవా రంగం వేగవంతంగా పుంజుకుందని, ఆగస్టు పిఎంఐ సూచి 55.5 పాయింట్ల నుంచి 57.2 పాయింట్లకు పెరిగిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా పేర్కొంది. ముఖ్యంగా సమీక్షించిన నెలలో సేవల రంగానికి ఇన్‌పుట్ ఖర్చుల భారం తగ్గిపోవడంతో 14 యేళ్లలోనే అత్యధిక ఉద్యోగ అవకాశాలను కల్పించిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా నివేదిక పేర్కొంది. సాధారణంగా పిఎంఐసి సూచి 50కి పైగా నమోదైతే వృద్ధిగానూ, 50కి దిగువన నమోదైతే క్షీణతగాను పరిగణిస్తారు. కొత్త వ్యాపారంలో లాభాలు, డిమాండ్ మెరుగుపడడం, ఉద్యోగాలు పెరగడంతో పిఎంఐ సూచి గణనీయంగా నమోదైందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొల్యానా డి లిమా అన్నారు. తొలి త్రైమాసికంలో భారత సేవా కార్యకలాపాలు బాగా పెరిగాయి. జులైలో నెమ్మదించిన తర్వాత తిరిగి విస్తరణను వేగవంతం చేశాయి. కరోనాపరిస్థితులు లేకపోవడం, మార్కెట్ సానుకూలత కారణంగా కొత్త వ్యాపారాల్లో వృద్ధి మద్దతిచ్చిందని డి లిమా వివరించారు. ముఖ్యంగా రవాణా, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్, ఫైనాన్స్ అండ్ ఇన్సూరెన్స్ పరిశ్రమల్లో కొత్త వ్యాపారం వేగంగా వృద్ధి చెందినందని లిమా వెల్లడించారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సోమవారం ప్రతికూల పవనాలు వీస్తున్నప్పటికీ, దేశీయ మార్కెట్ సూచీలు మాత్రం రాణించడం విశేషం. ఆసియా-పసిఫిక్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. ఐరోపా సూచీలు కూడా సోమవారం ప్రతికూలంగానే ట్రేడవుతున్నాయి. ఆగస్టులో దేశంలో సేవా రంగ కార్యకలాపాల్లో బలమైన వృద్ధి నమోదైనట్లు గణాంకాలు వెల్లడించాయి. ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 58,814.08 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 442.65 పాయింట్లు పుంజుకొని 59,245.98 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17,546.45 పాయింట్ల వద్ద ప్రారంభమైన చివరికి 126.35 పాయింట్లు పెరిగి 17.665.80పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.78 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఐటిసి, ఎన్‌టిపిసి, రిలయన్స్, టాటాస్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు పుంజుకున్నాయి. నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు క్షీణించాయి. ఉత్తరప్రదేశ్‌లో 4.1 మెగావాట్ల రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టును సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ కైవసం చేసుకుంది. దీంతో ఈ షేరు 4.98శాతంపెరిగి రూ.107.45వద్ద నిలిచింది.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, సెప్టెంబరు 5:** బులియన్ మార్కెట్‌లో బంగారం ధర సోమవారం 100 నుంచి 110 మేర పెరిగింది. రెండు రోజులుగా స్థిరంగా కనిపించిన పసిడి ధర, ఇక పరుగులు పెట్టేలా కనిపిస్తోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.100, 24 క్యారెట్ల ధర రూ.110 మేర పెరిగింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,360, 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాముల ధర రూ.51,660కు చేరింది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51 వేలు, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160గా నమోదైంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51వేలుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,800, 24 క్యారెట్ల ధర రూ.51,050, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51,000గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51వేలుగా పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,780, 24 క్యారెట్ల ధర రూ.51,030ల మేర పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూప.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160, కోయంబత్తూర్‌లో 22క్యారెట్ల ధర రూ.47,360, 24 క్యారెట్ల ధర రూ.51,660 మేర ఉంటోంది. మధురైలో 22 క్యారెట్ల ధర రూ.47,360, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదైంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,750, 24 క్యారెట్ల ధర రూ.51 వేలుగా నమోదైంది.



# వాణిజ్యం

### రిలయన్స్‌తో ఎంఎస్‌టిసి టైఅప్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ప్రభుత్వ రంగ ఇ-కామర్స్ సేవల సంస్థ ఎంఎస్‌టిసి, ప్రైవేట్ సంస్థలకు కూడా తన సేవలను విస్తరించాలని భావిస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా పవర్, వేదాంత, ఎల్‌అండ్‌టితో టైఅప్ అయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సవాళ్లతోనే ఉంటుందని, వీటిని ఎదుర్కొనేందుకు చురుకైన మార్గాలను అన్వేహించాల్సి ఉంటుందని పేర్కొంది. సమీప భవిష్యత్తులో డిజిటల్‌కు మారిపోవడం కీలకంగా ఉంటుందని, సంస్థ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తుందని ఎంఎస్‌టిసి చైర్మన్, ఎండి సురేందర్ కుమార్ గుప్తా 2021-22 వార్షిక నివేదికలో తెలిపారు. దేశంలో ప్రముఖ ఇ-కామర్స్ సంస్థగా అవతరించామని, మరిన్ని విభాగాల్లోకి వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెప్పారు.

### విజయ డెయిరీ పాల ధర పెంపు

**ముంబై, సెప్టెంబరు 5:** రోజురోజుకు పాల ధరలు పెరిగిపోతుండగా, తాజాగా విజయ డెయిరీ పాల ధరను కూడా పెంచింది. గేదె, ఆవు పాల ధరలపై లీటరుకు రూ.4 చొప్పున పెంచుతున్నామని బోర్డు ప్రకటించింది. లీటరు టోల్డ్ మిల్క్ ధర రూ.51 నుంచి రూ.55 వరకు పెరిగింది. అర లీటరు పాల ధర రూ.26 నుంచి రూ.28కి చేరింది. ఇక డబుల్ టోల్డ్ మిల్క్ అర లీటరు ధర రూ.24 నుంచి రూ.26కు చేరగా, ఆవు పాలు అర లీటరు ధర రూ.26 నుంచి రూ.28కి చేరింది. డైట్ మిల్క్ ధర రూ.23 నుంచి రూ.25కి చేరినట్లు తెలిపింది. అయితే పాడి రైతులతో సమావేశం నిర్వహించి ఈ ధర పెంపు నిర్ణయం తీసుకోవాలని భావించినా, ఎలాంటి సమావేశం నిర్వహించకుండానే ధరలను పెంచేసింది. ఇక నెలవారీ కార్డులు తీసుకున్న వారికి సెప్టెంబరు 10,13 తేదీల వరకు పాత ధరలే వర్తిస్తాయని డెయిరీ యాజమాన్యం తెలిపింది. అయితే గుట్టుచప్పుడు కాకుండా మూడు రోజుల కిందటనే ధరలు పెంచినట్లు తెలుస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.